● పచ్చని పరవశం... 20



సేంద్రియ నర్సరీ ఎక్స్‌పోలో మొక్కలకు నీరుపోస్తున్న సీఎం చంద్రబాబు

ఒళ్లంత.. థ్రిల్లింత


● హిమాలయాల్లో ట్రెక్కింగ్ ఓ జీవితానుభవం



● భారత సైన్యం త్యాగం తిరుగులేనిది

● భారత్ పాక్ సరిహద్దుల్లో వైహెచ్‌ఏఐ, ఏపీ ఎన్జీవో సభ్యుల సాహసం

● బెజవాడకు తిరిగి వచ్చిన బృందం 20



ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అమరావతి విజయవాడ ★★★★★ శుక్రవారం 18 ఆగస్టు 2017 20

మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి విస్తరణ వ్యవహారం కొత్త మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని వ్యతిరేకిస్తున్న పోరంకి గ్రామంలోని భవన నిర్మాణ యజమానులు కొందరు కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు. కోర్టు నుంచి స్టే తెచ్చుకునే లోపే జిల్లా అధికార యంత్రాంగం రహదారికి ఇరుపక్కలా ఉన్న భవనాలను కూల్చివేసింది. గృహాల కూల్చివేత నిలిపి వేయాలని గురువారం హైకోర్టు ఎన్‌హెచ్‌ఏఐకి ఆదేశాలు జారీ చేయడంతో ఇక ముందు ఏమి జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

బందరు రోడ్డు విస్తరణ కొత్త మలుపు

భవనాల తొలగింపుపై హైకోర్టు స్టే

- ఇప్పటికే తొలగింపు పరిసమాప్తం
- అధికారులు ఎలా స్పందిస్తారన్నది చూడాలి
- చట్ట ప్రకారమే తొలగించామంటున్న అధికారులు
- స్టే ఆర్డర్ చూశాక ప్రభుత్వానికి నివేదిక

14



● గ్రూప్1 పరీక్షలు ప్రారంభం



పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

12

గ్రామాల్లో మెగా ఇన్‌ఫ్రా!

● రూ.200 కోట్ల వ్యయంతో పంచాయతీరాజ్ పనులు

8



బెజవాడ కేంద్రంగా భూసేకరణ పునరావాస సంస్థ

● కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో కార్యకలాపాలు

● ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాథం

- వివరాలు 8లో...

మోషన్ కంట్రోల్ ఆడియో సిస్టమ్



యంహెచ్‌సి-వి50డి ఆడియో సిస్టమ్

(మధురానగర్)
ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ సోనీ నుంచి మోషన్ కంట్రోల్ ఆడియో సిస్టమ్ విడుదలయింది. ఎంహెచ్‌సి-వి50డి పేరిట విడుదలైన ఈ ఆడియో సిస్టమ్ ధర సుమారు రూ.33,990. దీనిలో పాటలను ప్లే చేసుకోవాలంటే రిమోట్‌ను ఆపరేట్ చేయాల్సిన పని లేదు. చేత్తో చేసే మోషన్ కంట్రోల్ చాలు. ఈ ఆడియో సిస్టమ్‌ను బ్లూటూత్ లేదా వైఫై ద్వారా యాప్ సాయంతో మీ ఫోన్‌కు కనెక్ట్ చేసుకుంటే చాలు. ఫోన్‌ను చేత్తో పట్టుకుని షేక్ చేస్తే సౌండ్ సిస్టమ్‌లో మునుపటి ట్రాక్ ప్లే అవుతుంది. దీనితో పాటు ప్లే, పాజ్, వాల్యూమ్ హై, లో వంటి వాటికి కూడా మోషన్ కంట్రోల్‌లో సాధ్యమే. డీవీడీ, సీడీలతో మ్యూజిక్ వినొచ్చు. లేదనుకుంటే యూఎస్‌బీ పోర్టు ద్వారా పెన్ డ్రైవ్‌లను కనెక్ట్ చేసి వినొచ్చు. అందులో ఇన్‌బిల్ట్ ఎఫ్‌ఎం ట్యూనర్ కూడా ఉంది.

గూగుల్ వాయిస్ సెర్చ్ ఇక తెలుగులో కూడా..



గూగుల్ సెర్చ్ ఫీచర్‌కు తెలుగు భాషను యాడ్ చేసింది. దీంతో ఇక తెలుగులో చెబుతూనే కంటెంట్‌ను గూగుల్‌లో సెర్చ్ చేసుకోవచ్చు. ఇంకా ప్రాంతీయ భాషలైన తమిళ, మళయాళ, బెంగాలి, గుజరాతీ, కన్నడ, మరాఠి, ఉర్దూ భాషల్లో కూడా గూగుల్‌ను సెర్చ్ చేయవచ్చు. ఇంతకు ముందు వరకు కేవలం ఇంగ్లీషు, హిందీలో మాత్రమే వాయిస్ సెర్చ్ అందుబాటులో ఉండేది. స్మార్ట్ ఫోన్ యూజర్‌లు తెలుగులో చెబుతూ సెర్చ్‌చేయాలంటే గూగుల్ యాప్‌లోకి వెళ్లి సెట్టింగ్స్‌లో సెర్చ్ లాంగ్వేజ్ ఆప్షన్‌లో ఇంగ్లీషు బదులుగా తెలుగును ఎంపిక చేసుకుంటే సరి.

టెక్ ఫర్ యూ
work smarter.....





సాఫ్ట్‌వేర్ రంగంలో అత్యధిక శాతం మంది వాడుతున్నది విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్. ఈ సిస్టమ్ మనకు కావాల్సిన రీతిలో పనిచేయాలంటే సాఫ్ట్‌వేర్‌తో పాటు కొన్ని రకాల యాప్స్ కూడా ఉపయోగించాల్సి ఉంటుంది. ఇపుడు విండోస్‌స్టోర్‌ల నుంచి అవసరానికి తగిన విధంగా పని చేసే కొన్ని ఉచిత యాప్స్ మీ కోసం....

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌కు ఉచిత యాప్స్

● థండర్ బర్డ్
థండర్ బర్డ్ అనేది ఒక ఈ మెయిల్ క్లయింట్. సైబర్ దాడుల నుంచి సిస్టమ్‌ను రక్షిస్తుంది. బోగస్ వెబ్‌సైట్‌ల నుంచి వచ్చే ఈ మెయిల్స్‌ను గుర్తించి మిమ్మల్ని హెచ్చరిస్తుంది.

● సి- క్లీనర్
సిస్టమ్ వేగంలో తేడా వచ్చిందని గుర్తించారా? అయితే వెంటనే సిస్టమ్‌ను క్లీన్ చేయాలి. అందుకు ఈ సి-క్లీనర్ ఉపయోగ పడుతుంది. ఇది కంప్యూటర్ డ్రైవ్‌కు అవసరం ఉన్న ఫైళ్లను, అనవసరంగా స్టోర్ అయి ఉన్న వాటిని గుర్తిస్తుంది. అనవసరమైన వాటిని తొలగిస్తుంది. మీ డ్రైవ్ సామర్థ్యం పెరుగుతుంది.

● రెక్యూవా
ఇది సీ-క్లీనర్‌కు పూర్తిగా వ్యతిరేకం. ఇది రకవరీ సాఫ్ట్‌వేర్ లాంటిది. అంటే తొలగిచిన ఫైళ్లను స్కాన్ చేసి, యూజర్ వాటిని సేవ్ చేయడానికి అనుమతి అడుగుతుంది.

● టీం వ్యూయర్
రిమోట్ డెస్క్‌టాప్ వీక్షణ కోసం ఇది ఉత్తమ సాఫ్ట్‌వేర్. ఇక్కడ మీరు మీ డెస్క్‌టాప్‌ను వేరే సిస్టమ్ నుంచి అయినా చూడొచ్చు. అంటే ఇంట్లో డెస్క్‌టాప్ మీద ఉన్న ఫైల్స్‌ను ఆఫీసులో ఉన్న డెస్క్‌టాప్ మీద షేర్ చేసుకుని పని చేయవచ్చు.

● సైబర్ గోస్ట్
మీరు మీ అసలు ఐపీ చిరునామా డిస్‌ప్లే కాకుండా వెబ్‌లో బ్రౌజ్ చేయాలనకుంటే ఈ సైబర్ గోస్ట్ వీపీఎన్ ఉపయోగపడుతుంది. దీనిలో ఇతర అనేక ప్రాక్సీస్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ కూడా ఉంటాయి.


● కీ స్క్రాంబ్లర్
ఇంటర్‌నెట్‌లో కీలాగర్స్ కారణంగా పాస్ వర్డు హ్యాక్ చేయబడిన సందర్భంలో ఇది మీ పాస్ వర్డును వేరు చేస్తుంది. ఒక కీ లాగర్ ఏదో ఒక దాన్ని ఇన్‌స్టాల్ చేసినా కూడా మీ పాస్ వర్డు సురక్షితంగా ఉండేలా చూస్తుంది.

● మాల్వేర్ బైట్
ఈ యాప్ మీ పీసిలోని హానికరమైన ఫైళ్లను తుడిచేస్తుంది. మీ పీసీ తీరును ఆప్టిమైజ్ చేస్తుంది.

● జీఐఎంపీ
ఇదినెట్‌లో ఉచితంగా లభించే ఒక సవరణ సాధనం అనుకోవచ్చు. అడోబ్ ఫొటో షాప్‌కు సమానమైనది.

● అడాసిటీ
ఈ సాఫ్ట్‌వేర్ ఉంటే మీరు సౌండ్స్ రికార్డు చేయొచ్చు. పోడ్కాస్ట్ నుండి ఆన్‌లైన్ సౌండ్ రికార్డు చేస్తుంది. తరువాత రికార్డ్ చేసిన వాటిని వినడానికి ఉపయోగపడుతుంది.

● కె-లైట్ కోడెక్ ప్యాక్



మీరు మీ పీసీ ల్యాప్‌ల్యాప్‌లో మీడియా ఫైల్సును ప్లే చేయాలనుకుంటే అపుడు తప్పని సరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ అన్ని మీడియా ఫైళ్లను సపోర్టు చేస్తుంది.


- మధురానగర్

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...
ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.
కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.
ఆర్జితం : అక్టోబర్ 16వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శుక్రవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.
గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.
● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

జిల్లాలో వేర్వేరు చోట్ల గురువారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం చెందారు. కంకిపాడు మండలం ఉప్పులూరులో ఇద్దరు, జి.కొండూరు మండలం కుంట ముక్కల క్రాస్ రోడ్డు వద్ద ఒకరు, కైకలూరు మండలం ఆటపాక వద్ద ఇంటర్ విద్యార్థిని మృతి చెందారు. ఈ ప్రమాదాలు ఆయా కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి.

ఉప్పులూరు (కంకిపాడు): మండలంలోని ఉప్పులూరులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుంచపు భీమయ్య, పీట్ల లక్ష్మణరావు, వీరాస్వామి మోటార్ సైకిల్‌పై కంకిపాడు వెళ్తున్నారు. ఉప్పులూరు సెంటర్‌లో ఆర్టీసీ బస్సును తప్పించే క్రమంలో ఎదురుగా కంకిపాడు వైపు నుంచి ఉప్పులూరు వస్తున్న లారీ వెనక భాగం ఢీ కొంది. ఈ ప్రమాదంలో కుంచపు భీమయ్య (55) అక్కడిక్కడే మృతి చెందాడు. లక్ష్మణరావు (45), వీరాస్వామి (25)కి తీవ్రగాయాలయ్యాయి. హుటాహుటిన 108లో వారిని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే లక్ష్మణరావు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తూర్పు జోన్ ఏసీపీ విజయభాస్కర్, సీఐ కె.శ్రీధర్ కుమార్, ఎస్సై హనీష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఉప్పులూరులో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుంచపు భీమయ్య, పీట్ల లక్ష్మణరావు

ఉప్పులూరులో విషాదం

రోడ్డు ప్రమాదంలో భీమయ్య, లక్ష్మణరావులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మట్టి పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న వీరి మృతితో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో ప్రమాద స్థలికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని ఒకరు..

జి.కొండూరు: కుంటముక్కల క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన షేక్ ఆలీ (40) మోటార్ సైకిల్‌పై మైలవరం వైపు వెళుతున్నాడు. కుంటముక్కల క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుంటుండగా అతని వెనుకనే వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని విజయవాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై డి.రాజేష్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని ఇంటర్ విద్యార్థిని..

కైకలూరు: పామర్రు - దిగమర్రు జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం చెందింది. కైకలూరు మండలం ఆటపాకకు చెందిన యానాల మేఘన కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. కళాశాల నుంచి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో జాన్‌పేట చర్చి వద్ద గుడివాడ నుంచి ఆకివీడు వెళుతున్న తవుడు లోడు లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో మేఘన అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన షేక్ ఆలీ, ఇంటర్ విద్యార్థిని మేఘన



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ గజరావు భూపాల్

తల్లీకొడుకుల హత్య కేసులో మరో మలుపు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)/గన్నవరం: తెంపల్లిలో జరిగిన తల్లీకొడుకుల హత్య కేసు మరో మలుపు తిరిగింది. ఇప్పటి వరకు జొన్నలగడ్డ శ్రీనివాసరావు చిన్నాన్న వడ్డీకాసులు, మరో చిన్నాన్న కోటేశ్వరరావు కుమారులే ఈ ఘాతుకానికి ఒడిగట్టారని భావిస్తుండగా, కొత్తగా అదే వీధిలో ఉంటున్న గొంగటి బసవేశ్వర రావు పేరు వెలుగులోకి వచ్చింది. కృష్ణాష్టమి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి నిర్వహించిన ఊరేగింపులో జొన్నలగడ్డ నాగలక్ష్మి, కుమారుడు ఆకాశ్‌ను కత్తులతో గొంతు కోసి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఆస్తి తగాదాల కారణంగా జొన్నలగడ్డ వడ్డీకాసులు, శివశంకర్, నాగబాబు ఈ పని చేశారని నాగలక్ష్మి భర్త జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఆరోపించాడు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా గొంగటి బసవేశ్వరరావు పాత్ర బయటకొస్తోంది. ఘటన జరిగిన తర్వాత అతడు అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం దీనికి బలం చేకూర్చుతోంది. బసవేశ్వరరావు కుమారుడు దినేష్ కుమార్ 2016 జనవరిలో నీటి శుద్ధి యూనిట్‌లో పడి చనిపోయాడు. జొన్నలగడ్డ శ్రీనివాసరావే అతడ్ని చంపేసి చెరువులో పడేశాడని గ్రామంలో పుకార్లు రేగాయి. ఇవన్నీ బసవేశ్వరరావు మనస్సులో బలంగా నాటుకుపోయాయి. అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకుని చంపేశాడన్న కోపంతో శ్రీనివాసరావుపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు. ఊరేగింపు సందర్భంగా మద్యం తాగిన బసవేశ్వరరావు ముందుగా ఉత్సవ నిర్వాహకులతో గొడవ పడ్డాడు. చుట్టుపక్కల వాళ్లు సర్దిచెప్పి అతడ్ని అక్కడి నుంచి పంపేశారు. శ్రీనివాసరావు ఇంటికి పక్కనే బసవేశ్వరరావు ఉంటున్నాడు. ఉత్సవంలో శ్రీకృష్ణుడికి హారతులు ఇవ్వడానికి శ్రీనివాసరావు భార్య నాగలక్ష్మి, కుమారులు అవినాష్, ఆకాశ్‌లు ఇంటి నుంచి బయటకు వచ్చారు. దీన్ని గమనించిన అతడు ఇంటి నుంచి కత్తి తీసుకుని వచ్చి నాగలక్ష్మి, ఆకాశ్‌ల గొంతు కోసేశాడు. కోటేశ్వరరావు కుమారులు, వడ్డీకాసులకు శ్రీనివాసరావు కుటుంబంతో ఆస్తి తగదాలు ఉన్నందున వారూ బసవేశ్వరరావుతో చేతులు కలిపారన్న అనుమానం వ్యక్తమవుతోంది. వాళ్లంతా గ్రామంలోనే ఉండటంతో పోలీసులు దృష్టంతా బసవేశ్వరరావుపై ఉన్నది. ప్రధాన నిందితుడి భార్య నాగమల్లేశ్వరితోపాటు వడ్డీకాసులు, శివశంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఉప కమిషనర్ గజరావు భూపాల్ గురువారం పరిశీలించారు.

ఆయేషా కేసుపై న్యాయ స్థానంలో పిటీషన్

మదర్ కోర్టుకు వచ్చిన ప్రభుత్వ న్యాయవాది

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఆయేషా కేసు పునర్విచారణకు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు సంబంధించిన వివరాలను ప్రభుత్వ న్యాయవాది నాగరఘు విజయ వాడలోని నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో గురువారం పిటీషన్ దాఖలు చేశారు. ఈ కేసును పునర్విచారించేందుకు హోంశాఖ ప్రత్యేకంగా సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీనికి దర్యాప్తు అధికారి విశాఖ రేంజ్ డీఐజీ సిహెచ్.శ్రీకాంత్‌ను నియమించారు. డీఎస్పీలు హైమావతి, శ్రీలక్ష్మితోపాటు విజయవాడనున్న ఇన్‌స్పెక్టర్ సహేరున్నీసాను సభ్యులుగా నియమించారు. ఈ సమాచారాన్ని డీజీపీ కార్యాలయ అధికారులు కొద్దిరోజుల క్రితమే హైకోర్టుకు తెలిపారు. ఈ న్యాయస్థానం తీర్పుతో పునర్విచారణ జరుగుతున్నప్పటికీ ఆ వివరాలను మాతృ కోర్టుకు ఇవ్వాల్సి ఉంటుంది. ఆయేషామీరా హత్య తర్వాత ఆ కేసును నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం విచారించి పిడతల సత్యంబాబును దోషిగా నిర్ధారించి జీవిత ఖైదును విధించింది. దీంతో సిట్‌లో ఎవరెవరు సభ్యులుగా ఉన్నారు... పునర్విచారణ ఎప్పటి నుంచి ప్రారంభమవుతుందన్న వివరాలను నాగరఘు ఒక పిటీషన్ ద్వారా న్యాయమూర్తికి తెలిపారు. దీన్ని ఆయన శుక్రవారానికి వాయిదా వేశారు.

విద్యుత్ అధికారుల దాడులు

రూ.8,86,206 జరిమానా వసూలు

(విజయవాడ, ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని నూజివీడు, మచిలీపట్నం డివిజన్లలో పవర్ డిస్ట్రిబ్యూషన్ అధికారులు సర్కిల్ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 262 కేసులు నమోదయ్యాయని సర్కిల్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. డైరెక్ట్ టాపింగ్ కేసులు 35కి రూ.52,506, ఎనర్జీ పిల్ఫరేజ్ కేసులు 11కి రూ.53,500, మాల్‌ప్రాక్టీస్ కేసులు ఎనిమిదికి రూ.29,900, అదనపు లోడ్లు కేసులు 208కి రూ.7,51,200 చొప్పున వసూలు చేశారు. మొత్తం 71 బృందాలు పాల్గొన్నాయి.

బందరు కాలువలో గుర్తు తెలియని మృతదేహం

తాడిగడప (పెనమలూరు): తాడిగడప బందరు కాల్వలో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గురువారం గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం ప్రకాశం బ్యారేజీ నుంచి బందరు కాలువకు నీరు వదలడంతో ప్రవాహానికి ఒక వ్యక్తి మృతదేహం కొట్టుకు వచ్చి తూటుకాడలో చిక్కుకొంది. మృతుడు 35 సంవత్సరాల వయస్సు కలిగి, గళ్ల చొక్కా, బిస్కెట్ రంగు ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. శరీరంపై ఎలాంటి గాయాలు లేవని నాలుగు రోజుల క్రితమే మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సు అదృశ్యం

యనమలకుదురు (పెనమలూరు): విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతి అదృశ్యమైంది. యనమలకుదురుకు చెందిన యువతి ఈ నెల 10వ తేదీన ఇంటి నుంచి హాస్పటల్‌కు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.

17 టన్నుల జిప్సం పంపిణీకి సిద్ధం

జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల పీఏసీఎస్‌లో ఈ నెల 18 నుంచి పంపిణీ చేసేందుకు 17 టన్నుల జిప్సంను సిద్ధంగా ఉంచినట్లు ఏవో రాంకుమార్ గురువారం తెలిపారు. మండలంలో ఉన్న ఒక్కొక్క రైతుకు అర టన్ను వరకు ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: లై
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

ఆలస్యంగా.. ఊపందుకున్న వరినాట్లు

- మైలవరంలో నెల రోజులు ఆలస్యం
- వర్షాభావ పరిస్థితుల్లో ముందుకు రాని రైతన్నలు

మైలవరం: ఈ ఏడాది ఖరీఫ్‌లో మైలవరం మండలంలో వరినాట్లు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా నెల రోజులు వరినాట్లు ఆలస్యమయ్యాయి. మండల పరిధిలో ఆరు వేల ఎకరాలు మాగాణి భూములు ఉండగా, గత నెలాఖరు వరకు రెండు వేల ఎకరాల్లో వరినాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతం కొన్ని చెరువుల్లో నీరు చేరడంతో మరో వెయ్యి ఎకరాల్లో వరినాట్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బోర్ల కింద మరో 800 ఎకరాలు వరిసాగు చేపట్టారు. మండల పరిధిలో మొర్సుమిల్లి, పుల్లూరు, చంద్రగూడెం తదితర గ్రామాల్లో ముందస్తుగానే వరినాట్లు వేయగా ప్రస్తుతం వెల్వడం, చంద్రాల గ్రామాల్లో వరిసాగు చేపట్టారు. వెల్వడం చెరువుల్లో పూర్తిస్థాయిలో సాగునీరు ఉన్నప్పటికీ నారు సిద్ధంగా లేకపోవడంతో వరినాట్లు ఆలస్యమయ్యాయి. పొందుగల, గణపవరం, కీర్తిరాయనగూడెం చెరువుల్లో సాగునీరు లేకపోవడంతో రైతులు సాగు చేపట్టలేకపోయారు. ఆయా ప్రాంతాల్లో వరినారు సిద్ధంగా ఉన్నప్పటికీ నీరు లేనందన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. సాధారణ విస్తీర్ణంలో ఇప్పటికే నాలుగు వేల ఎకరాల్లో వరినాట్లు వేయగా మిగిలిన రెండు వేల ఎకరాల్లో వరిసాగు చేపట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు.



వరి నాట్లు వేస్తున్న కూలీలు

చెత్తాచెదారంతో.. అవుట్‌పాల్ డ్రెయిన్



వ్యర్థాలతో నిండిపోయిన అవుట్‌పాల్ డ్రెయిన్

రామరాజ్యనగర్(గొల్లపూడి): చనుమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ పక్కన రామరాజ్యనగర్ ప్రాంతంలో చెత్తాచెదారంతో అవుట్‌పాల్ డ్రెయిన్ నిండిపోయింది. ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. మురుగు నీరు ముందుకు కదలకుండా చెత్తాచెదారం అడ్డుపడుతోంది. దీంతో దోమలు ఉధృతి అధికంగా ఉంటోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలో ఉన్న వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థి దశ నుంచే మొక్కలు పెంచాలి



ఆత్కూరు-చెవుటూరు రోడ్డు వెంట మొక్కలు నాటుతున్న టీడీపీ నేతలు, విద్యార్థులు

జి.కొండూరు: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పెంచాలని టీడీపీ మండల కార్యదర్శి, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని ఆత్కూరు- చెవుటూరు రోడ్డు వెంట ఆత్కూరు టీడీపీ నేతలు, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాలన్నారు. ఎంపీడీవో బి.ఎం.లక్ష్మికుమారి మాట్లాడుతూ మండలానికి సుమారు 8 వేల మొక్కలు వచ్చాయన్నారు. ఇప్పటికే సుమారు 6 వేల మొక్కలు పలు పంచాయతీల ద్వారా నాటించామన్నారు. కార్యక్రమంలో ఆత్కూరు సర్పంచ్ బద్దిర వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గొల్లపూడి రాము, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఉమ్మడి ఏడుకొండలు, బొర్రా వెంకట్రావ్, ఈమని మురళీకృష్ణ, ఏపీఎం సురేష్, ప్రిన్సిపాల్ జి.అశోక్ పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి



సీసీ రోడ్డు పనులకు భూమిపూజలో పాల్గొన్న ఎంపీపీ నారాయణరావు తదితరులు

రెడ్డిగూడెం: గ్రామాల్లోని అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ తోటకూర నారాయణరావు పేర్కొన్నారు. మండలంలోని కూనపరాజుపర్వ గ్రామం వడ్డెరపల్లిలో గురువారం తోటకూర నారాయణరావు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీ నిధులు రూ.14 లక్షల వ్యయంతో 450 మీటర్ల పొడవున సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మండలంలోని కొండపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి విఠల్‌రావు డిమాండ్ చేశారు. కొండపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా కొండపల్లి శివారు పరిసర ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. పుర పథకం ద్వారా ఇంటింటికి కుళాయి ఇస్తామని, సంవత్సరాలు గడుస్తున్నా నేటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు. కనీసం పబ్లిక్ కుళాయిల ద్వారా సక్రమంగా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.

జాతీయ రహదారులపై జాగ్రత్తలు పాటించాలి

గొల్లపూడి: జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని స్వర్ణ టోల్‌గేట్ ప్రాజెక్ట్ హెడ్ హరి, హైవే రోడ్ సేఫ్టీ మేనేజర్ అంకమ్మరాజు పేర్కొన్నారు. స్థానిక పోసాని నరసింహారావు చౌదరి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జాతీయ రహదారులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాతీయ రహదారులపై అధికారులు సూచించిన సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించాలని, జీబ్రా క్రాసింగ్‌ల వద్దే రోడ్డు దాటాలని, సిగ్నల్స్ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణ టోల్‌గేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల 'పల్లె నిద్ర'

మైలవరం: మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలను సందర్శించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగాపురం గ్రామస్థులు తమకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయలేదని అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఈఈ సాయినాథ్, డీఈ భరత్‌కుమార్, ఏఈ రత్నకుమారి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గొల్లపూడి: రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరం కృషి చేస్తున్నామని మండల ప్రత్యేక అధికారి మనోహర్ పేర్కొన్నారు. రాయనపాడులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయనపాడు పంచాయతీ కార్యాలయంలో పల్లెనిద్ర చేస్తున్నామన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి ఐసీడీసీ సూపర్‌వైజర్ సత్యశ్రీ మాట్లాడుతూ గ్రామంలో ఎంపీపీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలు, రోడ్లు, పశువుల హాస్పటల్‌ను సందర్శించామన్నారు. డ్వాక్రా మహిళలు, రేషన్ లబ్ధిదారులతో సమీక్షలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సూపరింటెండెంట్, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

జి.కొండూరు మండలంలోని గంగినేని పాలెం మండల స్థాయి అధికారులు గురువారం రాత్రి పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు గ్రామంలో ఇంటింటి తిరిగి ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు, అర్హుల వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం గ్రామంలో నిద్రించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధారాణి, ఎంపీడీవో బి.ఎం.లక్ష్మికుమారి, సర్పంచ్ మంగలంపాటి వెంకటేశ్వరరావు, ఎంఈవో వి.వి.శేఖరరావు, కార్యదర్శి సీహెచ్ ప్రసాద్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌ఎస్పీ, ఆర్‌అండ్‌బీ ఏఈలు, ఏపీఎం, ఏపీవో పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

మైలవరం: మండలంలోని పుల్లూరు గ్రామంలో గురువారం నిర్వహించిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తమ భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 113 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ కేవీ శివయ్య తెలిపారు.

జి.కొండూరులో రైతు సోదరులు మీ ఇంటికి-మీ భూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.సుధారాణి కోరారు. మండలంలోని గడ్డమణుగు గ్రామంలో గురువారం మీ ఇంటికి- మీ భూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల వద్దకే వచ్చి, వారు పెట్టిన అర్జీలను సత్వరమే పరిష్కరించేదుకే ప్రభుత్వం గ్రామ సభల్ని నిర్వహిస్తుందన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా హేమానాయక్, ఆర్.ఐ షీమా, ఏవో రాంకుమార్, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోడానికి మీ ఇంటికి-మీ భూమి గ్రామసభలు దోహదపడతాయని ఎంపీపీ తోటకూర నారాయణరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో గురువారం రెవిన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారం కోరుతూ 36 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ జి.శివకుమార్ తెలిపారు. ఐదుగురుకు ఈపాస్ పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతా రమాదేవి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ రమణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థులు



హారిక భవానీ



రామాల చందు

రెడ్డిగూడెం: స్థానిక గీతాంజలి హైస్కూల్లో 2017లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరికి ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చినట్లు కరస్పాండెంట్ కోటేరు కోటిరెడ్డి గురువారం తెలిపారు. బలగాని హారికభవానీ నూజివీడు, రామాల చందుకు ఒంగోలు ట్రిపుల్ ఐటీలలో సీట్లు వచ్చాయన్నారు. వీరిద్దరితో ఇప్పటికీ పాఠశాలలో తొమ్మిది మందికి ట్రిపుల్‌ఐటీలో సీట్లు వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

టీడీపీ నియోజకవర్గ సమావేశం నేడు

గొల్లపూడి: టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మంత్రి దేవినేని ఉమా గురువారం తెలిపారు. సమావేశంలో మైలవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ కన్వీనర్లు హాజరు కావాల్సిందిగా కోరారు.

ఆశాజనకంగా పత్తి సాగు

- పిందె దశకు చేరుకున్న పత్తి
- జి.కొండూరు మండలంలో పెరిగిన విస్తీర్ణం


పిందె దశకు చేరుకున్న పత్తి పంట

జి.కొండూరు: మండలంలో సాగవుతున్న పత్తి పంట ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది కురుస్తున్న వర్షాలు పత్తి పంటకు మేలు చేస్తున్నాయి. ప్రస్తుతం పత్తి పంట పిందె దశకు చేరుకుంది. గత ఏడాది మిర్చి పంట సాగులో నష్టాలు రావడంతో ఈ ఏడాది పత్తి పంటను అధికంగా సాగు చేస్తున్నారు. ఈ ఏడాది మరో వెయ్యి ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. మండలంలో సుమారు మూడు వేల ఎకరాల్లో పత్తి సాగవుతోంది. ప్రస్తుతం పత్తి పూత పిందె దశలో ఉంది. ఈ దశలోనే రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటివరకు కలుపు నివారణ తదితర రక్షణ చర్యలు తీసుకున్న రైతులు ఇకపై పిందె రాలకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

బోరాన్ లోపం లేకుండా చూడాలి

సూక్ష్మ పోషకాల లోపం ఉంటే పూల స్వరూపం మారి ఆకర్షణ పత్రాలు చిన్నవై లోపలకు ముడుచుకుపోతాయి. ఆకుల కాడలు కొంత దళసరిగాను, కొంత పలచగాను ఉండి అక్కడక్కడ రింగులు మచ్చలు ఏర్పడతాయి. ఈ లోపం బాగా ఎక్కువగా ఉన్నప్పుడు పూత మొగ్గ దశలో ఎండిపోవడం, చిన్న కాయలు రాలిపోవడంతో పాటు మొక్కలు గిడసబారి ప్రధాన కాండంపై పగుళ్ల కూడా ఏర్పడతాయి. దీని నివారణకు పైరు వేసిన 60 రోజుల నుంచి 90 రోజుల తర్వాత లీటరు నీటికి 1 లేదా 1.5 గ్రాముల బోరాక్స్ వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి.

పిందె రాలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రతి కూల పరిస్థితుల్లో మొక్కల జీవన ప్రక్రియలో వచ్చే మార్పులు లేదా కాయ తొలుచు పురుగుల వల్ల పత్తిలో దాదాపు 60 నుంచి 70 శాతం వరకు పూత పిందె రాలిపోతుంది. పోషక పదార్థాలు మరియు హార్మోన్లు పిచికారి చేడయం ద్వారా లేదా నీటి యాజమాన్యం వల్ల కొంత వరకు అరికట్టవచ్చు.

సస్య రక్షణ చర్యలు ఇలా..

50 నుంచి 60 రోజుల వరకు రసం పీల్చే పురుగులైన పేనుబంక, పచ్చదోమ, తామర పురుగులు ఆశించేవి. కానీ మారిన సాగు పద్ధతులు, వాతావరణ పరిస్థితుల వల్ల పేనుబంక, పచ్చదోమ దాదాపు పంట చివరి కాలం వరకు ఆశిస్తూ నష్టపరుస్తున్నాయి. పైరు పూత, పిందె మీద పొగాకు లద్దె పురుగు, గులాబి రంగు పురుగులు ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తున్నాయి. పచ్చ, తెల్లదోమలను తట్టుకునే రకాలను సాగు చేయాలి. మోనోక్రొటోపాస్, ఇమిడాక్లోప్రిడ్, ఎసిఫేట్, ఫిప్రోనిల్, డైఫెన్థియురాన్ మందులను వ్యవసాయాధికారులు చెప్పిన మోతాదులో పిచికారీ చేసుకోవాలి. వీటితో పాటు పింకినల్లిని నివారించుకోవాలి.

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి పంట మార్పిడి విధానం అవలంబించి పత్తి పైరుపై పురుగుల ఉధృతిని తట్టుకునేందుకు గెట్లపై అధికారులు సూచించిన విధంగా జొన్న, మొక్కజొన్నలను సాగు చేసుకుంటే రైతులు తెల్లబంగారం పండించి లాభాలు పొందవచ్చు.

మైలవరం రైతుబజార్లో కిలో ఉల్లి రూ.22

మైలవరం: రైతుబజారులో వినియోగదారులకు ఉల్లిపాయలు అందుబాటులో ఉంచినట్లు స్థానిక రైతుబజారు ఎస్టేట్ ఆఫీసర్ పి.చిట్టిబాబు తెలిపారు. రైతుబజారుకు గురువారం 45 క్వింటాళ్ల ఉల్లిపాయలు వచ్చాయన్నారు. గురువారం నాటి ధర రూ.22గా పేర్కొన్నారు. మార్కెట్ హెచ్చు, తగ్గులను బట్టి ధరలో ఒక్కో రోజు కొంచెం తేడా ఉంటుందని వివరించారు. కర్నూలు నుంచి ఉల్లిపాయలు నిత్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. బయటి మార్కెట్లో కిలో ఉల్లి రూ.35 వరకూ ఉందని తెలిపారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ


ఆలయంలో ప్రతిష్ఠించిన వాయు శివలింగం

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో శ్రీలక్ష్మీనృసింహ స్వామి కొండపై వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో వాయు శివలింగం, ఆంజనేయస్వామి విగ్రహం, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 10.55 గంటలకు వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠా మహోత్సవాలు చేశారు. గ్రామానికి చెందిన బట్టిప్రోలు చినకోటయ్య-నాగమణి దంపతులు వాయు శివలింగం, మైలవరం మండలం చంద్రగూడెంకు చెందిన వాస్తు సిద్ధాంతి దశరథ ఆంజనేయస్వామి విగ్రహం, మరో తొమ్మిది మంది భక్తులు నవగ్రహ విగ్రహాలను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ లంకోతు శ్రీనివాసరావు, మండాది కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలి

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించి ప్రతి కార్యకర్త పార్టీకి అండగా నిలవాలని టీడీపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంపాల సీతారామయ్య పేర్కొన్నారు. టీడీపీ మండల సమావేశం గురువారం కిలేశపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజాభిమానంను చూరగొన్నాయని అన్నారు. ఆహర్నిశలు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల మద్దతును కూడగట్టాలన్నారు. మంత్రి దేవినేని ఉమాను మూడో సారి గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి సాకిరి వెంకటనర్సయ్య, నల్లమోతు విజయరావు, మూలపాడు సర్పంచ్ బర్రె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎరువుల కొరత లేదు : జేడీ

మైలవరం: ఖరీఫ్‌కు సంబంధించి జిల్లాలో ఎరువుల కొరత లేదని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ యు.నరసింహారావు తెలిపారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్ల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో 3,15,760 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ఇప్పటికే 70764 మెట్రిక్ టన్నుల వినియోగం జరిగిందన్నారు. పచ్చిరొట్ట ఎరువులు 14661 క్వింటాలకు నూరు శాతం వినియోగించినట్లు తెలిపారు. పంట రుణాలు రూ.3481 కోట్లకు రూ.4,631 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. సూక్ష్మ పోషకాల ఎరువులు బోరాన్, జింక్, మెగ్నీషియం లాంటివి 2252 మెట్రిక్ టన్నుల వినియోగం కాగా నూరుశాతం విక్రయాలు జరిగాయన్నారు. ఈ క్రాప్ నమోదులో రాష్ట్రంలో జిల్లా మొదటిస్థానంలో ఉందన్నారు. కౌలురైతుల కార్డులు 32,391 మందికి మంజూరు చేశామన్నారు. రైతు రథాలు పథకం కింద 520 ట్రాక్టర్లు మంజూరు కాగా రైతుల నుంచి 110 దరఖాస్తులు వచ్చాయన్నారు. సమావేశంలో ఏడీఏ జికెనడీ, ఏవోలు శివప్రసాద్, ఏఈవోఎస్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు పరిశీలన


నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డును పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

గొల్లపూడి: స్థానిక నేతాజీనగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలను గురువారం విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోలర్ డీఈ పాతూరి తులసేశ్వరరావు, సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. నిర్మాణంలో ఉన్న నాలుగు రోడ్లను పరిశీలించామన్నారు. రోడ్డు ఎంత ఎత్తులో వేస్తున్నారు, ఎంత క్వాలిటీతో నిర్మిస్తున్నారనేది పూర్తి స్థాయిలో పరిశీలించామని తెలిపారు. సుమారు 900 మీటర్ల రోడ్లను రూ.80 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోలర్ ఏఈ శ్రీనివాసరావు, పంచాయితీరాజ్ డీఈ చంద్రశేఖర్, సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, ఏఈ శ్రీనివాసరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో తహసీల్దార్ తనిఖీ

జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల గురుకుల పాఠశాల, కళాశాలను తహసీల్దార్ కె.సుధారాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండుతున్న బియ్యం, కూరగాయలను పరిశీలించారు. పారిశుధ్య చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు విషయాలపై ఆరా తీశారు. అన్ని విషయాలపై ఆమె సంతృప్తి చెందారు.

దాహార్తిని తీర్చేందుకు చేతిపంపులు దోహదం

రెడ్డిగూడెం: తీవ్ర నీటి ఎద్దడి ఉన్న సమయాల్లో దాహార్తిని తీర్చేందుకు చేతి పంపులు దోహదపడతాయని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయబాబు పేర్కొన్నారు. మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలోని వడ్డెరపల్లిలో పంచాయతీ నిధులు రూ.70 వేలతో ఏర్పాటు చేసిన చేతి పంపును విజయబాబు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురిజాల లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ కృష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శి షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాల్సిందే


డ్రైవర్‌కు పువ్వు ఇస్తున్న ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ

గొల్లపూడి: కార్లు నడిపే ప్రతి ఒక్కరూ తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాల్సిందేనని ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక మైలురాయి సెంటర్‌లో గురువారం సీటు బెల్టుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై కార్లు నడుపుతున్న వారికి గులాబి పువ్వు ఇచ్చి సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. జాతీయ రహదారిపై వాహనదారులు అధిక వేగంతో వెళ్లి ప్రమాదాల పాలవుతున్నారని, సీటు బెల్టు పెట్టుకోవడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్సై మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యే మార్గం!

- ఇన్నోవేటివ్ పీపీపీ దిశగా 'లైట్‌రైల్'!
- నూతన మెట్రోపాలసీ నేపథ్యంలో.. సరికొత్త ఆలోచన
- సివిల్ నిర్మాణాల బాధ్యత ప్రభుత్వానిది
- ఆపరేషన్స్.. ప్రైవేటుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విజయవాడ నగరంలో లైట్ రైల్ ప్రాజెక్టును ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో ముందుకు తీసుకువెళ్లే దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రకటించిన నూతన మెట్రో పాలసీ విధానంలో ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని తప్పనిసరి చేయటంతో.. దీనిపై మదింపు చేసిన అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) విజయవాడ 'లైట్ రైల్' ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్ళటానికి మధ్యే మార్గంగా 'ఇన్నోవేటివ్ పీపీపీ' విధానాన్ని ప్రతిపాదించింది. సివిల్ నిర్మాణాలను ప్రభుత్వం సొంతఖర్చుతో చేపట్టి.. లైట్ రైల్ ఆపరేషన్స్‌ను ప్రైవేటు సంస్థ ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవటమే ఇన్నోవేటివ్ పీపీపీ విధానం. నూతన మెట్రో పాలసీ పేరుతో కేంద్రం ఇచ్చిన షాక్‌తో రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతోంది. ముందుగా అనుకున్న మెట్రో రైల్ ప్రాజెక్టు విషయానికే వస్తే.. తక్షణం లాభదాయకత ప్రాజెక్టు కాదు. దీనికి సంబంధించిన డీపీఆర్‌లోనే ఈ విషయాన్ని నిర్దేశించటం జరిగింది. కనీసం 15 నుంచి 20 ఏళ్ళపాటు నిర్వహించిన తర్వాతే లాభాలకు అవకాశం ఉంది. ఈ లెక్కన చూస్తే లైట్ రైల్ ప్రాజెక్టు సాకారం కూడా కష్టమే. కేంద్ర ప్రభుత్వ మెట్రో పాలసీని మదింపు చేసిన ఏఎంఆర్‌సీ.. ఇన్నోవేటివ్ పీపీపీ విధానాన్ని ముందుకు తీసుకువచ్చింది. దీనివల్ల సివిల్ నిర్మాణాల పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుంది. అప్పుడు ప్రైవేటు సంస్థల మీద పెద్దగా భారం పడదు. కేవలం రైళ్ళ ఆపరేషన్ మాత్రమే సంస్థలు చేపట్టే అవకాశం ఉంటుంది. సివిల్ నిర్మాణాలతో కలిపి నిర్వహణ చేపట్టడం అంటే ఎంతో సాహసంతో కూడుకున్న చర్యే! హైదరాబాద్‌నే ఉదాహరణగా తీసుకుంటే.. సివిల్ నిర్మాణ దశలోనే కాంట్రాక్టు సంస్థ, ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తాయి. కొద్దిరోజులు ప్రాజెక్టు పనులు నిలిచినా తర్వాత ప్రభుత్వ జోక్యంతో ముందుకు నడుస్తున్నాయి. కాంట్రాక్టు సంస్థలు పనుల కోసం కాంట్రాక్టులను దక్కించుకుని ఆ తర్వాత ఆపరేషన్స్ విషయానికి వచ్చేసరికి వెనక్కుపోతే మొదటికే మోసం వస్తుంది. ఇలాంటి పరిస్థితులలో ఇన్నోవేటివ్ విధానంలో ముందుకు వెళ్ళకపోతే లైట్‌రైల్‌ను ముందుకు తీసుకు వెళ్ళలేమన్న భావనలో ఏఎంఆర్‌సీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన కూడా ఇదే విధంగా వున్నట్టు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వంపై భారం

నూతన మెట్రో పాలసీ వల్ల విజయవాడలో లైట్‌రైల్ ప్రాజెక్టును చేపట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 20శాతం గ్రాంటులో 10శాతం కోత పడటంతో పాటు, ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో వెళ్ళటం వల్ల సివిల్ నిర్మాణాల ఖర్చు, భూ సేకరణ వ్యయం అన్నీ తడిసిమోపెడు అవుతుంది. మెట్రోప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వంపై భూసేకరణకు రూ.1000కోట్లు వ్యయం పడుతోంది. లైట్‌రైల్ ప్రాజెక్టుకు కనీసం రూ.750 కోట్లు అయినా అవుతుంది. సివిల్ నిర్మాణాలకు మెట్రో ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లతో టెండర్లు పిలిచారు. కనీసం లైట్‌రైల్ ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లు అయినా అవుతుంది. ఈ లెక్కన రూ.2,500 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడే అవకాశాలు ఉన్నాయి. మెట్రో ప్రాజెక్టుకు నిధులను సర్దుబాటు చేయటానికే అనేక ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కొంది. అయితే అప్పట్లో ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకునే వెసులుబాటు ఉంది. ప్రస్తుతం కూడా రుణం తీసుకునే వెసులుబాటు ఉన్నా.. భవిష్యత్తులో అది గుదిబండగా మారే అవకాశాలు ఉన్నాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో విపత్తుల నివారణ

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్

తాడేపల్లి: రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖలో అతిత్వరలో కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. గురువారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కార్యాలయానికి విచ్చేసిన నీరబ్‌కుమార్ మాట్లాడుతూ కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ద్వారా రాష్ట్రంలోని ఫ్యాక్టరీల్లో రసాయనాలు, గ్యాస్ వినియోగం, స్టోరేజ్ సమాచారం విపత్తుల శాఖకు నివేదిస్తామని చెప్పారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎంవి శేషగిరిబాబు మాట్లాడుతూ కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాక్‌డ్రిల్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఫైర్, పోలీసు డిపార్ట్‌మెంట్లకు రసాయన విపత్తుల సమయంలో ఎదుర్కొనేందుకు తగిన శిక్షణ అందించనున్నట్టు చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యలు, ప్రణాళికల వలన రసాయన ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలనాధికారి వివి నాన్‌రాజు, నిపుణులు జీవీ రామా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నీరబ్‌కుమార్‌ప్రసాద్ తదితరులు

భవానీ ద్వీపానికి.. న్యూ లుక్

- వినోద, విహార కేంద్రంగా అభివృద్ధి
- పర్యాటక, సాంస్కృతికశాఖ కార్యదర్శి మీనా
- పక్షుల సందర్శన కేంద్రంతోపాటు భవనాలు
- సౌరశక్తి ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, వినియోగం

ఆంధ్రజ్యోతి, అమరావతి: వినోద, విహార కేంద్రమైన భవానీ ద్వీపాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అవుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖా కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలకు విఘాతం కలగని రీతిలో ఈ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకోనుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి హంగులతో ద్వీపాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు పలు సంస్థలు ముందుకు రాగా, బోస్టన్‌కు చెందిన సిబిటి సంస్థను కన్సల్‌టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ దేశానికి చెందిన స్టూడియోపాడ్ సంస్థతో కలిసి బృహత్ ప్రణాళిక సిద్ధం చేయనున్న నేపథ్యంలో గురువారం ఈ అంశంపై ముఖేష్‌కుమార్ మీనా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే భవానీ ద్వీపం పర్యాటక కేంద్రంగా విజయవాడ నగర వాసులకు విశేష అనుభూతులను మిగిల్చుతుండగా, భవిష్యత్తులో ఇది జాతీయ స్థాయి వినోద విహార ప్రాకృతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. స్థానిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అప్పటి కప్పుడు తీసుకున్న నిర్ణయాల ఆధారంగా ఇప్పటి వరకు భవానీ ద్వీపాన్ని అభివృద్ధి చేస్తూ రాగా, బృహత్ ప్రణాళిక రూపొందనున్న నేపథ్యంలో ఎప్పుడు ఏ తరహా అభివృద్ధి పనులు చేయాలన్న దానిపై మరింత స్పష్టత రానుందనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వాహణా సంచాలకులు హిమాన్షు శుక్లా, సిబిటి తరుపున ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ అర్బన్ డిజైన్ కిషోర్ వారణాసి, తదితరులు పాల్గొన్నారు. స్టూడియో పాడ్ పక్షాన పాల్గొన్న అర్బన్ ప్లానర్ ఎంపి బినీత్ ప్రాథమికంగా బృహత్ ప్రణాళిక ఏలా ఉంటుందో వివరించారు. అనంతరం ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో కాంక్రీట్ జంగిల్‌గా విజయవాడ నగరం మారిపోతుందన్నారు. నగర జీవిని అలసట నుంచి దూరం చేసేలా నూతన ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పర్యావరణ సమతౌల్యతకు పెద్దపీట వేస్తూ ప్రకృతిని ఆస్వాదించే విధంగా తీర్చిదిద్దాలన్నదే పర్యాటకశాఖ ఉద్దేశమన్నారు. భవానీ ద్వీపంతోపాటు చిన్న,పెద్ద అన్ని ద్వీపాలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. అయితే ప్రతి ద్వీపం విస్తీర్ణంలో అది పది శాతానికి మించి ఉండదని ఆయన తెలిపారు. భవానీ ద్వీపం అమరావతి వాసులకు ఒక బ్రీతింగ్ సెంటర్‌గా నిలుస్తుందని ఆయన అన్నారు. వాస్తవికత, సహజత్వం దెబ్బతినకూడదన్నదే తమ ప్రదాన ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే ద్వీపంలో సాంప్రదాయేతర ఇంధన వనరులను వినియోగిస్తామన్నారు. సౌరశక్తి ఆధారిత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి వినియోగిస్తామని మీనా తెలిపారు.

ఈ అంశాల మేరకే బృహత్ ప్రణాళికను తయారు చేయాలని కన్సల్‌టెంట్‌లకు సూచించినట్లు ఆయన తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భవానీ ద్వీపంలో కళా గ్రామాలు, హస్తకళల కేంద్రాలు, బొటానికల్ గార్డెన్ రూపుదిద్దుకుంటాయని ఆయన వివరించారు. పర్యాటకులు భవానీ ద్వీపంలోకి అడుగు పెట్టిన క్షణం నుంచే ఆహ్లాదం కలిగించే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. పక్షుల సందర్శన కేంద్రానికి కొంత స్థలాన్ని కేటాయిస్తామన్నారు. దిగ్గజ భవనాలను కూడా నిర్మించడానికి ద్వీపంలోనే కొంత ప్రాంతం ఉండేలా బృహత్ ప్రణాళిక రూపుదిద్దుకోనుందని ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. త్వరలోనే దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆమోదం మేరకు కార్యాచరణలోకి దిగుతామని పర్యాటకశాఖ కార్యదర్శి తెలిపారు.





కల్తీ విత్తనాలపై దృష్టి పెట్టండి

- రైతులు ధైర్యంగా వ్యవసాయం చేయాలి
- స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు
- సత్తెనపల్లిలో కిసాన్ గోష్టి


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల

సత్తెనపల్లి రూరల్: కల్తీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా చేయాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులదే అని శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చెప్పారు. వాటి వల్ల నష్టపోకుండా రైతులను చైతన్యపరచాలని శాస్త్రవేత్తలకు సూచించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో గురువారం కిసాన్ గోష్టి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ మాట్లాడుతూ ప్రసార మాధ్యమాల్లో వచ్చే ప్రచారాలు చూసి రైతులు మోసపోతున్నారన్నారు. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేయాలన్నారు. యంత్రాల వాడకాన్ని పెంచాలని, వ్యవసాయశాఖ అధికారుల, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలతో పంటలు సాగుచేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పశు సంపద, కోళ్ల పెంపకం చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా రైతులకు మేలు చేసేందుకు అన్నివిధాల కృషి చేస్తున్నారన్నారు. విత్తనాల ఎంపిక, వాతావరణ పరిస్థితులు, ఎరువులు, పురుగుమందుల వాడకం, యంత్రాలతో ఉపయోగాలు, పండిన పంటకు ధరలు కల్పించటం వంటి వాటిపై ప్రభుత్వం రైతులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తుందన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ భారతి, డాక్టర్ శివారెడ్డి, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ నగేష్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం పచ్చిరొట్ట, కంపోస్టు, వానపాము ఎరువుల వాడకంతో భూమిని సారవంతం చేయాలన్నారు. పత్తిలో అంతర్ పంటగా కంది వేయాలని, లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో పురుగులు, తెగుళ్లను నివారించవచ్చన్నారు. శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన ఎరువులు, పురుగు మందులు వాడాలన్నారు. రైతుకు ముఖ్యంగా సాగు ఖర్చులపై నియంత్రణ ఉండాలన్నారు. పంటల సాగులో రైతులు వెలిబుచ్చిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్పీకర్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఉత్తమ ఏడీఏగా ప్రశంసా పురస్కారం పొందిన సీహెచ్ రవికుమార్‌ను స్పీకర్ సన్మానించారు. కార్యక్రమంలో జేడీఏ కృపాదాసు, ఆత్మ డీపీడీలు పద్మావతి, శారదా, ఏడీఏ రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, ఎంపీపీలు బొర్రా కోటేశ్వరరావు, ఉమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కె. శ్రీనివాసరావు, నాయకులు సాంబయ్య, పెదకరిముల్లా, భీమినేని వందనాదేవి, బి.నరసింహారావు, జి.అమరేశ్వరావు, రవీంద్రబాబు, మస్తాన్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ వయోపరిమితి అమలు చేయాలి

- సహకార శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన


ఆందోళన చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఉద్యోగుల వయోపరిమితిని 60 ఏళ్లుగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని సహకార శాఖ విశ్రాంత అధికారులు, ఉద్యోగులు ఆందోళన చేశారు. గుంటూరు శ్యామలానగర్‌లోని సహకార శాఖ రాష్ట్ర కార్యాలయం ఎదుట గురువారం ఆ సంఘానికి చెందిన పాటిబండ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 13 జిల్లాలకు చెందిన సుమారు 50 మంది ధర్నాలో పాల్గొన్నారు. వయో పరిమితిని ఆప్‌కాబ్, డీసీసీబీ, సహకార శాఖలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు.

సచివాలయంలో సివిల్ డిస్పెన్సరీలో ల్యాబ్ ప్రారంభం

ఆంధ్రజ్యోతి, అమరావతి: అమరావతిలోని ఏపీ సచివాలయ ప్రాంగణంలో 3వ బ్లాక్‌లోని సివిల్ డిస్పెన్సరీలో ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. సచివాలయ ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌ను ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి మురళికృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ ల్యాబ్‌లో సాధారణ రక్త పరీక్షలతోపాటు బయోమెడికల్ పరీక్షలు కూడా చేస్తారు. కార్యక్రమంలో డిస్పెన్సరీ వైద్యులు ఎం నాగచక్రవర్తి, డాక్టర్ సుష్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఎసీకాన్-2017 రాష్ట్ర సదస్సు

- గుంటూరు వైద్య కళాశాలలో భారీగా ఏర్పాట్లు
- మూడు రోజుల సదస్సుకు 800 మంది సర్జన్లు హాజరు


సదస్సుకు వైద్య కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లు

గుంటూరు(మెడికల్): అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు ఏపీ ఎసీకాన్ 2017కు గుంటూరు వైద్య కళాశాల ఆతిథ్యం ఇస్తోంది. జింకానా ఆడిటోరియంలో శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజుల పాటు సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘకాలం తర్వాత ఏఎస్ఐ రాష్ట్ర సదస్సుకు గుంటూరు ఆతిథ్యం ఇవ్వడంతో దీనిని విజయవంతం చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ సుబ్బారావు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 800 మంది సర్జన్లు ఈ సదసుకు హాజరుకానున్నారు. సదస్సులో 40 సైంటిఫిక్ పేపర్లు, మరో 85 పీజీ విద్యార్థుల పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సదస్సులో ప్రధాన ఆకర్షణగా లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ నిలవనుంది. ప్రభుత్వాస్పత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్‌లో మాడ్యులార్ థియేటర్లలో నిర్వహించే పలు శస్త్ర చికిత్సలను 850 సీట్ల సామర్థ్యం గల జింకానా ప్రధాన ఆడిటోరియంలో హైలూమినెంట్ బ్రైట్ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వీటిని తిలకిస్తూ ఆడిటోరియంలో వైద్యులు అడిగే ప్రశ్నలకు ఆపరేషన్లు చేస్తూనే సర్జన్లు సమాధానం ఇస్తారు. శుక్రవారం సదస్సు ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తొలుత మంత్రి కామినేని ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 20 పడకల నెఫ్రోప్లస్ డయాలసిస్ వార్డును ప్రారంభిస్తారు. ఆర్థోపెడిక్ వార్డును సందర్శించి మోకీలు ఆపరేషన్లు చేయించుకున్న రోగులను పరామర్శిస్తారు. సూపరింటెండెంట్ చాంబర్‌లో ముఖ్యమైన అధికారులతో సమావేశమై జీజీహెచ్/జీఎంసీ అభివృద్ధిపై చర్చిస్తారు.

చంద్రహాసం



- మృత్యుంజయుడికి సీఎం బహుమానం ● బాలుడి పేరుతో రూ.రెండు లక్షల నగదు డిపాజిట్
- వివిధ శాఖల అధిపతులకు సత్కారం ● ఆపరేషన్‌లో పాల్గొన్న వారికి నేడు గుంటూరులో విందు



కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడును సత్కరిస్తున్న సీఎం, చిత్రంలో మంత్రులు కామినేని, ప్రత్తిపాటి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆ కలయిక అనూహ్యం. మారుమూల కుగ్రామంలో నివసించే ఓ సామాన్య కుటుంబానికి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రావటం. తమ చిన్నారిని ఆ నేత ముద్దాడడం.. పేరు పెట్టి పిలవటం.. అంతేకాదు ఆ బిడ్డకు రూ.2 లక్షల నగదు బహుమతిగా ఇవ్వటం. మరో వైపు వీఐపీ వైద్య సేవలు అందడం.. ఇదంతా ఓ కలా నిజమా అని ఆ కుటుంబీకులు తబ్బిబ్బు అవుతున్నారు. వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో బోరుబావిలో పడి మృత్యుంజయుడిగా తిరిగివచ్చిన చిన్నారి చంద్రశేఖర్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వద్దకు పిలిపించుకున్నారు. వారితో కాసేపు గడిపారు. విశేషం ఏమిటంటే ఆ బాలుడి పేరు కూడా చంద్రశేఖర్ కావటమే. అంతకంటే విశేషం ఏమిటంటే బుల్లి చంద్రుడే కాదు పెద్ద చంద్రుడు కూడా మృత్యుంజయుడే. అలిపిరి ఘటన నుంచి ఆ రోజున చంద్రబాబు కూడా ప్రాణాలతో బయటపడి మృత్యుంజయుడుగా కీర్తింపబడ్డారు. చిన్నారి చంద్రశేఖర్, అతని కుటుంబీకులను గురువారం సాయంత్రం మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకొని వెళ్లారు. వీరితోపాటు కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు. ప్రత్యేక వాహనంలో జీజీహెచ్ నుంచి బాలుడు చంద్రశేఖర్‌ను తీసుకొని పీడియాట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరిముల్లా, తల్లిదండ్రులు మల్లికార్జున, అనూష గురువారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. అనంతరం జీజీహెచ్‌కి తరలించారు.

అధికారులకు సత్కారం..

15 అడుగుల లోతులో బోరుబావిలో పడ్డ బాలుడిని ప్రాణాలతో బయటకు తీయటంలో జిల్లా యంత్రాంగం కృషిని చంద్రబాబు ఎంతగానో మెచ్చుకున్నారు. రెస్క్యూటీమ్‌లో పాల్గొన్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులను చంద్రబాబు సత్కరించారు.

రెస్క్యూ టీమ్ బాలుడిని సురక్షితంగా ఏ విధంగా బయటకు తీసిందీ కలెక్టర్ కోన శశిధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో వైద్యసేవలు..

చిన్నారి చంద్రశేఖర్‌కు జీజీహెచ్‌లో చికిత్సలు అందిస్తున్నారు. సుమారు 12 గంటలపాటు బాలుడు ఆహార, పానీయాలు లేకుండా బోరుబావిలో ఉండటంతో స్వల్పంగా డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. ప్రస్తుతం చందూ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గుంటూరు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు తెలిపారు. గురువారం రాత్రి బాలుడి ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. లోతైన బోరుబావిలో పడటంతో ఎడమ కన్ను, కాలు వద్ద కొంత వాపు ఉందని, చిన్నపాటి గాయాలు ఉన్నట్లు ఆయన వివరించారు. చిన్న పిల్లల విభాగంలో రెండో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.యశోధర పర్యవేక్షణలో చంద్రశేఖర్‌కు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

నేడు గుంటూరులో కలెక్టర్ విందు

ఆపరేషన్ చందు కార్యక్రమంలో పాల్గొని శ్రమించిన అధికారులు, అనధికారులందరికి గుంటూరులో శుక్రవారం విందు భోజనం ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్‌కు సూచించారు. బాలుడి ప్రాణాలు కాపాడేందుకు ఎంతో నేర్పుగా చేసిన కృషి ఫలించడంతో అధికారులతో పాటు చంద్రబాబు కూడా ఎంతో ఆనందంతో పొంగిపోయారు. ఈ విందులో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కూడా పాల్గొననున్నారు.

బెజవాడలో...

భూసేకరణ పునరావాస సంస్థ

● కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో కార్యకలాపాలు
● ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు ● ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాథం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రభుత్వాలు భూ సేకరణ చేస్తుంటాయి. భూ సేకరణ చేసేటపుడు భూ, భవన యజమానులకు నష్టం కలగని రీతిలో ప్రభుత్వాలు వ్యవహరించాలి. అటు అభివృద్ధికి ప్రతిబంధకం కాకుండా.. ఇటు భూ బాధితులకు నష్టం కలగకుండా ఉండేలా అమరావతి రాజధాని ప్రాంతంలో విజయవాడ కేంద్రంగా భూసేకరణ పునరావాస సంస్థ (ల్యాండ్ ఎక్విజిషన్ రీహాబిటేషన్) ఏర్పాటవుతోంది. భూ సేకరణ పునరావాస సంస్థ కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో పనిచేస్తుంది. ఈ నాలుగు జిల్లాల పరిధిలోని భూ బాధితులు, వాటి యజమానులు అథారిటీని సంప్రదించి తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చు. విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో అథారిటీ కార్యాలయం పనిచేస్తుంది. ఈ సంస్థకు ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాథం వ్యవహరిస్తారు.



మరమ్మతు పనులు జరుగుతున్న దృశ్యం

రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని ప్రాంతంగా మారింది. అమరావతితో సమానంగా విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధితో పాటు, అనేక రంగాల్లో అభివృద్ధిని విస్తరింప చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా చేపట్టవలసిన ప్రాథమిక పనులలో మౌలిక రంగం ఒకటి. మౌలిక సదుపాయాల కల్పన అంటేనే భూ సేకరణతో ముడిపడి ఉంటుంది. రోడ్ల విస్తరణ, నూతన రోడ్లు, రైల్వే మార్గాలు, జాతీయ రహదారుల విస్తరణ, ఎన్‌హెచ్ బైపాస్‌లు, గృహ నిర్మాణాలు ఇలా ఎన్నో ఉంటాయి. ఇప్పటికే ఉన్న వ్యవస్థల స్థాయి పెంచాలన్నా భూ సేకరణ తప్పదు. ఈ క్రమంలో భూ సేకరణ నోటిఫికేషన్‌లు వెలువరించటం, భూ బాధితుల నుంచి ప్రతిఘటనలు రావటం జరుగుతున్నాయి. అధికార యంత్రాంగాలు బాధ్యత తీసుకుని రైతులతో చర్చించి వారి సమస్యలను కూడా ప్రామాణికంగా తీసుకున్నచోట భూ సేకరణలు తేలిగ్గానే జరుగుతున్నాయి. అలా జరగని చోట ప్రతిఘటన తప్పడంలేదు.

అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం భూ సమీకరణ విధానంలో వెళ్లడంతో రైతులకు కూడా ప్రయోజనకరంగా కూడా ఉండటంతో పెద్దగా వ్యతిరేకత లేదు. ఇదే విధానం బందరుపోర్టు విషయంలో అంతగా విజయవంతం కాలేదు. జిల్లాలో విజయవాడ ఎయిర్ పోర్టుకు సంబంధించి భూ సేకరణ విధానాన్ని (భూమి తీసుకుని నష్టపరిహారం చెల్లించడం) రైతులు వ్యతిరేకించారు. భూ సమీకరణ విధానాన్ని(భూమి తీసుకుని రాజభాని ప్రాంతంలో ప్లాట్ కేటా యింపు)స్వాగతించి భూములు అప్పగించారు. ఏలూరు కాల్వ డైవర్షన్‌కు ఇదే భూ సమీకరణను రైతులు తోసి పుచ్చారు. జిల్లాలో వీరపనేనిగూడెం, మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్ల కోసం భూ సేకరణ చేపట్టడం ప్రభుత్వాలకు కత్తిమీద సాములా మారింది. పరిహారం పెంచిన తర్వాతే భూములు ఇచ్చారు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాలు బలవంతపు భూ సేకరణకు కూడా దిగుతాయి. అలాంటప్పుడు భూ, భవన యజమానులు ఎంతో నష్టపోతారు. జాతీయ రహదారి ప్రాజెక్టులు ఈ కోవలోకి వస్తాయి.

అథారిటీ - కార్యాలయం

కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలకు కేంద్రస్థానంగా ఉన్న విజయవాడలో అథారిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. ఈ అథారిటీని ఈ నెలలోనే ప్రారంభించాల్సి ఉంది. ప్రభుత్వ అతిథి గృహంలో దీని కార్యాలయం ఏర్పాటు చేయటానికి ఏర్పాట్లు జరిగాయి. గెస్ట్‌హౌస్‌లో ఒకటి, రెండు గదులను ఈ సంస్థకు కేటాయించారు. జిల్లా జడ్జిగా పదవీ విరమణ చెందిన జగన్నాథంను ప్రిసైడింగ్ అధికారిగా నియమించారు.

రైతులకు దన్నుగా 'భూ సేకరణ చట్టం'

ప్రభుత్వాలు భూ సేకరణలకు, సమీకరణలకు దిగినపుడు రైతుకు దన్నుగా ఉండేందుకు 'భూ సేకరణ చట్టం' సెక్షన్ 52 నిర్దేశించిన ప్రకారం భూ సేకరణ - పునరావాస సంస్థ (ల్యాండ్ ఎక్విజిషన్ రీహాబిటేషన్) ఏర్పాటవుతుంది. భూ, భవన యజమానుల పక్షానే ఈ అథారిటీ నిలుస్తాది. భూ సేకరణ చట్టం కల్పించిన ఈ వ్యవస్థలను ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ అథారిటీలను ఏర్పాటు చేయటానికి ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగావిజయవాడ, తిరుపతి, విశాఖలలో ఈ అథారిటీలను ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడలో ఏర్పాటు చేయనున్న అథారిటీ కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో సేవలు అందిస్తుంది.

అథారిటీ - సేవలు

నాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడ ఎలాంటి భూ సేకరణలకు నోటిఫికేషన్‌లను జారీ చేసినా బాధితులు తమ సమస్యలకు సంబంధించి అథారిటీ దృష్టికి తీసుకు రావాల్సి ఉంటుంది. ప్రిసైడింగ్ అధికారి సమస్యను విన్నాక పరిష్కార మార్గాలను సూచిస్తారు. బాధితుల సమస్యలను అథారిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి దానిని ఏ విధంగా పరిష్కరించవచ్చో సూచిస్తుంది. అథారిటీ సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తుంది. ఒకవేళ ప్రభుత్వానికి తనకున్న పరిధిలో ఆ సమస్యను పరిష్కారం చేయలేని పక్షంలో మళ్లీ అథారిటీ సూచనలను తీసుకుని పరిష్కరిస్తుంది. బాధితులు వారి సమస్యలైన పరిహారం, ఉపాధి, పునరావాసం, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి ఇలా తదితరాలకు సంబంధించి సేవలు అందించి వాటిని పరిష్కరించటం అథారిటీ బాధ్యతగా ఉంటుంది.



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఫిర్యాదులపై చర్యలు

వసతి గృహాల అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

విజయవాడ: ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణలో భాగంగా సిబ్బందిపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం హెచ్చరించారు.సబ్‌కలెక్టర్ కార్యాయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. వసతి గృహాల నిర్వాహకులు బాధ్యతగా పని చేసి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్, నాణ్యమైన భోజనం, పుస్తకాలు, దుప్పట్లు, కార్పెట్, యూనిఫాం, ప్లేట్లు, గ్లాసులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. మౌలిక వసతుల కల్పన, విద్యార్థులమెరుగైన హాజరు, తల్లిదండ్రులతో సమావేశాలు వంటి అంశాలను ఫొటోలతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జేడీ పి.ప్రసాద్, బీసీ వెల్ఫేర్ జేడీ యుగంధర్, ఎస్సీ వెల్ఫేర్ జేడీ పాల్గొన్నారు.

గ్రామాల్లో మెగా ఇన్‌ఫ్రాకు శ్రీకారం

రూ. 200 కోట్ల వ్యయంతో పంచాయతీరాజ్ పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

గ్రామాలలో మెగా ఇన్‌ఫ్రాకు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ శ్రీకారం చుట్టింది. సిమెంట్ రోడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో భాగంగా మొత్తంగా రూ. 200 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధులతో భారీ స్థాయిలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు జరుగుతున్నాయి. మార్చి నాటికి వీటన్నింటినీ సాకారం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 106 కోట్ల వ్యయంతో 594 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి రూ. 2 కోట్లను కేటాయించారు. ఆయా నియోజకవర్గాల్లో బడ్జెట్‌కు అనుగుణంగా అవసర ప్రాతిపదికన ఉన్న రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా చూస్తే దాదాపుగా 70 శాతంపైగా పనులు గ్రౌండింగ్ అయ్యాయి. జిల్లాలో చేపడుతున్న రోడ్ల పనులకు సంబంధించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) పనులతో పాటు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి కానీ కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 శాతం నిధులు సమకూరాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) ఏర్పాటు చేసి నిధులు సమకూర్చింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన సిమెంట్ రోడ్డు పనులు చేపట్టారు.

రూ. 19.95 కోట్ల వ్యయంతో నూతనంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టారు. జిల్లాలో 970 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటి వరకు 300 గ్రామాలకు మాత్రమే పంచాయతీ భవనాలు ఉన్నాయి. ప్రతి గ్రామపంచాయతీకి స్థానిక సచివాలయంగా ఒక భవనం ఉండాలన్న ఉద్దేశంతో గ్రామ పంచాయతీలకు శ్రీకారం చుట్టారు. ఒక్కో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రూ. 15 లక్షలతో అభివృద్ధి చేపడుతున్నారు. 133 గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులలో 118 నిర్మాణ పనులు గ్రౌండింగ్ అయ్యాయి. మిగిలిన పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. 120 అంగన్ వాడీ భవనాల నిర్మాణాలకు పంచాయితీరాజ్ శాఖ శ్రీకారం చుట్టింది. ఒక్కో అంగన్‌వాడీ భవనాన్ని రూ. 7 లక్షలతో మొత్తం భవనాలను రూ. 8.4 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు. ఇవి కాకుండా ట్రైబల్ సబ్‌ప్లాన్, ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా రూ.50 కోట్లను మౌలిక సదుపాయాల కల్పన కోసం పంచాయతీరాజ్ ఖర్చు చేస్తోంది. సబ్‌ప్లాన్‌కు సంబంధించి విస్తృతంగా నిర్మాణ పనులు చేపడుతున్నారు. సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు చేపడుతున్నారు.

సీడీపీ రోడ్లను ఎస్‌డీఎఫ్ ద్వారా చేయించటానికి అవకాశం

గత ప్రభుత్వ హయాంలో సీడీపీ (కమ్యూనిటీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్)ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఆ తర్వాత కొత్తగా వచ్చిన ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. నిర్మాణంలో ఉన్న పనులకు సంబంధించి ప్రభుత్వ ఆ తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికీ పనులు ప్రారంభం కానివి, టెండర్లకు నోచుకోనివి మురిగిపోయాయి. అయితే పాత ప్రతిపాదనలకు సంబంధించిప్రస్తుత ఎస్‌డీఎఫ్ (స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్)లో కూడా పెట్టి చేయించుకోవటానికి అవకాశం ఉంది. కలెక్టర్‌ను కానీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వచ్చి వాటిని ఎస్‌డీఎఫ్‌లో పెట్టించుకోవచ్చు.



లెనిన్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

● ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా

విజయవాడ సెంట్రల్: దళితులను కించపరుస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర కార్యదర్శి ఎస్.నూర్ మహమ్మద్ డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యల్ని నిరసిస్తూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నూర్‌మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆదినారాయణరెడ్డిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేసి, కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నగర నాయకులు సుమంత్, దివ్య, కోటిబాబు, ఏసుబాబు, అనీల్ పాల్గొన్నారు.

'చలో కృష్ణా యూనివర్సిటీ' రేపు

విజయవాడ సెంట్రల్: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 19వ తేదీన 'చలో కృష్ణా యూనివర్సిటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం. సోమేశ్వరరావు తెలిపారు. చలో యూనివర్సిటీకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం గవర్నర్‌పేటలో ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో జరిగింది. కృష్ణా యూనివర్సిటీని ప్రభుత్వం గాలికి వదిలివేసిందని, నిర్వహణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. యూనివర్సిటీకి తక్షణమే 100 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు టి. ప్రవీణ్ నాయకులు ఎం. అనీల్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత గ్రామాల్లో బలగాలను ఉపసంహరించుకోవాలి

విజయవాడ సెంట్రల్: వంశధార ప్రాజెక్టు నిర్వాసితులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. రామచంద్రయ్య, కెవివి ప్రసాద్‌లు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు.

ఈ చర్యల వల్ల ఆ ప్రాంతాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నా యన్నారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం చెల్లించకుండా గ్రామాలను ఖాళీ చేయించడాన్ని వారు ఖండించారు. నిర్వాసిత గ్రామాల్లో బలగాలను ఉపసంహరించుకోవాలని, చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గొల్లభామగా పూజలందుకుంటున్న కాకతీదేవి

అమరావతి: నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని పేరును అమరావతిగా నామకరణం చేసేందుకు మూలమైన చారిత్రక అమరావతిలోని ధరణికోట గ్రామంలో సుమారు 800సంవత్సరాల క్రితం కాకతీయులచే పూజలందుకున్న వారి కులదైవం కాకతీదేవిని స్థానికులు గొల్లభామగా పూజిస్తున్నారు. ధరణికోటకు గ్రామదేవతగా గ్రామానికి నైరుతీ దిక్కులో కొలువై ఉన్న బలుసులమ్మ ఆలయంతోపాటు కాకతీదేవి ఆలయం కూడా ఉంది. పూర్వం వైభవాన్ని సంతరించుకున్న ఈ ఆలయాలు కాలక్రమేణ ఆదరణ కోల్పోయాయి. అయితే రెండేళ్లుగా మళ్లీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటున్నాయి. 2002 వరకు బలుసులమ్మ ఆలయం శిథిలావస్థకు చేరివుండేది. అందులో అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు పోయి 2005ఆగస్టు 15న తిరిగి ఆలయ సమీపంలో పడవేసి వెళ్లారు. అపహరించుకు పోయినవారికి అపదలు కలగడంతో బలుసులమ్మను తిరిగి తీసుకువచ్చారని స్థానికులు చెపుతారు. అప్పటి నుంచి ఆలయంలో స్థానికులు అమ్మవారిని ప్రతిష్ఠించి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే కాకతీయులు ఆరాధ్యదైవం కాకతీదేవి మాత్రం మరుగునపడిపోయి గొల్లభామగా భక్తులచే పిలవబడుతూ పూజలందుకుంటోంది. పురావస్తు శాఖ అధికారులు నిర్వహించిన పరిశోధనల్లో ఎనిమిది చేతులతో రాతిపై చెక్కబడి ఉన్న అమ్మవారు కాకతీదేవిగా నిర్ధారించారు. అంతేగాక చారిత్రక ప్రాధాన్యాన్నిబట్టి వారసత్వ నిధులతో ఆలయం వరకు సీసీ రహదారి ఏర్పాటు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.




పూజలందుకుంటున్న కాకతీదేవి, ధరణికోట గ్రామదేవత బలుసులమ్మ



ధరణికోటలో కొలువై ఉన్న చారిత్రక బలుసులమ్మ, కాకతీదేవి ఆలయాలు



టికెట్‌లను తనిఖీ చేస్తున్న సీనియర్ డీసీఎం షఫాలి

టీటీఈ కాదు.. సీనియర్ డీసీఎం

టికెట్టు లేని ప్రయాణికుల నుంచి రూ.లక్షా 7 వేలు వసూలు

రైల్వేస్టేషన్ : రైలులో ప్రయాణికుల వద్ద నుంచి టికెట్లను చెకింగ్ చేస్తున్న ఈమెను ఎవరైనా టీటీఈ అనుకుంటారు కదూ ఈమె... విజయవాడ రైల్వే డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ షఫాలి. టికెట్ లేని ప్రయాణికులను పట్టుకోవటానికి ఆమె స్వయంగా రంగంలోకి దిగారు. ప్రత్యేక దాడులలో భాగంగా గురువారం టీటీఈల బృందంతో కలిసి, స్వయంగా టికెట్లను తనిఖీ చేశారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ స్థాయిలో ఉండి టీటీఈలతో పాల్గొనటం అరుదైన విషయమే. ఈ దాడులలో టికెట్‌లేని ప్రయాణికుల నుంచి రూ.లక్షా 7 వేల 125 వసూలు చేశారు. 40 మంది టీటీఈలు 13 మంది ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పులూరు-గన్నవరం మధ్య రైల్వేగేటు వద్ద కొన్ని రైళ్లను నిలిపి మరీ తనిఖీలు చేశారు.

ఫిట్‌మెంట్ ఫార్ములా అమలులో జాప్యం తగదు

ఉద్యోగ సంఘం జేఏసీ చైర్మన్ పి.అశోక్‌బాబు

విజయవాడ (సెంట్రల్) : సీసీఈ ఫిట్‌మెంట్ ఫార్ములా అమలు చేయాలన్న అధ్యాపకుల డిమాండ్ న్యాయసమ్మతమైనదని, దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా తనవంతు కృషి చేస్తానని ఉద్యోగ సంఘం జెఏసీ చైర్మన్ పి.అశోక్‌బాబు అన్నారు. 2010-13 సంవత్సరంలో డిగ్రీ అధ్యాపకులుగా పదోన్నతి పొందినవారికి ప్రభుత్వం తక్షణమే సీసీఈ ఫిట్‌మెంట్ ఫార్ములా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో గురువారం విజయవాడ గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో మహాధర్నా జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కరరావు మాట్లాడుతూ 7 సంవత్సరాలుగా ఫిట్‌మెంట్ ఫార్ములా అమలు చేయకపోవడం వల్ల అధ్యాపకులు ఆందోళనకు లోనయ్యారన్నారు. 2015 నుంచి తెలంగాణా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, ఆంధ్రాలో కూడా అమలు చేయాలంటూ అనేక పర్యాయాలు ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫిట్‌మెంట్ ఫార్ములా అమలు పరచాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులనాయుడు, ఎ.ఎస్.రామకృష్ణ, వి.బాలసుబ్రమణ్యం, కత్తి నరసింహారెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఇప్పటికే ఈ సమస్యను అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, ఉన్నతాధికారులకు కూడా వివరించామన్నారు. సంఘం ఏవిధమైన పోరాటాలకు పిలుపునిచ్చినా తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.ఆర్. చంద్రశేఖర్, నేతలు రమేష్, సునీల్‌రావు, రవి పాల్గొన్నారు. విద్యార్థి సంఘాలు, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘాలు అధ్యాపకుల ధర్నాకు మద్దతుగా నిలిచాయి.



మాట్లాడుతున్న ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌బాబు

అగ్రిగోల్డ్ బాధితుడి కుటుంబానికి పరామర్శ

తాడేపల్లి టౌన్: తాడేపల్లి పట్టణంలోని అగ్రిగోల్డ్ ఏజెంట్ వేముల రామకృష్ణ (42) బుధవారం అగ్రిగోల్డ్ వ్యవహారమై మానసికంగా మదనపడుతూ గుండెపోటుకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నేత గురువారం రామకృష్ణ ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఏజెంట్లను, బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రామకృష్ణకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు వున్నారని, ఆకుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నియోజకవర్గ నేత రావుల శివారెడ్డి, కంచర్ల కాశయ్య, ముసునూరు సుహాస్, వెంకటయ్య తదితరులు వున్నారు.



అగ్రిగోల్డ్ ఏజెంట్ కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఆన్‌లైన్ సినిమా టికెట్లకు

నోడల్ ఏజన్సీ

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఆన్‌లైన్‌లో సినిమా టికెట్ల విక్రయానికి నోడల్ ఏజన్సీగా ఏపీ రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి కార్పొరేషన్(ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ)ని నియమించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆన్‌లైన్ సినిమా టికెట్లు విక్రయిస్తున్న సంస్థలన్నీ దీని పరిధిలోకి వస్తాయి. కొత్తగా అవసరమైన ఆన్‌లైన్ సినిమా టికెట్ల విధానం ప్రవేశపెట్టేందుకు, సినిమాటోగ్రఫీ చట్టం మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ఒక కమిటీని కూడా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా హోంశాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, ఐటీ కార్యదర్శి, ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ చైర్మన్, తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షుడు తదితరులు ఉంటారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ఏపీ ఆర్సీ ప్రవీణ్ ప్రకాశ్ పిలుపు



చెత్తను తొలగిస్తున్న ఏపీభవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాశ్

ఆంధ్రజ్యోతి, న్యూఢిల్లీ: పచ్చదనం, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిక్షణకు కృషి చేయాలని ఏపీభవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాశ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా న్యూఢిల్లీలోని ఏపీభవన్ కార్యాలయ ప్రాంగణ పరిశుభ్రతకు ఉద్యోగులు నడుంబిగించారు. ఆర్సీ ఆదేశాల మేరకు నర్సింగ్ హాస్టల్ క్వార్టర్స్, పటౌడీ హౌస్ ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అర్జా శ్రీకాంత్, డీసీ సూర్యనారాయణ, ప్రత్యేకాధికారి కె.జయరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రి డిగ్రీ కోర్సులకు కౌన్సెలింగ్ ప్రారంభం

ఆంధ్రజ్యోతి, అమరావతి: లాంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బైపీసీ స్ట్రీమ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గురువారం కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ప్రభుత్వ ఆదేశాలతో వెబ్ కౌన్సెలింగ్ కాకుండా మాన్యువల్‌గా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. 1:4నిష్పత్తిలో అభ్యర్థులను కౌన్సెలింగ్‌కు పిలిచారు. అగ్రికల్చర్ హార్టికల్చర్ కోర్సుల్లో అడ్మిషన్ పొందిన అభ్యర్థులు ఈనెల 29లోపు ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని, లేకపోతే సీటు రద్దు చేస్తామని రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ తెలిపారు. రెండో విడత కౌన్సెలింగ్ తర్వాత తరగతులు ప్రారంభమవుతాయని, ప్రైవేటు కళాశాలల్లో సీట్లకు ప్రత్యేకంగా త్వరలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఫుడ్ టెక్నాలజీ తరగతులు ఈనెల 28నుంచి జరుగుతాయన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఏఎంజీ విద్యార్థులు

చిలకలూరిపేట: కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో ఈనెల 19నుంచి 21వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఏఎంజీ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో భానునాయక్ (ట్రై యాత్లిన్), పవన్ (600 మీ పరుగు), అండర్ 16 బాలుర విభాగంలో రామకృష్ణ (100మీ పరుగు), అశోక్ (400మీ పరుగు), రాజ్‌కుమార్ (200మీ పరుగు), కళ్యాణ్ (డిస్కస్‌త్రో, షాట్‌పుట్), అండర్ 16 బాలికల విభాగంలో పి.జ్యోతి (100మీ పరుగు), లావణ్య (100మీ పరుగు), శ్రేయ (డిస్కస్‌త్రో) పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏఎంజీ పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన అభినందన సభలో ఏఎంజీ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి ఏఎంజీ సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ సీపీవో కృపారావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాహ్య ప్రపంచంలో క్లిక్..క్లిక్..



పెళ్లి.. ప్రతి మనిషి జీవితంలో ఓ మధుర ఘట్టం. ఆ సమయంలో జరిగే ప్రతి సంఘటన చిరకాలం గుర్తుంచుకునేలా చేసేది, నాటి తీపి జ్ఞాపకాలను ఎల్లవేళలా పదిలంగా ఉంచేవి ఫొటోలు, వీడియోలే. శుభకార్యాల్లో అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ రంగం విభిన్నత వైపు అడుగులు వేస్తోంది. సోషల్ మీడియా పుణ్యమా అని ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లు పెరగడంతో ఈ రంగంలో కూడా క్వాలిటీ, క్లారిటీ, విభిన్నతకు ఆస్కారమేర్పడింది. గత కొన్నేళ్లుగా శుభకార్యాల్లో ఔట్‌డోర్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీకి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

ఫంక్షనేదైనా ఫొటో తప్పనిసరి. సోషల్ మీడియా పుణ్యమాని ఫొటోలకు పెరిగిన క్రేజ్ అంతా ఇంతా కాదు. దీంతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లకు అంతేస్థాయిలో డిమాండ్ ఏర్పడింది. ఈ మధ్యకాలంలో ఔట్‌డోర్ ఫొటోగ్రఫీకి మరింత క్రేజ్ పెరిగింది. పెళ్లి, పుట్టినరోజు.. శుభకార్యమేదైనా అందుకు తగ్గట్టుగా విభిన్నమైన ఫొటోలతో ఆకట్టుకునేందుకు అధిక శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు. స్థాయి, క్వాలిటీని బట్టి ఔట్‌డోర్ ఫొటో షూటింగ్‌కు ఖర్చు ఉంటుంది.



కేండిడ్ ఫొటోగ్రఫీ

ఇది ప్రస్తుతం ఫొటోగ్రఫీలో అధికంగా వినిపిస్తున్న పేరు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో అధిక శాతం మంది ఆసక్తి చూపిస్తున్నది కూడా దీని మీదే. రొటీన్‌కు భిన్నంగా ఉండడంతోపాటు ఎక్స్‌క్లూజివ్‌గా ఉంటాయి. నేచురల్‌గా ఉన్న అందాలనే ఫొటోల్లో చూపించడం దీని ప్రత్యేకత. ముఖ్యంగా ఔట్‌డోర్‌లో ఈ ఫొటోగ్రఫీకి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావం ఎక్కువవుతున్న కొద్దీ ఈ ట్రెండ్ మనవైపు కూడా వచ్చింది. సినిమా, సీరియల్ స్టైల్‌లో ఫొటోలు ఉండాలన్న ఏకైక కోరిక చాలా మందిలో పెరగడంతో దీనికి డిమాండ్ పెరుగుతోంది.



రెండు రకాలు

కేండిడ్ ఫొటోగ్రఫీలో వెడ్డింగ్‌కు సంబంధించి రెండు రకాలున్నాయి. అందులో మొదటిది ప్రీ వెడ్డింగ్, రెండోది పోస్ట్ వెడ్డింగ్‌గా చెప్పాలి. పెళ్లికి వెళ్లే ముందు వధూవరులిద్దరినీ బయటకు తీసుకెళ్లి విభిన్నమైన స్టైల్స్‌లో ఫొటోలు తీస్తారు. ఇందుకోసం అందమైన లొకేషన్‌లను ఎంచుకుంటారు. ఈ సమయంలో తీసిన ఫొటోలన్నీ పెళ్లి రోజు డిస్‌ప్లే చేస్తారు. పెళ్లి తరువాత తీసే ఫొటోలను పోస్ట్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ అంటారు. పెళ్లి తరువాత వధూవరులిద్దరిలోనూ షైఫీలింగ్స్ పోయి నేచురాలిటీకి ఎక్కువ అవకాశముంటుంది. కేండిడ్ ఫొటోగ్రఫీలో ఫొటోలకే పరిమితం కాకుండా వీడియోగ్రఫీ కూడా ఉంటుంది. వధూవరుల డిఫరెంట్ స్టిల్స్‌లో ఫొటోలు, స్టెప్పులతో కూడిన డ్యాన్స్‌లతో వీడియోగ్రఫీ ఉంటుంది.



అనుకూల ప్రదేశాలు..

కేండిడ్ ఫొటో/వీడియోగ్రఫీకి జిల్లాలో అనుకూలమైన ప్రాంతాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనికి కావాల్సినదల్లా ఆహ్లాదకరమైన, డిఫరెంట్ వాతావరణం. తొట్లకొండ, బీచ్‌రోడ్, రెడ్ హిల్స్, భోగాపురంలోని సన్‌రైజ్ విలేజ్, కైలాసగిరి, ఏపీ టూరిజం గెస్ట్‌హౌస్, రామాద్రి, అరకు వంటి ప్రాంతాలు దీనికి అనుకూలంగా ఉన్నాయి.

టైమింగ్స్‌ను బట్టి స్టిల్స్

కేండిడ్ ఫొటోగ్రఫీలో సమయాన్ని బట్టి కూడా డిఫరెంట్ స్టిల్స్‌కు అవకాశముంటుంది. నేచురల్ వాతావరణంలో ఫొటోలను తీసేటప్పుడు కొన్ని రకాల ఇబ్బందులుంటాయి. కాబట్టి ఎప్పుడైనా ఫొటోలు తీసేందుకు అవకాశముండదు. కొన్ని సమయాల్లో మాత్రమే ఆకర్షించే ఫొటోలను తీసేందుకు అవకాశముంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎర్లీ మార్నింగ్, ఈవినింగ్, అదే సమయంలో నైట్ ఫొటోగ్రఫీ కూడా కొంతమంది చేస్తున్నారు. ఈ ఫొటోగ్రఫీ కోసం ఎక్కువగా ఉదయం 6-10, మధ్యాహ్నం 4-6 మధ్య సమయాన్నే ఎంచుకుంటున్నారు.

కపుల్స్ మానియా


ఔట్‌డోర్ కేండిడ్ ఫొటోగ్రఫీ ఇప్పుడో మానియాగా మారింది. ఇది వెడ్డింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా లవర్స్, ఇతర శుభకార్యాలకు కూడా విస్తరించింది. ఇందులోనే కిడ్స్, పెళ్లి సంబంధాల ప్రొఫైల్ పిక్స్ కోసం, హాఫ్ శారీ ఫంక్షన్స్, పుట్టినరోజు.. ఇలా పలు ఈ వెంట్‌ల్లోకి విస్తరించింది. ఇటువంటి వాటికి ఖర్చు కూడా భారీగానే ఉంటుంది. ఒకసారి బయటకు వెళ్లిన తరువాత వందల స్టిల్స్‌కు అవకాశం ఉంటుంది.



- ఔట్‌డోర్ ఫొటో షూట్‌లకు పెరిగిన ప్రాధాన్యం
- కేండిడ్ ఫొటోగ్రఫీతో ఫొటోలకు సరికొత్త అందాలు
- ఆసక్తి చూపిస్తున్న నేటితరం యువత..
- ప్రీ, పోస్ట్ వెడ్డింగ్ ఫొటోలతో డిఫరెంట్ కల్చర్
- ఫొటోల్లో అందం, ఆకర్షణే ప్రధానం
- రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్

క్వాలిటీని పెంచేందుకు..

కేండిడ్ ఫొటోగ్రఫీలో ఫొటోల క్వాలిటీ కోసం కొన్ని రకాల పరికరాలను కూడా వినియోగిస్తుంటారు. వాటిలో ప్రధానంగా స్కిమ్మర్. ఇది హార్స్‌గా వచ్చే సూర్య కిరణాలను స్మూత్‌గా చేసి ఫొటో క్వాలిటీని పెంచేలా చేస్తుంది. సూర్యరశ్మి ఒకవైపు అధికంగా ఉండి మరోవైపు డల్‌గా ఉంటే దానిని మేనేజ్ చేసేందుకు రిఫ్లెక్టర్‌ను వినియోగిస్తారు. ఇది ఒకవైపుకే పరిమితమైన లైటింగ్‌ను రెండో వైపునకు కూడా అదేస్థాయిలో వెళ్లేలా చేస్తుంది. అదే విధంగా కోలరైజ్డ్ ఫిల్టర్స్, సర్క్యులర్ వంటివి కూడా వినియోగిస్తారు. కేండిడ్‌లో రాత్రి సమయంలో ఫొటోలు తీస్తుంటారు. ఇందుకోసం వైర్‌లెస్ హెచ్ఎస్ఎస్ స్పీడ్‌లైట్స్‌ను, డీసీ ల్యాంప్‌లను వినియోగిస్తున్నారు.





వెడ్డింగ్ ఇన్విటేషన్స్‌కూ ప్రత్యేకం

వెడ్డింగ్ ఇన్విటేషన్స్‌కు కూడా ప్రత్యేకంగా వీడియోను ప్రస్తుతం షూట్ చేస్తున్నారు. దానినే సోషల్ మీడియా ద్వారా తమ బంధువులకు, ఇతరులకు తెలియజేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌తో వధూవరులిద్దరి డిఫరెంట్ స్టిల్స్‌తో, పెళ్లికి సంబంధించి వివరాలు, ప్రత్యేకమైన సాంగ్‌తో వెడ్డింగ్ ఇన్విటేషన్‌ను వీడియో రూపంలో రూపొందించి బంధువులకు, ఇతరులకు పంపిస్తున్నారు. ఇది కూడా ప్రీ వెడ్డింగ్ ప్రక్రియలో భాగంగా జరుగుతోంది. ఈ మధ్యకాలంలో దీనికి అధిక శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు.

క్వాలిటీ ఫస్ట్

ఈ ఫొటోగ్రఫీ భారీ ఖర్చుతో కూడుకున్నది కాబట్టి అందుకు అనుగుణంగానే క్వాలిటీ ఉండేందుకు అధునాతన టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందుకోసం డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తుంటారు. క్వాలిటీ కలిగిన అధునాతన కెమెరాలను ఇందుకోసం వినియోగిస్తున్నారు.

సేంద్రీయ సాగే లాభం



మొక్కల విశేషాలను నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

- అంతర్జాతీయ విపణిలో నాణ్యతపై అవగాహన
- ఆర్గానిక్ ఫార్మింగ్ పాలసీ తీసుకురావాలి
- రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో వక్తల ఉద్ఘాటన
- ఉద్యాన ఉత్పత్తులకు మూడో రోజూ తగ్గని ఆకర్షణ
- అపురూప ఫల, పుష్ప జాతుల వీక్షణకు తరలివచ్చిన విద్యార్థిలోకం

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : చేనుకు చేవ, రైతన్నకు గిట్టుబాటు, అందరికీ ఆరోగ్యం లక్ష్యాలు సాకారం కావాలంటే సేంద్రీయ వ్యవసాయ విధానమే శరణ్యమంటూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, ఆదర్శ రైతులు ఉద్బోధించారు. రాష్ట్రస్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ సేంద్రీయ వ్యవసాయం, నర్సరీల పెంపకంపై నిర్వహించిన సదస్సుల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ మొత్తం సాగు విస్తీర్ణంలో సేంద్రీయ వాటా పెరగాలంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహకాలతో కూడిన పథకాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ, సీఐఐ, ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐసిసిఓఏ) సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పో సందర్శకులను కట్టిపడేస్తోంది. కొనుగోలుదారుల్లో ప్రపంచ ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులు పాల్గొనడం విశేషం. నర్సరీలపై నిర్వహించిన కార్యశాలలో ఔషధ మొక్కల పెంపకంలో నర్సరీల పాత్రపై ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ ఆత్రేయ అవగాహన కల్పించారు. సేంద్రీయ సాగులో వాడాల్సిన పదార్థాలపై అగ్రిలైఫ్ ఎం.డి డాక్టర్ వెంకటేష్ దేవనార్, సేంద్రీయ సాగులో ఉత్తమ పనివిధానాలపై డాక్టర్ హెచ్.బాబ్లాడ్, ఆర్గానిక్ ఫుడ్ గొలుసుకట్టు చర్యలపై బెంగళూరుకు చెందిన హెచ్.ఆర్.జయరామ్ ప్రసంగించారు. వేదిక్ ఆర్గానిక్ సర్టిఫికెట్ ఏజెన్సీ అధినేత డాక్టర్ ఎం.ఉష ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై అవగాహన కల్పించారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన టెర్రా ఆర్గానిక్స్, బిగ్ బాస్కెట్, యూనియన్ స్పైసెస్, ప్రతినిధులు తాము కొనే ఉత్పత్తుల నాణ్యత ఎలా ఉండాలో రైతులకు విశదీకరించారు. సాగులో సమాఖ్య తత్వం, లాభాలపై అక్షయకల్ప వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ జి.ఎన్.ఎస్.రెడ్డి అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి, సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్, ఐసిసిఓఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్, ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, ఎక్స్‌పో కో కన్వీనర్ ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటి డైరెక్టర్ పి.హనుమంతరావు, డిడీహెచ్‌లు ధర్మజ, రామమోహన్‌రావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ రాష్ట్ర ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యప్రకాశరావు తదితరులు ఎక్స్‌పోను పర్యవేక్షించారు.

● ప్రకృతికాంత పరవశం

ప్రకృతి కాంత పరవశించేలా రకరకాల జాతులకు చెందిన పుష్పాలు, ఫలాలు, ధాన్యాలు వర్ణ రంజితం కావించాయి. ఆకర్షణీయంగా ముస్తాబైన సేంద్రీయ ఉత్పత్తుల సోయగం చూపరులకు కనువిందు చేసింది. పూలు, ఫలాల పెంపకంపై సహజంగానే ఆసక్తి చూపే విజయవాడవాసులకు దేశంలోనే పేరెన్నికగన్న నర్సరీలే తమ చెంత ప్రదర్శన ఏర్పాటు చేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

ఇంటి ఆలంకరణకు వాడే ఎడీనియం, జెర్మేనియం, లక్కీ ప్లాంట్, డాలర్ ప్లాంట్ తదితరాలు ఎక్స్‌పోలో కొలువు దీరడంతో వాటిని పెంచే విధానాలను ఆసక్తిగా తెలుసుకుని కుండీలు తీసుకెళ్లారు. పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి వృక్ష శాస్త్ర విశ్వరూపాన్ని చూసి అచ్చెరువొందారు. విభిన్న రంగుల్లో పూసిన పూలను చిగురింపచేయడానికి అంటుకట్టించే విధానాలను నిపుణులు వారికి విశదీకరించారు. పర్యావరణాన్ని కాలుష్యం బారి నుంచి కాపాడే చిట్టి మొక్కల గట్టి మేలును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు విచ్చేసిన రైతులు, శాస్త్రవేత్తలు, నిపుణులు ఆంధ్రజ్యోతితో తమ అనుభవాలు పంచుకున్నారు. వారేమన్నారంటే...



ఎక్స్‌పోను తిలకించేందుకు బారులు తీరిన వివిధ పాఠశాలల విద్యార్థులు

పాలేకర్, బయోడైనమిక్స్ పద్ధతుల్లో ప్రకృతి సాగు



ప్రకృతి విధానాలతోనే వ్యవసాయం చేస్తాను. సుభాష్ పాలేకర్ పద్ధతి, బయోడైనమిక్స్ పద్ధతి రెండూ కలిపి నాదైన ప్రత్యేకశైలి సర్వ రక్షణ విధానాలు సృష్టించాను. సేంద్రీయ ఉత్పత్తులకు మెట్రోనగరాల్లో మంచి డిమాండ్ ఉంది. 40 రకాల పండ్లు, తొమ్మిది రకాల ధాన్యాలు పండిస్తా. మాది గుంటూరు జిల్లా తెనాలి. కర్నాటకలోని హోసూరు తాలూకాలో సెటిలయ్యాను. అక్కడే 35 ఎకరాల్లో సాగు చేపట్టాను.

డి.వి.శేఖర్, ఆర్గానిక్ రైతు, హోసూరు, కర్నాటక.

విశ్వవిపణిలో మన ఉత్పత్తులకు డిమాండ్



కర్నూలు జిల్లాలో 400 ఎకరాలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ చేయించి నాలుగేళ్లుగా రైతులకు మెరుగైన లాభాలు అందిస్తున్నా. తమిళనాడులోని కాంచీపురం, తిరువణ్ణామలై ప్రాంతాల్లో 1223 ఎకరాలను ఆర్గానిక్ పద్ధతిలోకి మార్చి సర్టిఫై చేయించాం. ప్రస్తుతం అంతర్జాతీయంగా మన దేశంలో తయారయ్యే ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి మార్కెట్ ఉంది. మా అమ్మ పద్మజతో కలసి నిర్వహిస్తున్నా.

ఎం.లిఖితభాను, వ్యవస్థాపకురాలు, టెర్రాగ్రీన్స్

సేంద్రీయ బాట పట్టిన తర్వాతే లాభాలు



నాకు 16 ఎకరాల పొలం ఉంది. సాధారణ పద్ధతులతో సాగు చేపడితే నష్టాలు వచ్చాయి. ఆరేళ్లుగా సేంద్రీయ సాగు విధానాలు పాటిస్తున్నాను. ధాన్యం కుప్పల మీద నా ఉత్పత్తులు కొనడానికి వస్తుంటారు. వరి, కంది, మినప, పెసర, అలసంద, వంటి ధాన్యాలు పండిస్తున్నా, నన్ను చూసి నాతో పాటు మరో 17 మంది సేంద్రీయ పద్ధతిలోకి మారారు. అందరం కలిసి ఎక్స్‌పోకు వచ్చాం.

బాచిన రామారావు, ఆర్గానిక్ ఫార్మర్, కె.అన్నసముద్రం, ప్రకాశం జిల్లా

నాలుగేళ్లలో రెట్టింపు ఉత్పాదకత సాధ్యమే



సేంద్రీయ ఉత్పత్తులు మన దేశంలో ప్రస్తుతం రూ.4వేల కోట్లు ఉన్నాయి. వచ్చే నాలుగేళ్లలో అవి ఖచ్చితంగా రూ.8వేల కోట్లకు చేరుతాయి. పదేళ్ల క్రితం కేవలం రూ.75 కోట్లు మాత్రమే ఉత్పత్తి ఉండేది. సేంద్రీయ వ్యవసాయదారులు మనదేశంలోనే ఎక్కువగా ఉన్నారు. ప్రపంచ వాటాలో మన ఉత్పత్తుల వాటా కేవలం ఒక శాతం మాత్రమే. ఇండియాలో కేవలం ఆరు లక్షల హెక్టార్లలోనే సేంద్రీయ సాగు చేపట్టారు. పరిశోధనలు జరగాల్సి ఉంది.

మనోజ్‌కుమార్ మీనన్, ఈడీ, ఐసీసీఓఏ

పూర్వీకుల బాటలోకి వెళ్లే ప్రయత్నమే



మన పూర్వీకుల వ్యవసాయ విధానానికి మళ్లీ వెళ్లే ప్రయత్నమే ఇదంతా. నేల ఆరోగ్యంపైనే నీరు, ఆహారాల నాణ్యత ఆధారపడి ఉంటుంది. మన దేశంలో సేంద్రీయ పద్ధతుల్లో పంటలు పండించిన వారికి సరైన రిటైల్ మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం సమస్యగా తయారైంది.

డాక్టర్ ఎం.ఉమాదేవి, శాస్త్రవేత్త, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

ఆన్‌లైన్లో అమ్ముకునే వెసులుబాటు



ఏపీలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే మామిడి, బొప్పాయి, జామ, వేరుశెనగ, శెనగలు, అటవీ ఉత్పత్తులు, వరి, ఆముదం పంటలకు ప్రపంచ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. నాణ్యత పరమైన ధ్రువీకరణ ఉంటే రైతులే సంఘాలుగా ఏర్పడి ఆన్‌లైన్‌లో తమ ఉత్పత్తులను అమ్ముకునే వీలవుతుంది.

బి. పురుషోత్తమ్, ఆర్గానిక్ సర్టిఫికేషన్ నిపుణుడు

శిక్షణ, సాంకేతిక సహకారాలతో అద్భుతాలు



వచ్చే ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే క్రమంలో ఎక్స్‌పో నిర్వహిస్తున్నాం. తొలి ప్రయత్నమే విజయవంతమైంది. మన రాష్ట్రంలో ప్రస్తుతం 7750 ఎకరాల్లో సేంద్రీయ సాగు అమల్లో ఉంది. రాష్ట్రంలో 106 నర్సరీలున్నాయి. ఉద్యాన శాఖ అధీనంలో 20 ఉండగా, ప్రైవేటు వ్యక్తుల అధీనంలో 86 ఉన్నాయి. ఎలాంటి సాంకేతిక తోడ్పాటు లేకుండా చేసిన ఉత్పత్తులకే అంతర్జాతీయంగా డిమాండ్ ఉంటే అన్ని రకాల మౌలిక సదుపాయాలతో సేంద్రీయ సాగు చేపడితే రాష్ట్ర వ్యవసాయ రంగ ముఖచిత్రమే మారిపోతుంది. శిక్షణ, సాంకేతిక హంగు తోడైతే మన రైతులు అద్భుతాలు చేస్తారు.

పి.హనుమంతరావు, డిప్యూటీ డైరెక్టర్, ఉద్యానవనశాఖ

ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం హర్షణీయం

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: సామాజిక సేవలో ప్రవాస ఆంధ్రులు భాగస్వామ్యం కావడం హర్షణీయమని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం కొనియాడారు. జీ కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన చింతా భాస్కర్ ఎన్నారై అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.మూడు లక్షల చెక్‌ను కలెక్టర్‌కు అందజేశారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కోసం ఉత్తర అమెరికా ప్రతినిధి కోమటి జయరామ్ నేతృత్వంలో ప్రవాసాంధ్రుల బృందం గురువారం కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వెయ్యి అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణాలకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.7 లక్షలు వ్యయం అవుతుందని, ఐదు 5లక్షలు ఉపాధి హామీ కింద మంజూరు చేస్తుండగా, మిగిలిన రెండు లక్షలను దాతల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. కోమటి జయరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎన్నారైలు గారపాటి ప్రసాద్, గొల్లనపల్లి ప్రసాద్ మురళీ, ప్రదీప్, డ్వామా అధికారులు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు బి.రాజగోపాల్, కె.కృష్ణకుమారి పాల్గొన్నారు.

డిజిటల్ భూ సర్వే ప్రక్రియవేగవంతం చేయాలి

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న డిజిటల్ భూ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. సబ్‌కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ సర్వే ప్రక్రియలో భాగంగా మార్పులను సంబంధిత రిజిస్ట్రార్‌లో నమోదు చేయాలన్నారు. మీ కోసం, మీ సేవ కార్యక్రమాల్లో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలని తెలిపారు.

పర్యాటక కేంద్రంగా గొల్లపూడిలోని రాళ్ల కుంటచెరువు

కలెక్టర్ లక్ష్మీకాంతం



రాళ్లకుంట చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

గొల్లపూడి : విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలోని రాళ్లకుంట చెరువు ప్రాంతాన్ని పార్కుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. గురువారం కలెక్టర్ గొల్లపూడిలోని రాళ్లకుంట ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానితో పాటు జాతీయ రహదారి దగ్గరలో వున్న రాళ్లకుంట సుమారు 6.5 ఎకరాల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పార్కు చుట్టు గ్రీనరీతో పాటు, బెంచీలు, వాకింగ్ ట్రాక్‌కు అవసరమైన రోడ్లు, లైటింగ్‌కు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి డిజైన్ మోడల్‌ను తయారు చేయాలని, సీఆర్‌డీఏ ఆమోదం అనంతరం పనులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.హరీష్, రూరల్ తహసీల్దార్ మదన్‌మోహన్, వీఆర్వోలు చందు, వినోద్‌లు పాల్గొన్నారు.

గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

విజయవాడ: గ్రూప్ మెయిన్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం గురువారం పరిశీలించారు. బిషప్ అజరయ్య జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను తనిఖీ చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి ఆటంకం లేకుండా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. నగరంలోని నాలుగు కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి రోజు పరీక్షకు 902 మంది సభ్యులు హాజరుతో 66.37 శాతం నమోదు అయినట్లు చెప్పారు. ఇద్దరు లైజన్ అధికారులు నలుగురు అసిస్టెంట్ లైజన్ అధికారులను నియమించి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరిశీలనలో ఆర్డీవో ఎస్.హరీష్, అర్బన్ తహసీల్దార్ ఆర్.శివరావు ఉన్నారు.



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

కబడ్డీ జట్ల ఎంపికలు 24న

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన జిల్లా జూనియర్ బాలికల, బాలుర కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా సంఘ కార్యదర్శి వై.శ్రీకాంత్ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న ఈ ఎంపికల్లో ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొనవచ్చని, బాలుర విభాగంలో పాల్గొనేవారు 1998 తరువాత పుట్టిన వారై, 70 కేజీల బరువు ఉండాలని, బాలికలు 65 కేజీలు వుండాలని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డ్‌తో హాజరుకావాలని, ఎంపికైన క్రీడాకారులకు నెలరోజులు శిక్షణ వుంటుందని, అనంతరం తుది జట్టు ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఎంపికైన జట్టు సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు కర్నూలు జిల్లా పాణ్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ టోర్నమెంట్‌లో పాల్గొంటాయని, వివరాలకు 90602 34567లో సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్ర టేబుల్ టెన్నిస్‌లో నగర క్రీడాకారులకు పతకాలు

లబ్బీపేటస్పోర్ట్స్: గుంటూరులో ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగిన 4వ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన పలువురు క్రీడాకారులు పతకాలు సాధించారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో అక్షత్ చాంపియన్ షిప్ కైవసం చేసుకొని జూనియర్ బాలుర విభాగంలో కాంస్య పతకం సాధించాడు. మిని క్యాడెట్ బాలుర విభాగంలో యశ్వంత్ రజతం, బాలికల విభాగంలో కె.యామిని కాంస్య పతకం దక్కించుకున్నారు. విజేతలను రాష్ట్ర టీటీ సంఘం కార్యదర్శి ఎస్.ఎం.సుల్తాన్, ఉపాధ్యక్షులు విశ్వనాథ్, జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, కె.బలరామ్‌లు అభినందించారు.

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి పెద్దపీట : వెంకట రమణ

లబ్బీపేటస్పోర్ట్స్: నవ్యాంధ్రప్రదేశ్‌లో క్రీడా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వెంకటరమణ అన్నారు. దండమూడి రాజగోపాల్‌చారి ఇండోర్ స్టేడియంలో గురువారం ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ బ్యాడ్మింటన్, టీటీ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ ఉద్యోగులను క్రీడల్లో ప్రొత్సహించడం అభినందనీయం అని ఉద్యోగ నిర్వహణలో నిరంతరం ఒత్తిడితో ఉండే వారికి ఇటువంటి క్రీడా పోటీలు మానసికోల్లాసానికి, చక్కని ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ రీజనల్ మేనేజర్ కెవిపివి.నర్సింహం మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులు వున్న సంస్థ ఎల్ఐసీ అని, ఆ సంస్థలో పనిచేస్తున్న తామంతా ఇందుకు గర్విస్తున్నామన్నారు. అనంతరం టీటీ, బ్యాడ్మింటన్‌పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ మచిలీపట్నం డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ డిఆర్‌కె ఆర్‌ఎం.శివరాం తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన సెపక్ తక్రా జట్లతో అసోసియేషన్ సభ్యులు

సెపక్‌తక్రా బాలబాలికల జట్ల ఎంపిక

లబ్బీపేటస్పోర్ట్స్: నగరంలో ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న సెపక్‌తక్రా సౌత్ జోన్ నేషనల్స్ చాంపియన్ షిప్‌లో పాల్గొననున్న రాష్ట్ర బాలుర, బాలికల జట్ల ఎంపికలు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం జరిగాయి. ఈ ఎంపికలలో అత్యంత ప్రతిభగల బాలుర, బాలికల జట్లను ఎంపిక చేశారు. బాలుర జట్టులో 18 మంది, బాలికల జట్టులో 18 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని శాప్ పర్యవేక్షకులుగా డీఎస్‌డీవో డి.శ్రీనివాస్ హాజరుకాగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సిహెచ్.దుర్గామోహన్, పశ్చిమ గోదావరి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇ.శ్రీనివాసు, ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ►......................
2. YABB ►......................
3. TOAC ►......................
4. CHIR ►......................
5. ICNH ►......................

జంతర్‌మంతర్

1. ర్దయంని ►......................
2. భఅయం ►......................
3. దులుస్త ►......................
4. రోపక్షం ►......................
5. యికిరా ►......................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.

- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి




రంగులు వేయండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN జంతర్‌మంతర్ : 1. నిర్దయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి చెప్పగలరా? : విజేత

విస్తరణలో కొత్త మలుపు

● బందరురోడ్డులో భవనాల తొలగింపుపై హైకోర్టు స్టే ● ఇప్పటికే తొలగింపు పరిసమాప్తం
● చట్ట ప్రకారమే తొలగించామంటున్న అధికారులు ● స్టే ఆర్డర్ చూశాక ప్రభుత్వానికి నివేదిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, విజయవాడ)

మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిని కానూరు వరకు నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నారు. జాతీయ రహదారుల సంస్థ ఇందుకు అవసరమైన భూమిని ప్రతిపాదించగా.. రెవెన్యూ యంత్రాంగం 49 వేల స్క్వేర్ కిలోమీటర్లు సేకరించింది. చదరపు మీటరుకు రూ.41 వేల చొప్పున పరిహారం చెల్లించింది. భూ సేకరణ కోసం 230 మందికి అవార్డును ప్రకటించింది. ఇందులో 190 మంది రూ.109 కోట్ల పరిహారాన్ని తీసుకున్నారు. అవార్డు అయిన తర్వాత బాధితులు తమ పాన్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్‌లను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. పోరంకి గ్రామపరిధిలో ఉన్న 71 మంది బాధితులు తమ అక్కౌంట్, పాన్ నెంబర్లను ఇవ్వలేదు. దీంతో వారికి ఇవ్వవలసిన పరిహారాన్ని జమ చేయలేదు. ఆ డబ్బులు ఎన్‌హెచ్ అక్కౌంట్‌లోనే ఉన్నాయి. కోర్టుకు వెళ్ళిన ఈ బాధితులు పరిహారాన్ని పెంచి ఇవ్వాలని సంవత్సర కాలంగా డిమాండ్ చేస్తున్నారు. కానూరు ప్రాంతానికి చెల్లించిన పరిహారాన్ని తమకు కూడా చెల్లించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కసారి అవార్డు ఇచ్చిన తర్వాత... పరిహారాన్ని పెంపుదల చేయటానికి అధికారం లేదు. స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ బాధితులను సీఎం చంద్రబాబు దగ్గరకు తీసుకు వెళ్ళి మాట్లాడించారు. ఇది జాతీయ రహదారుల సంస్థకు సంబంధించిన రోడ్డు కనుక భూ సేకరణ పరిహారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని చేసేదేమీ లేదని ముఖ్యమంత్రి బాధితులకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేశారు. దేశవ్యాప్తంగా భూ సేకరణలకు జాతీయ రహదారుల సంస్థ ఒకే విధానాన్ని అమలుచేస్తున్నదని సీఎం వివరించారు. దీనిపై బాధితులు సంతృప్తి చెందలేదు. అధికారులను మరో 20 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. మచిలీపట్నం నుంచి పోరంకి వరకు విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పోరంకి గ్రామ బాధితుల వైఖరితో అక్కడి నుంచి కానూరు వరకు పనులు సాగటం లేదు. పనులు ఆగిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. మరో 20 రోజులు సమయం అడిగిన బాధితులు కోర్టుకు వెళుతున్నట్టు తెలుసుకున్న అధికారులు వరస సెలవులు రావడంతో నాలుగు రోజుల క్రితం రాత్రికి రాత్రి నిర్మాణాల తొలగింపుచేపట్టారు. విస్తరణకు అవరోధంగా ఉన్న ఇళ్లనే ముందుగా తొలగించారు. ఈ విషయాన్ని బాధితులు హైకోర్టుకు తెలియచేయటంతో గురువారం కోర్టు స్టే మంజూరు చేసింది. అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.


స్టే ఆర్డర్ మాకు ఇంకా రాలేదు..
హరీష్, సబ్ కలెక్టర్, విజయవాడ

ఆరేడు నెలలుగా పోరంకి గ్రామ పరిధిలోని కొందరు యజమానులు అధిక రేటు చెల్లించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ఇవ్వటం సాధ్యం కాదని చెప్పినా వారు వినలేదు. సెక్షన్ 3 ప్రకారం గతంలో వారందరికీ నోటీసులు జారీ చేశాం. నోటీసులు జారీ చేశాక వారి నుంచి బలవంతంగానైనా భూమిని సేకరించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. కూల్చివేతలు చేపట్టడానికి మూడు వారాల ముందు బాధితులతో సమావేశం ఏర్పాటు చేస్తే 30 మంది హాజరయ్యారు. వారి ముందు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పాను. కోర్టు అవార్డునైనా క్యాన్సిల్ చేయాలి. లేదా అదనపు జాయింట్ కలెక్టర్ దగ్గర ఆర్బిట్రేషన్‌కు వెళ్ళవచ్చు. దేశ వ్యాప్తంగా ఎక్కడా ఇప్పటి వరకు కోర్టులు అవార్డును రద్దు చేసిన సందర్భాలు లేవు. స్టే ఆర్డర్ మాకు ఇంకా రాలేదు. వచ్చిన తర్వాత దానిపై ప్రభుత్వానికి నివేదిక పంపుతాం.

గృహాల కూల్చివేత ఆపండి
ఎన్‌హెచ్ అధికారులకు హైకోర్టు ఆదేశం

(హైదరాబాద్, ఆంధ్రజ్యోతి)

పోరంకి - మచిలీపట్నం మధ్య జాతీయ రహదారి విస్తరణకు సేకరించిన భూముల నుంచి నిర్వాసితులను ఖాళీ చేయించవద్దని, వారి గృహాల కూల్చివేత నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇక్కడ భూ సేకరణకు సంబంధించిన అన్ని రికార్డులను కోర్టు పరిశీలనకు ఇవ్వాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ. రామలింగేశ్వర రావు గురువారం ఆదేశాలు జారీచేశారు. పోరంకి - మచిలీపట్నం మధ్య జాతీయ రహదారి - 65 విస్తరణకు ఎన్‌హెచ్‌ఏఐ 2009లో నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే నిర్వాసితులకు ఇంతవరకు ఎలాంటి పరిహారం చెల్లించలేదు. రహదారి విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోతున్న బాధితుడు కె.రమేష్ మరో 71 మంది హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపు న్యాయవాది బి.రచనారెడ్డి వాదించారు. ఎన్‌హెచ్‌ఏఐ యాక్టు-1956 ప్రకారం భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేసి ఇక్కడ భూములు సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. భూసేకరణ నోటిఫికేషన్‌పై కేవియట్ దాఖలు చేసిన అధికారులు వరుస సెలవులను దృష్టిలో పెట్టుకుని ఇళ్లనుకూల్చివేస్తూ రోడ్డువిస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. నిర్వాసితులకు ఇంతవరకు పరిహారం చెల్లించలేదన్నారు. విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు విస్తరణ కోసం సేకరించిన భూముల్లో కూల్చివేతలు ఆపాలని ఆదేశించింది.



మాట్లాడుతున్న సీపీ గౌతం సవాంగ్

నేరరహిత నగరంగా బెజవాడకు కృషి: సీపీ

గుణదల: విజయవాడ నగరాన్ని నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ తెలిపారు. మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు, విద్య విలువలు అనే అంశాలపై వాసవ్య మహిళా మండలిలో గురువారం నిర్వహించిన సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ సమానత్వం కోసం ప్రతి పోలీస్‌స్టేషన్లోనూ మహిళా మిత్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, మహిళాసంఘాలు, ఎన్‌జీవోలు ప్రతి ఒక్కరూ ఇదొక ఉద్యమంలా ముందుకు తీసుకెళితేనే విజయం సాధించగల్గుతామని చెప్పారు. మహిళామిత్ర, వృద్ధ మిత్ర, బాలమిత్రల ద్వారా పలు కార్యక్రమాలు అమలు పర్చడంతోపాటు మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు, విద్య విలువలు అనే అంశాలపై కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్, మహిళా మిత్రమండలి సభ్యులు చెన్నుపాటి విద్య, డాక్టర్ కీర్తి, డీసీపీ క్రాంతి రాణా టాటా, వాసవ్య మహిళా మండలి, విన్నర్ వీల్‌క్లబ్, ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ప్రతినిధులు, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరళకు డాక్టరేట్ ప్రదానం



విజయవాడ, ఆంధ్రజ్యోతి: సిద్ధార్థ మహిళా కళాశాల అధ్యాపకురాలు కమ తం సరళకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'పెద్దిభొట్ల సుబ్బరామయ్య నవలలు సమగ్ర పరిశీలన' పై పరిశోధన చేసినందుకు అవార్డు లభించింది. ఆంధ్రా లయోలా కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారు.

గంట వ్యవధిలో...మూడు స్నాచింగ్‌లు

● నగరంలో రెచ్చిపోయిన స్నాచర్లు
● 22 కాసుల బంగారం లాక్కున్న నేరగాళ్లు
● నిందితుల ఫొటోలు విడుదల

గుణదల: పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం స్నాచర్లు విరుచుకుపడ్డారు. గంట వ్యవధిలో ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు వేర్వేరు కాలనీల్లో చైన్ స్నాచింగ్‌లు జరగడంతో జనం ఉలిక్కి పడ్డారు. ఈ దొంగతనాలకు పాల్పడింది ఒకే ముఠా అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పట్టపగలే మూడు ప్రదేశాల్లో స్నాచింగ్‌లు జరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

పటమట మారుతీ కో -ఆపరేటివ్ కాలనీలో ఉంటున్న జాన్సిబాయ్(80) టిఫిన్ సెంటర్‌నుంచి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆగంతకులు ఆమె మెడలోని ఐదు కాసుల బంగారు నానుతాడును తెంపుకుని పరారయ్యారు. ఆమె అరిచినా ప్రయోజనం లేకపోయింది. శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలో ఉంటున్న ఎన్.సుమతి(60) ఇంటికి దగ్గరల్లో పువ్వులు కోస్తుండగా వెనుకనుంచి వచ్చిన ఆగంతకులు ఆమె మెడలోని నానుతాడును తెంపుకుని పరారయ్యారు. రామచంద్రానగర్లో ఉంటున్న పి.పద్మజ ఇంటికి దగ్గర్లోని ఆంజనేయస్వామి గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆగంతకులు ఆమె మెడలోని తొమ్మిది కాసుల బంగారు నానుతాడు లాక్కొని పరారయ్యారు. బాధితులు పటమట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పటమట ఇన్‌చార్జ్ సీఐ దామోదర్ తెలిపారు. గంట వ్యవధిలోనే మూడు ప్రదేశాల్లో చైన్‌స్నాచింగ్‌లు జరగడంతో అప్రమత్తమయిన పటమట పోలీసులు చైన్‌స్నాచర్లను గుర్తించేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే ఆయా ప్రాంతాల్లోని సీసీ కెమెరాల పుటేజిలను పరిశీలించగా పల్సర్‌బైక్‌పై వచ్చిన ఇరువురు యువకుల ఫొటోలు లభ్యమయ్యాయి. మూడు నేరాలు ఇరువురే చేశారని ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన పోలీసులు వారి చిత్రాలను సీసీ కెమెరా పుటేజి ఆధారంగా బహిర్గతం చేశారు. ఎవరికైనా ఈ చిత్రాల్లోని వ్యక్తులు తారసపడితే తక్షణమే సమాచారం అందించాలని పటమట ఇన్‌చార్జ్ సీఐ దామోదర్ కోరారు. నిందితుల సమాచారం ఇచ్చిన వారికి రూ.15వేల బహుమతిని పోలీసులు ప్రకటించారు.


సీసీ కెమెరా ఫుటేజీ ద్వారా పోలీసులు గుర్తించిన నిందితులు

డీల్ కుదరలేదో ...అంతే సంగతులు

●ముడుపులపైనే కాంట్రాక్టు టెండర్ పనులు ●ఇదీ విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో దుస్థితి

రైల్వేస్టేషన్: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో జరుగుతున్న కాంట్రాక్టు టెండర్ పనులు.... కాంట్రాక్టర్‌లు అధికారులకు ఇచ్చే ముడుపులపైనే ఆధారపడి ఉంటున్నాయి. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ తప్పనిసరిగా సంబంధిత అధికారి, సెక్షన్ ఇంజనీర్‌ను ప్రసన్నం చేసుకుని ముడుపుల డీల్ కుదుర్చుకోవాలి. డీల్ కుదరలేదో... ఇక ఆ కాంట్రాక్టర్ పని అంతే సంగతులు. ఒక్క బిల్లు కూడా తీసుకోలేడు. చాలా మంది అధికారులూ, సెక్షన్ ఇంజనీర్‌లు, కాంట్రాక్టర్‌లను ముడుపుల విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విశాఖపట్నానికి చెందిన మోడరన్ రిఫ్రిజరేషన్ కంపెనీ గత ఏడాది రైల్వే కార్యాలయాలలో ఉన్న ఏసీ మెయిన్‌టెనెన్స్ కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది. అయితే ఈ పనికి సంబంధించిన రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌కు కాంట్రాక్టర్‌కు మధ్య ముడుపుల డీల్ కుదరక పోవడంతో ఏడాది పని చేసినా బిల్లులు రాని పరిస్థితి. చివరికి ఆరు నెలలు బిల్లులు ఇచ్చాడు. మిగతా ఆరు నెలలకు అసలు బిల్లులే ఇవ్వకపోవడంతో చివరికి కాంట్రాక్టర్ పని చేయించలేకపోయాడు. పనులు చేయించడం లేదు కాబట్టి నీ కాంట్రాక్టర్‌ను రద్దు చేస్తున్నామని అతనికి టెర్మినేషన్ లెటర్ ఇచ్చారు. రైల్వేలో జరుగుతున్న ఇటువంటి పనులకు నేనొక ఉదాహరణ వంటి వాడినని ఒక కాంట్రాక్టర్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. తనకు జరిగిన ఈ అన్యాయాన్ని డీఆర్‌ఎం ధనుంజయ్ దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ విషయంలో డీఆర్‌ఎం ఎలాంటి చర్యలు చేపడతారో చూడాలి. కాంట్రాక్టు పనులను ఎప్పటికప్పుడు పరిశీలించే విజిలెన్స్ కూడా పెద్దగా దృష్టి సారించటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 38-00, వంకాయ (గులాబీ) 25-00,వంకాయ(గుండ్రం) 22-00, బెండకాయలు16-00, పచ్చిమిర్చి-సన్నం 18-00, కాకరకాయలు 12-00, బీర నాటు 12-00, క్యాబేజీ 18-00, క్యారెట్ 56-00, దొండకాయలు 16-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 21-00, గోరుచిక్కుళ్ళు 18-00, దోస 12-00, సొరపెద్ద/చిన్న 6-00/5-00, పొట్ల 10-00 /8-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 36-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 46-00, కీరదోస 18-00, ఫ్రెంచ్ బీన్స్ 56-00, ఆ కాకర-100, పెండలం- 20, నిమ్మకాయలు డజను 14-00/12-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 9-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. The second life insurer in India to go public soonis?
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

		7) a	12) a	17) c	22) a
		8) a	13) c	18) a	23) a
1) e	4) c	9) e	14) b	19) b	24) d
2) b	5) d	10) a	15) d	20) c	25) a
3) b	6) e	11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 20**

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
   ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
   సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
   సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
   సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
   సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
   ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
   సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
   ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
   సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
   ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
   సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
   ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
   సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
   ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టోగ్రఫి
   సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
   ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
   ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
   ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
   సి) డోలనా సిద్ధాంతం
   డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
   ఎ) జార్జ్ అబ్జెలియోటర్
   బి) అలెన్‌శాండెజ్
   సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
   ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
   సి) చాంబర్లీన్ & మౌల్టాన్
   డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
   ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
   సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



   ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
   సి) దుమ్ముధూళి కణాలను
   డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
   ఎ) హైడ్రా బి) క్లెస్టర్
   సి) అంద్రోమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
   ఎ) సూర్యుడు బి) సిరియాస్
   సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
   ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
   సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
   ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
   సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
   ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
   సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
   ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
   ఎ) చైనా బి) గ్రీక్
   సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
   ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
   సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
   ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
   సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
   ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
   సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెస్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
   ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
   సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
   సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
   ఎ) హీలియం బి) నైట్రోజన్
   సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
   ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
   సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
   ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
   ఎ) 250 కాంతి సంవత్సరాలు
   బి) 250 మిలియన్ సంవత్సరాలు
   సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
   ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
   సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
   ఎ) ఫ్రోటోస్ఫియర్ బి) కరోనా
   సి) క్రోమోస్ఫియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
   ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
   సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
   ఎ) 147 మిలియన్ కి.మీ.
   బి) 149.5 మిలియన్ కి.మీ.
   సి) 152 మిలియన్ కి.మీ.
   డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
   ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
   సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
   ఎ) క్రోమోస్ఫియర్ బి) సూర్యాంకాలు
   సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
   ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
   ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
   సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
   ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
   సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్‌ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్‌ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్‌ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

అంతా పారదర్శకం..

● సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు 72 గంటల్లోగా అప్‌లోడ్ చేయాలి ● సత్వరమే మేలు జరిగేలా ప్రణాళిక

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, కాపు వర్గాల పేదలకు రుణాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం పక్కా విధానాలను అమలు చేస్తోంది. గంటల్లోనే యూనిట్ల మంజూరుకు ఆమోదం తెలియచేయడంతో పాటు, లబ్ధిదారునికి మంజూరైన యూనిట్‌ను గ్రౌండింగ్ చేసేంత వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటోంది. ఆన్‌లైన్ బెనిఫిషరీ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేస్తూ ఆన్‌లైన్ ద్వారానే లావాదేవీలు నిర్వహించడానికి సంబంధిత కార్పొరేషన్లకు ఉత్తర్వులు జారీ చేసింది.

తాజాగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను 72 గంటల లోపే అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీ సమావేశం పూర్తయిన 72 గంటల తరువాత ఒబీఎంఎంఎస్ పోర్టల్ మూసివేయబడుతుందని జీవో 72 ద్వారా స్పష్టం చేసింది.

ఆర్థిక సహాయ పథకాలకు కామన్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయడానికి సాంఘిక సంక్షేమశాఖ ఇటీవలే విధివిధానాలను జారీ చేసింది. లబ్ధిదారులకు సత్వరమే మేలు జరిగేలా, లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ పోర్టల్‌కు అనుసంధానం చేయడంలో వివిధ సంస్థలు పాటించాల్సిన విధి విధానాలపై ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

యూనిట్లకు జియో ట్యాగింగ్

బ్యాంకులు ఆమోదం తెలిపి లబ్ధిదారునికి రుణం మంజూరు చేస్తాయి. రుణం పొందిన లబ్ధిదారుడు సంబంబంధిత యూనిట్‌కు జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్ ప్రకారం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఎంపీడీవో, బ్యాంకు అధికారుల బృందం యూనిట్‌ను పరిశీలించి సర్టిపై చేయాల్సి ఉంటుంది.

యూనిట్‌కు సంబంధించి ఫొటోలు

లబ్ధిదారునికి మంజూరైన యూనిట్‌కు సబ్సిడీ మంజూరు చేసిన తరువాత బ్యాంక్ మేనేజర్ యూనిట్‌ను గ్రౌండ్ చేయిస్తారు. ఇదే సమయంలో సంబంధిత కార్పొరేషన్(ఎస్సీ, బీసీ వంటివి) అధికారి, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్ తదితరులకు తెలియచేయాల్సి ఉంటుంది. ఆ తరువాత అధికారులు పరిశీలించిన తరువాత యూనిట్ గ్రౌండింగ్ చేసిన ఫొటోలు, వినియోగ పత్రం అన్నిటిని కలిపి బ్యాంక్ మేనేజర్ ఆన్‌లైన్ బెనిఫిషరీ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఒబీఎంఎంఎస్)కు లాగిన్ అయి అప్‌లోడు చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా చేయకపోతే యూనిట్ గ్రౌండ్ కాలేదని ఒబీఎంఎంఎస్‌లో తెలుస్తుంది.

యూనిట్ల గ్రౌండింగ్..

రుణం తీసుకున్న లబ్ధిదారుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా సంబందిత కార్పొరేషన్ సబ్సిడీ విడుదల చేస్తుంది. కార్పొరేషన్ విడుదల చేసిన సబ్సిడీ, 40 శాతం బ్యాంక్ రుణంతో బ్యాకెన్డ్ సబ్సిడీ విధానంలో యూనిట్‌ను గ్రౌండ్ చేయాల్సి ఉంటుంది. యూనిట్‌ను స్థాపించిన తేదీ నుంచి లబ్ధిదారునికి రెండేళ్ల వరకు సబ్సిడీని టర్మ్ డిపాజిట్ చేస్తారు. రెండేళ్ల తరువాత యూనిట్‌ను బ్యాంక్ మేనేజర్ పరిశీలిస్తారు. యూనిట్ యధాతదంగా కొనసాగుతున్నట్లు బ్యాంక్ మేనేజర్ సంతృప్తి చెందితే లబ్ధిదారుడికి కార్పొరేషన్ మంజూరు చేసిన సబ్సిడీని లబ్ధిదారుడి రుణ ఖాతాలోకి జమ చేస్తారు.

బ్యాంకు రుణం చెల్లించే విధానం..

యూనిట్ కాస్ట్ రూ.50 వేలు లోపు మాత్రమే అయితే 35 వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. రూ. 50 వేలకు పైగా ఉంటే 60 వాయిదాలలో చెల్లించాలి. అయినా సబ్సిడీ మొత్తం లబ్ధిదారుని పేరున టర్మ్‌డిపాజిట్ కిందే ఉంటుంది. రెండేళ్ల తరువాత యూనిట్ సక్రమంగా ఉన్నట్లు బ్యాంక్ మేనేజర్ సంతృప్తి చెందాల్సి ఉంటుంది. టర్మ్ డిపాజిట్‌పై వడ్డీని బ్యాంక్ వారు చెల్లించనవసరం లేదు. అలాగే బ్యాంకులు లబ్ధిదారుడి నుంచి రుణం మొత్తాన్ని వసూలు చేసే సందర్భంలో కూడా వడ్డీ చెల్లించక్కర్లేదు.

సబ్సిడీ ఇలా..

ఎస్సీ, ఎస్టీలకు ఆమోదం పొందిన ఒక్కో యూనిట్‌కు లక్షకు మించకుండా, 60 శాతం మేర సబ్సిడీ విడుదల చేస్తారు. బీసీ, మైనార్టీ, కాపులకు 50 శాతం సబ్సిడీ విడుదల చేస్తారు. నేరుగా ఆన్‌లైన్‌లో లబ్ధిదారుని ఖాతాకు సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తారు.

రెండు ఖాతాలు తెరవాలి..

బ్యాంకు మేనేజర్ రుణం ఇవ్వడానికి అంగీకరిస్తే లబ్ధిదారుడు లోన్ అకౌంట్, నాన్ ఆపరేటివ్ సేవింగ్స్ అకౌంట్లను తెరవాల్సి ఉంటుంది. ఈ వివరాలను బ్యాంక్ మేనేజర్, ఎంపీడీవో లేదా మునిసిపల్ కమిషనర్‌లు ఎవరికి అనుసంధానం చేయాలో వారికి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత లబ్ధిదారుని వివరాలను సంబంధిత సంక్షేమ కార్పొరేషన్‌కు హార్డ్ కాపీలతో సహా పంపిస్తారు. దీంతో కలెక్టర్ లేదా కమిటీకి అధ్యక్షత వహించిన ఉన్నతాధికారి ఆమోదం తీసుకుని రుణం మంజూరుకు చర్యలు తీసుకుంటారు.

నెలకు కనీసం రూ.10 వేల ఆదాయం

ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చేలా రుణాలు మంజూరు చేసి, యూనిట్లను నెలకొల్పేందుకు సహకరిస్తారు. ఇందులో లావాదేవీలన్నీ ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తుండడంతో దళారుల ప్రమేయం ఉండదని అధికారులు చెబుతున్నారు. రుణానికి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి యూనిట్ గ్రౌండింగ్ వరకు లబ్ధిదారుని పాత్ర చాలా ముఖ్యమైనది.

ఎవరు అర్హులు?

21 నుంచి 50 ఏళ్ల మధ్య ఉన్న వ్యక్తులకు మాత్రమే నిబంధనలు అనుసరించి రుణాలు మంజారు చేస్తారు. తెల్లరేషన్ కార్డు, చదవడం, రాయడం తెలిసి ఉండాలి. రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, శాశ్వత నివాసం ప్రధానం. మీ సేవా కేంద్రంలో ఒబీఎంఎంఎస్ ఏపీఒబీఎంఎంఎస్.సీజీ జీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మండల కమిటీలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, ఒక జడ్పీటీసీ సభ్యుడు, ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు, ముగ్గురు సర్పంచ్‌లు, ముగ్గురు సామాజిక సేవకులు ఉంటారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపులకు చెందిన వారిలో ఐదేళ్లుగా ఎటువంటి రుణం పొందనట్లయితే ఏపీ ఒబీఎంఎంఎస్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకోవచ్చు.

మేము సైతం..

● అంగన్‌వాడీ భవనాలకు రూ.60 లక్షలు
● స్వయం సహాయక సంఘాల వితరణ



సంఘ సభ్యులను అభినందిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పటమట: మేము సైతం అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు అడుగులు కలిపాం.. అంటూ స్వయం సహాయక సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఉన్న 6 లక్షల మంది స్వయం సహాయక సంఘ సభ్యులలో ఒక్కొక్క సభ్యుడు రూ.10 చొప్పున రూ.60 లక్షల విరాళాన్ని అంగన్ వాడీ కేంద్ర భవన నిర్మాణాలకు అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు కదిలారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డి.చంద్రశేఖర్ రాజు ఆధ్వర్యంలో అంగీకార పత్రాన్ని అందచేయడంతో కలెక్టర్ వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇటీవల గొల్లపూడిలో జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక్కొక్కరు రూ.10 చొప్పున విరాళం అందించి అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి సహకారం అందిస్తామని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు అందించనున్న రూ.60 లక్షల విరాళాన్ని అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు ఖర్చు చేస్తామన్నారు. దాతల సహకారంతో స్వీకారం కార్యక్రమం ద్వారా వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించామన్నారు. రూ.60 లక్షల విరాళాన్ని అందిస్తున్న స్వయం సహాయక సభ్యులను ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.హరీష్, ఐసీడీఎస్‌పీడీ కె.కృష్ణకుమారి, గనుల శాఖ ఏడీ సుబ్రమణేశ్వరరావు పాల్గొన్నారు.

గుట్కా వ్యాపారి కిషోర్ జిల్లా బహిష్కరణ



కిషోర్‌ను జిల్లా నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న జేసీ చంద్రుడు



గుట్కా హోల్‌సేల్ వ్యాపారి జెల్లి కిషోర్

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

నిషేధిత గుట్కా వ్యాపారం చేస్తున్న జెల్లి కిషోర్‌ను జిల్లా నుంచి బహిష్కరిస్తూ జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు గురువారం ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన జిల్లా ఆహార సలహా కమిటీ సమావేశంలో ఈ మేరకు జేసీ ప్రకటన చేశారు. మచిలీపట్నంకు చెందిన వ్యాపారి జెల్లి కిషోర్‌పై విజిలెన్సు అధికారులు పలుమార్లు చేసిన దాడుల్లో లక్షలాది రూపాయల విలువ గల నిషేధిత గుట్కా, ఖైనీ, పాన్‌పరాగ్ తదితర ప్యాకెట్లు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకున్న అధికారులు కిషోర్‌పై కేసులు నమోదు చేస్తూ వచ్చారు. అయినప్పటికీ మార్పు రాకపోవడంతో కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాలు మేరకు నిషేధ ఆజ్ఞలు అమలు చేశారు. ఆరు నెలల పాటు జిల్లా బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గుట్కా అమ్మకాలు నిర్వహించే వారికి కిషోర్‌కు విధించిన శిక్ష గుణపాఠం కావాలని జేసీ చంద్రుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, జేసీ-2 మార్కండేయులు పాల్గొన్నారు.

పుష్కలంగా.. రుణాలు

● డ్వాక్రా మహిళలకు జోరుగా పంపిణీ
● రెండేళ్లుగా లక్ష్యానికి మించి మంజూరు
● రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

లింకేజీ రుణాల పంపిణీలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మూడేళ్ల నుంచి జిల్లాలో జోరుగా రుణ పంపిణీ జరుగుతోంది. గడచిన రెండేళ్లలో లక్ష్యానికి మించి రుణ పంపిణీ జరగ్గా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోను జిల్లా ముందంజలో ఉంది. ఫలితంగా కృష్ణాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. అయితే రుణాలు పుష్కలంగా అందుతున్న ఆ మేర వస్తు ఉత్పత్తి కానరాక పోవడం గమనార్హం. మహిళలను ఆ దిశగా చైతన్య పర్చాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. చాలా బ్యాంకులు డ్వాక్రా మహిళలకు నిలయాలుగా మారిపోయాయి. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే వారు, చెల్లింపులు చేసే వారితో నిత్యం సందడిగా కనిపిస్తున్నాయి. బ్యాంకు లావాదేవీలు నిర్వహించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా సామాన్య మహిళలు ఆర్థిక నిర్వాహణ చేస్తుండటం గమనార్హం. మహిళల్లో వచ్చిన ఈ చైతన్యానికి తగట్టుగానే ప్రభుత్వం వ్యవహరిస్తోంది. డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తోడ్పాటునందిస్తోంది. జిల్లాలో 58 వేల స్వయం సహాయక సంఘాలుండగా, సంఘాలలో ఆరు లక్షలకు పైగా సభ్యులుగా ఉన్నారు. వీటిలో సక్రమంగా పనిచేస్తున్న గ్రూపులకు లింకేజీ రుణ పంపిణీ పుష్కలంగా జరుగుతోంది.

లక్ష్యానికి మించి పంపిణీ...

బ్యాంకు రుణాలు జిల్లాలో లక్ష్యానికి మించి జరుగుతున్నాయి. రెండేళ్ల నుంచి జిల్లా ముందంజలో ఉంది. 2015-16లో జిల్లా స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణ లక్ష్యం రూ.705 కోట్లు కాగా రూ.1206 కోట్లు పంపిణీ జరిగింది. 2016-17లో రూ.1036 కోట్లకు గాను రూ.1339 కోట్లు పంపిణీ చేశారు. ఈ ఏడాది లక్ష్యం రూ.950 కోట్లు కాగా ఇప్పటికి రూ.210 కోట్ల వరకు పంపిణీ జరిగింది. రుణాల పంపిణీలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం ఇటీవల ప్రకటించారు. లింకేజి రుణ పంపిణీలో ముందంజలో ఉన్న జిల్లా స్త్రీ నిధి రుణ పంపిణీలో మాత్రం మూడో స్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.75 కోట్ల స్త్రీ నిధి రుణ పంపిణీ లక్ష్యం కాగా రూ.35 కోట్ల పంపిణీతో మూడో స్థానం దక్కింది. 89 వేల మందికి స్త్రీ నిధి రుణ పంపిణీ చేశారు. గ్రూపులోని పది మంది సభ్యులు సమ్మతిస్తేనే స్త్రీ నిధి రుణ పంపిణీకి ఆస్కారం ఉంటుంది. దీంతో ఆ రుణ పంపిణీ వెనుకంజలో కనిపిస్తోంది. అదే లింకేజి రుణాలైతే ఆయా గ్రూపుల పనితీరును బట్టి రుణాల మంజూరు చేస్తారు. గ్రూపుల సీనియారిటీ, పొదుపు, రికార్డుల నిర్వాహణ, రుణ చెల్లింపుల తీరును పరిగణలోకి తీసుకుని లింకేజీ రుణాలు మంజూరు ఉంటుంది. ఈ రుణాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయంటే జిల్లాలో స్వయం సహాయక సంఘాల పనితీరు మెరుగ్గానే ఉన్నట్లు లెక్క.

ఫలితం అంతంతమాత్రమే..

డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున బ్యాంకుల నుంచి రుణాలు పంపిణీ చేస్తున్నప్పటికీ లక్ష్య సాధనలో ఫలితాలు కానరావడం లేదు. ఏడాదికి దాదాపు రూ.1500 కోట్ల రుణాలు పంపిణీ జరుగుతోంది. అందుకు తగ్గ వస్తు ఉత్పత్తి జరగడం లేదు. ఈ రుణాలతో మహిళలు చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి వస్తు ఉత్పత్తికి దోహదపడితే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలా కాకుండా లింకేజీ రుణాలతో కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, పాడి పంటలకు పరిమితం కావడంతో ఆయా కుటుంబాలు ఆర్థిక పురోగతి సాధించలేక పోతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మహిళలకు ఇచ్చే లింకేజీ రుణాలకు బ్యాంకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న తరహాలో మంచి మంచి యూనిట్లు స్థాపించుకుంటే వస్తు ఉత్పత్తి జరుగుతుంది. జిల్లాలో అనేక గ్రూపులు ఇప్పటికి పదిసార్లు లింకేజి రుణాలు పొందిన గ్రూపులున్నాయి. కానీ వస్తు ఉత్పత్తిపై దృష్టి సారించిన గ్రూపులు నామమాత్రం కావడం గమనార్హం. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడంతో పాటు చెల్లింపులు సక్రమంగానే జరుగుతున్నాయి. జిల్లాలో రికవరి 97 శాతంగా ఉండడం ఇందుకు నిదర్శనం.

ఈ ఏడాదీ లక్ష్యాన్ని అధిగమిస్తాం

ఈ ఏడాది కూడా లింకేజీ రుణాల లక్ష్యాన్ని అధిగమిస్తాం. ఈ ఏడాది రుణ లక్ష్యం రూ.950 కోట్లు కాగా ఇప్పటికి రూ.210 కోట్ల పంపిణీ జరిగింది. జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. పింఛన్ల పంపిణీలోను జిల్లా ముందంజలోనే ఉంది. జిల్లాలో 3.56 లక్షల మందికి సామాజిక పింఛన్లు పంపిణీ జరుగుతుండగా 99 శాతం మేర పూర్తి చేసి రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో నిలిచాం. పింఛన్ల పంపిణీలో అక్కడక్కడా ఎదురవుతున్న సమస్యలను అధిగమిస్తాం. అదే విధంగా స్వయం సహాయక సంఘాలు వస్తు ఉత్పత్తి సాధించేలా అవగాహన కల్పిస్తాం.

- చంద్రశేఖరరాజు, పీడీ, డీఆర్‌డీఏ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.


మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబరు23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.


తులారాశి: (సెప్టెంబరు24-అక్టోబరు23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.


వృశ్చికరాశి: (అక్టోబరు24-నవంబరు22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబరు23-డిసెంబరు21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.


మకరరాశి(డిసెంబరు22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	ఆన్‌బెలి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	రౌడీఇన్‌స్పెక్టర్
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	దండుపాళ్యం-2
కపర్ది	ఫిదా
నవరంగ్	ఆన్‌బెలి
నీలిమ	జయ జానకి నాయక
రాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి
రామ్‌గోపాల్	ఆనందోబ్రహ్మ
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	ఆనందోబ్రహ్మ
స్వర్ణప్యాలెస్	ప్రతిక్షణం
శకుంతల	నిన్నుకోరి
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	ఆనందోబ్రహ్మ
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వర్లప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	దర్శకుడు
యువరాజ్	ఆనందోబ్రహ్మ, జయజానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్ - ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనే మంత్రి, జయ జానకి నాయక	
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ప్రతిక్షణం

పటమట

దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	లై
వినాయక్	జయ జానకి నాయక
విజయలక్ష్మి (కానూరు)	లై

పోరంకి

బాలాజీ సినీవిల్లా	ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఆనందోబ్రహ్మ
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజునేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, లై, ఆన్‌బెలి

మీరజ్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్ బెల్, జయ జానకి నాయక

వైస్క్రీన్స్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

పీవీఆర్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

క్యాపిటల్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా, టాయ్‌లెట్, డన్‌కిర్క్, విక్టరీ హౌస్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	86, 93, 103	ఫారం ధర	80
చికెన్ విత్ స్కిన్	166	రిటైల్ ధర	94
చికెన్ స్కిన్‌లెస్	176	చికెన్ విత్ స్కిన్	132
		చికెన్ స్కిన్‌లెస్	155

నెక్ కోడిగుడ్డ ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,01,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.28,000
వెండి (కిలో)	రూ.40,500
వెండి (10 గ్రా)	రూ.405

మూల కణాల చికిత్సతో కొత్త జీవితం

లబ్బీపేట: మూల కణాల చికిత్స విధానంలో వచ్చిన విప్లవాత్మక మార్పులతో అనేక రుగ్మతలు తొలగించి కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చని ప్రముఖ ఎముకల చికిత్స నిపుణుడు డాక్టర్ ఎం.జె.నాయుడు అన్నారు. సూర్యారావుపేటలోని ఎం.జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెన్నుపూస గాయం, మోకాలి మార్పిడి, మెదడు, నరాల వ్యాధి, ఆటిజం, సెరిబ్రల్ ప్లాసి, మస్కులర్ డిస్ట్రోఫి, మానసిక క్షీణత వంటి వాటిలో దీర్ఘకాలంగా బాధపడే వారికి ఈ మూల కణాల థెరపి కొత్త జీవితాన్ని అందిస్తుందన్నారు. గన్నవరానికి చెందిన డి.కామరాజు (24) వెన్నుపూస గాయంతో రెండు కాళ్లు చచ్చుబడి నడవలేని స్థితిలో తమ హాస్పటల్‌లో చేరగా స్టెమ్ సెల్ థెరపి ద్వారా నయం చేసినట్లు తెలిపారు. చికిత్స అనంతరం ఆయన పూర్తిగా కోలుకొని నడవగలుగుతున్నాడని వివరించారు.



సిటీ డైరీ

గానం
విషయం: హరికథాగానం
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: సీతారామ కల్యాణమండపం, సత్యనారాయణపురం

సెమినార్
విషయం: ఫ్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెమినార్
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: హోటల్ మురళీ ఫార్చ్యూన్
విషయం: స్పెక్టాక్యులర్ డిమానిస్ట్రేషన్ ఇన్ ఫిజిక్స్
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: సిద్ధార్థ మహిళా కళాశాల

ధర్నా
విషయం: పుష్కరాల్లో దేవాలయాలు పడగొట్టినందుకు నిరసనగా హిందూ ధర్మ పరిరక్షణ సంస్థ ధర్నా
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: ధర్నాచౌక్

సమావేశం
విషయం: అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం
సమయం: ఉదయం 10.30 గంటలకు
వేదిక: సీపీఐ కార్యాలయం ఐన్‌స్టాక్టర్ రోడ్డు, రాణిగారితోట

లలేదీక్షలు
విషయం: ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రిలే దీక్షలు
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: ధర్నా చౌక్

జయంతి
విషయం: మహాకవి జంధ్యాల కరుణశ్రీ జయంతి
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: సంగీత కళాశాల, దుర్గాపురం

యోగా చాంపియన్‌షిప్ పోటీలు రేపు

పటమట: జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం యోగా చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి.వి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది సంవత్సరాలు దాటిన వారు అర్హులన్నారు. పోటీల్లో దాదాపు 300 మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. పటమట హైస్కూల్ రోడ్డులోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరుగనున్నట్లు పేర్కొన్నారు. విజేతలను సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు తిరుపతిలో జరగనున్న 42వ రాష్ట్ర యోగా స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

ఫిలిం చాంబర్ జాయింట్ సెక్రటరీగా 'మిక్కిలినేని'

గాంధీనగర్: ఫిలిం చాంబర్ జాయింట్ సెక్రటరీగా మిక్కిలినేని సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఫిలిం చాంబర్ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అలంకార్ ప్రసాద్ సుధాకర్‌ను అభినందించారు. ఫిలిం డిస్ట్రిబ్యూటర్‌లు ముత్యాల రమేష్, బేకరీ ప్రసాద్, ఎన్.సర్వేశ్వరరావు, జిత్ర (జిరి) లక్ష్మణరావు, భగవాన్, శ్రీశైల బాబు అభినందనలు తెలిపారు.

నిమ్రాలో మెగా జాబ్‌మేళా 23న

ఇబ్రహీంపట్నం: నిమ్రా విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ నెల 23వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరుగుతుందన్నారు. సుమారు 35 కంపెనీలు ప్రాంగణ ఎంపికలో పాల్గొని 1500 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. బీటెక్, బీ ఫార్మసీ, డిప్లొమో, ఐటీఐ, డిగ్రీ, ఇంటర్, పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైల్వే అధికారుల తనిఖీల్లో 377 కేసుల నమోదు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రైల్వే డివిజన్ కమర్షియల్ అధికారులు గురువారం నిర్వహించిన దాడుల్లో 377 మందిపై కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ.1,07,125 జరిమానా వసూలు చేశారు. 39 మంది టికెట్ చెకింగ్ అధికారులు గన్నవరం, ఉప్పలూరు క్రాసింగ్ గేట్ వద్ద విశాఖపట్నం లోకమాన్య తిలక్, నాగర్‌సోల్ - నరసాపురం, విజయవాడ - భీమవరం పాసింజర్, మచిలీపట్నం - విజయవాడ - మచిలీపట్నం డెమో, జన్మభూమి, ఈస్ట్‌కోస్ట్ రైళ్లలో తనిఖీలు చేశారు. టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిపై 132 కేసులు నమోదు చేసి రూ.39,600 జరిమానా వసూలు చేశారు. టికెట్ ఒక చోటకు తీసుకుని మరోచోటకు వెళ్తున్న 114 కేసులు నమోదు చేసి, రూ.57,025 జరిమానా వసూలు చేయగా, రైల్వేకు డబ్బులు చెల్లించకుండా లగేజీ తరలిస్తున్న 91 మంది నుంచి రూ.10,500 జరిమానా వసూలు చేశారు.

ప్రత్యేక నంబర్లకు రూ.11.24 లక్షల ఆదాయం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

సాధారణ ప్రత్యేక నంబర్ల కేటాయింపు ద్వారా రవాణా శాఖ గురువారం రూ.11,24,866 ఆదాయాన్ని సాధించింది. మొత్తం ఎనిమిది నంబర్లకు పోటీ ఏర్పడటంతో భారీ ఆదాయం వచ్చింది. ఏపీ 16 డీఆర్ 1234 నంబర్ భారీ ధర పలికింది. ఈ నంబర్‌కు ఎక్కువ మంది పోటీ పడటంతో రవాణా శాఖ అధికారులు వేలం నిర్వహించారు. దీనిలో ధూళిపాళ్ల శ్రీకాంత్ రూ.3,80,000 కోట్ చేశారు. ఈ నంబర్ కోసం ఆయన పోటీ పడటంతో రికార్డు స్థాయి ఆదాయం లభించింది.

పున్నమి ఘాట్‌లో త్వరలో వాటర్ స్పోర్ట్స్ అకాడమీలు

లబ్బీపేట స్పోర్ట్స్: సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం పున్నమి ఘాట్‌లో త్వరలో వాటర్ స్పోర్ట్స్ అకాడమీలు ప్రారంభిస్తున్నట్లు డీఎస్‌డీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్రీడాంశంలో కైయాకింగ్, రోయింగ్, కెనోయింగ్ వాటర్ స్పోర్ట్స్ అకాడమీలు ప్రారంభిస్తామన్నారు. ఆసక్తి గల వారు పున్నమి ఘాట్‌లో పోలీస్ టీమ్ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని కోరారు. వివరాలకు 98488 52336 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలి

ఏఐజీడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుబాబు



ధర్నా చేస్తున్న గ్రామీణ ఉద్యోగులు, సంఘం నాయకులు

వన్‌టౌన్: గ్రామీణ తపాల ఉద్యోగులకు ఎనిమిది గంటల పని విధానం అమలుతో పాటుగా పెన్షన్ సదుపాయం కల్పించాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.రఘుబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం (ఏపీజీడీఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె గురువారం రెండో రోజుకు చేరింది. సమ్మెలో పాల్గొన్న విజయవాడ డివిజనల్ గ్రామీణ తపాల ఉద్యోగులు గురువారం పాతబస్తీ కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో వున్న ప్రధాన తపాలా కార్యాలయం గేటు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు, వేతనాల కోసం వేసిన కమలేష్ చంద్ర కమిటి గత ఏడాది నవంబర్ 24న రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఆ కమిటి రిపోర్టులో చిన్నచిన్న సవరణలు చేసి అమలు చేయడానికి గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం సైతం అంగీకారం తెలిపినా నేటికి కమిటీ రిపోర్టులను మాత్రం అమలు చేయడం లేదన్నారు. కమిటీ సిఫార్సులను సంఘం కోరిన విధంగా మార్పులు చేసి అమలు చేయని పక్షంలో సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సంఘం డివిజనల్ కార్యదర్శి బెవర వెంకటేశ్వరావు, రాష్ట్ర మాజీ కార్యదర్శి కె.రాధాకృష్ణ, పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

ఏపీఎమ్మార్పీఎస్ విమర్శ

గాంధీనగర్: దళితులను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు మాదిగ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో పేరుపోగు మాట్లాడుతూ ఈ విషయంపై 20నుంచి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బూదాల శ్రీను, సింగం పల్లి శ్రీను, జమ్మళ్లమూడి మార్క్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలను కించపరిచిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఫెడరేషన్ నాయకులు ఆనందరావు, సువర్ణరాజులు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని షెడ్యూల్ ట్రైబ్ అవేర్‌నెస్ డవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (స్టద్వా)రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి ఖండించారు.

ఒళ్లంత... థ్రిల్లింత...

● హిమాలయాల్లో ట్రెక్కింగ్ ఓ జీవితానుభవం
● భారత్‌పాక్ సరిహద్దుల్లో వైహెచ్ఏఐ, ఏపీ ఎన్జీవో సభ్యుల సాహసం
● ట్రెక్కింగ్ పూర్తి చేసుకుని నగరానికి తిరిగివచ్చిన బృందం


హిమాలయాల్లో ట్రెక్కింగ్ నిర్వహిస్తున్న విజయవాడ బృందం

సరిహద్దు పరిరక్షణలో భారత సైనికుల త్యాగాలు తిరుగులేనివని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ శాఖ ఛైర్మన్ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్, యూత్‌హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్ఏఐ) విజయవాడ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 39 మంది సభ్యుల బృందం హిమాలయాల్లో ట్రెక్కింగ్ విజయవంతంగా పూర్తిచేసి గురువారం ఉదయం బెజవాడ చేరుకుంది. హిమాలయాల్లోని సరస్సుల్లో 13 రోజుల పాటు తమ బృందం ట్రెక్కింగ్ నిర్వహించిందన్నారు. ఈ యాత్ర తమకు జీవిత కాలపు అనుభవాన్ని ఇచ్చిందని బృంద సభ్యులు తెలిపారు. ఈ నెల ఐదున విజయవాడలో పయనమైన బృందం సభ్యులు కాశ్మీర్ లోయలోని సోనా మార్గ్‌లోని బేస్‌క్యాంప్‌కు చేరుకుంది. అక్కడ రెండు రోజుల పాటు యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ శిక్షణ తీసుకున్నారు. అత్యంత ఎత్తైన ప్రాంతం (14000 అడుగుల ఎత్తు)లో ట్రెక్కింగ్ నిర్వహించడం విశేషం. విష్ణు సర్, కృష్ణసర్, గడ్‌సర్, సత్సర్, గంగాబల్ తదితర సరస్సులు, పలు గ్లేషియర్స్(నదుల పుట్టక స్థానాల)ను దాటుకుంటూ వెళ్లామని చెప్పారు. ఆరు రోజుల పాటు నిర్వహించిన ట్రెక్కింగ్‌లో సుమారు వంద కిలోమీటర్ల ట్రెక్కింగ్ నిర్వహించారు. రోజుకు 16 కిలోమీటర్ల ట్రెక్ చేసేవారమన్నారు. అత్యంత శీతల వాతావరణం కావడం థ్రిల్లింగ్‌గా ఉండేదని చెప్పారు. హిమాలయ పర్వత సానువులు, లోయలు, సరస్సుల చుట్టూ సాగిన తమ యాత్ర ఒకింత సాహసోపేతమేనని ఎన్జీవో సంఘం పశ్చిమకృష్ణా శాఖ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. నిత్యం ఉద్యోగ ఒత్తిళ్లు, ఇంటి పనులు, కుటుంబ బాధ్యతలతో సతమతమయ్యే ఉద్యోగులకు సాంత్వన చేకూరాలంటే ఇలాంటి యాత్రలు ఏటా ఒకసారైనా చేయాలన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ బోర్డర్‌లో భారత సైనికులు తమ పట్ల చూపిన గౌరవమర్యాదలు మరువలేమని సభ్యులు పేర్కొన్నారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కార్గిల్ యుద్ధ భూమిలోనే నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

● బెజవాడలో పూనమ్ బజ్వా


తెలుగు, తమిళ, మళయాళ వెండి తెరపై మెరిసిన నటి పూనమ్ బజ్వా బెజవాడలో సందడి చేసింది. సిటీ ఆర్బన్‌గా ఉన్న కానూరులో నూతనంగా ఏర్పాటు చేసిన 'గ్రీన్ ట్రెండ్స్' యూని సెక్స్ స్టైల్ సెలూన్‌ను గురువారం ఆమె ప్రారంభించింది.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్

అర్జున వీధిలో పెర్గోలా నిర్మాణాల తొలగింపు


యాగశాల నిర్మాణానికి శంకు స్థాపన చేసిన ప్రదేశం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/వన్‌టౌన్) అర్జున వీధిలో పెర్గోలా నిర్మాణాలకు బ్రేక్ పడింది. పురావస్తుశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి వరకు నిర్మించిన కట్టడాలను ఆనవాళ్ళు లేకుండా తొలగిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న పెర్గోలాకు పురావస్తుశాఖ అధికారులు ససేమిరా అంటుండంతో నిర్మాణాలను కూలగొట్టక తప్పడం లేదని చెబుతున్నారు.. కొద్దిరోజుల క్రితం దుర్గామల్లేశ్వర దేవస్థానం అర్జున వీధిలో అక్కన్నమాదన్న గుహలకు ఎదురుగా పెర్గోలా నిర్మాణాన్ని చేపట్టింది. దీనిపై పురావస్తుశాఖకు సమాచారం అందడంతో తమ పర్యవేక్షణలో పరిరక్షిత నిర్మాణాలకు ఎదురుగా ఎటువంటి నిర్మాణాలు చేయరాదని, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ స్టేట్ సూపరింటెండెంట్ అప్పట్లో దేవస్థానానికి నోటీసులు జారీ చేశారు. దీనితో పనులు నిలిచిపోయాయి. సెప్టెంబరు నెలలో దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా పెర్గోలా నిర్మాణాన్ని ఇటీవల పునః ప్రారంభించారు. దీనిపై మరల పురావస్తుశాఖ కన్నెర్ర చేసింది. దీంతో దేవస్థానం అధికారులు పనులను నిలిపివేశారు. కట్టిన నిర్మాణాలను తొలగించారు.


అర్జున వీధిలో పెర్గోలా నిర్మాణాలను తొలగిస్తున్న పనివారు



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం

కడియపులంక నెంబర్ వన్

● సేంద్రియంలో 'చింతలపల్లి' ● ఉద్యానవన ఎక్స్‌పో 2017 విజేతల వెల్లడి ● ఎక్స్‌పోను తిలకించిన సీఎం

విజయవాడ అర్బన్ : నర్సరీలకు ఐకాన్‌గా ఉన్న కడియం అదే గుర్తింపును మరోసారి సొంతం చేసుకుంది. సేంద్రియ సేద్యంలో విశాఖ జిల్లా చింతలపల్లి స్థానాన్ని పదిలం చేసుకుంది. విజయవాడలోని సేంద్రియ, ఉద్యానవన ఎక్స్‌పో 2017లో విజేతలను గురువారం ప్రకటించారు. ఉద్యానవన విభాగంలో తూర్పుగోదావరి జిల్లా కడియపులంకకు చెందిన సత్యనారాయణ నర్సరీ, ద్వితీయ బహుమతి రాజ్‌కుమార్ నర్సరీ (తూర్పుగోదావరి, పొట్టిలంక), తృతీయ బహుమతిని సత్యదేవ నర్సరీ (కడియపులంక) కైవసం చేసుకున్నాయి. సేంద్రియ వ్యసాయంలో విశాఖ జిల్లా చింతలపల్లి మండలానికి చెందిన ఐ.రాజేష్ ప్రథమ బహుమతిని, గుంటూరు జిల్లా కుంచనపల్లికి చెందిన ఆరుమళ్ల సామిరెడ్డి సాధించగా, మూడో బహుమతి విశాఖ జిల్లా


సీఎంకు మొక్కలను అందజేస్తున్న రైతులు

పాడేరుకు చెందిన కె.కృష్ణమనాయుడు కైవసం చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు... విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎక్స్‌పో బ్రోచర్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, మేయర్ కోనేరు శ్రీధర్, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పంచుమర్తి అనురాధ సీఐఐ వైస్‌ఛైర్మన్ జేఎస్‌ఆర్కే ప్రసాద్, ఉద్యానవన శాఖ ఉపసంచాలకుడు డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు గులాబీ స్వీటు

ప్రదర్శనలో పాల్గొన్న రైతులు సీఎంకు గులాబీలతో తయారు చేసిన స్వీటును రుచి చూపించారు. సేంద్రియ ఉత్పత్తులు, గులాబీ పూలతో రైతులు దీన్ని తయారు చేశారు. సీఎం దీన్ని రుచి చూసి రైతులను అభినందించారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

గొల్లనపల్లి(గన్నవరం) గొల్లనపల్లిలో గురువారం మధ్యాహ్నం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మీ ఇంటి మీ భూమి గ్రామ సభను నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత పాల్గొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. రైతులు అందజేసిన అర్జీలను స్వీకరించారు. సర్పంచ్ మెండె జయ కాంతమ్మ, వీఆర్వో మురళీ, కోటగిరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

రూరల్ మండల ఆహార సలహా సంఘం ఏర్పాటు

విజయవాడ రూరల్ : జాతీయ ప్రజా పంపిణీ పథకం అమలు తీరును పర్యవేక్షించేందుకు విజయవాడ రూరల్ మండల స్థాయి ఆహార సలహా సంఘం ఏర్పాటైంది. విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)ఎస్.హరీష్ చైర్మన్‌గా, విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ వి.మదన్‌మోహనరావు కో చైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమావేశం ఈ నెల 18న విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మదన్ మోహనరావు తెలిపారు.

ఎన్టీఆర్ గృహం ప్రారంభం

హనుమాన్‌జంక్షన్: మండల కేంద్రమైన బాపులపాడులోని ఇందిరా నగర్‌లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా నిర్మించిన ఇంటిని గురువారం ఉదయం మండల టీడీపీ అధ్యక్షుడు వీరమాచినేని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఇందిరానగర్‌కు చెందిన కుప్పిలి ఈశ్వరమ్మ నిర్మించుకున్న ఇంటిని సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలబడి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. గన్నవరం ఎమ్మెల్యే వంశీ వ్యక్తిగత శ్రద్ధతీసుకుని ఎందరో ఆపన్నులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చుతున్నారన్నారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కుప్పిలి ఈశ్వరమ్మకు స్రవంతి చారిటబుల్‌ట్రస్ట్ ద్వారా రూ.ఐదువేలు ఆర్థికసాయాన్ని సత్యప్రసాద్ అందించారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బేతాళ శరత్‌బాబు

మంత్రి ఆదినారాయణరెడ్డి పదవి తొలగించాలి

హనుమాన్‌జంక్షన్: దళితులపై అనుచితవ్యాఖ్యలు చేసిన మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తక్షణం తొలగించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం హనుమాన్‌జంక్షన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవం రోజున ఎస్సీ,ఎస్టీలు శుభ్రంగా ఉండరని, చదువుకోరని, భూములు లేవని అపహాస్యం చేస్తూ చేసిన వ్యాఖ్యలు మొత్తం దళితవర్గాలపై తీవ్రప్రభావం చూపిస్తోందన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడే నైతికహక్కు ఆదినారాయణ రెడ్డికి లేదని, అగ్రకుల అహంకారంతో మాట్లాడిన ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పండు నాగార్జున, తోకల నాగరాజు, బి.భాగ్యరాజు, సతీష్, చొటపల్లి సుధీర్, సువర్ణరాజు, వేలేరు నాని తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగ పరుచుకోండి

పునాదిపాడు (కంకిపాడు): రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పునాదిపాడు సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు అన్నారు. పునాదిపాడు, గొల్లగూడెం గ్రామాల మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ పునాదిపాడులో గురువారం జరిగింది. తహసీల్దార్ ఎల్లారావు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మద్దాలి సాయిబాబు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాసరనేని కరుణ, కార్యదర్శి మైథిలి, వీఆర్వో శ్రీను, జూనియర్ అసిస్టెంట్ మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం

ఈడుపుగల్లు (కంకిపాడు): గత కొన్నేళ్లుగా విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న చెంచు కాలనీ వాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సర్పంచ్, దాతలు ముందుకు రావడం హర్షణీయమని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. ఈడుపుగలు చెంచు కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ మాబు సుభాని విద్యుత్ శాఖ అధికారులతో పలుమార్లు మాట్లాడి సాధించారు.

గొల్లనపల్లి రహదారి ధ్వంసం

- ప్రమాద భరితంగా గుంతలు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు, వాహనదారులు
- ఎమ్మెల్యే వంశీ దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్థులు


ప్రమాదకరంగా గుంతలు


పోలవరం కాలువ వద్ద గుంత

గొల్లనపల్లి(గన్నవరం): మండల పరిధిలోని గొల్లనపల్లిలోని ఆర్అండ్‌బీ రహదారిపై గుంతలు భారీగా ఏర్పడ్డాయి. నిత్యం తిరుగుతున్న క్వారీ లారీలతో రోడ్డు ధ్వంసం అయి గుంతలు పడ్డాయి. ఇవి ప్రమాదాలకు పిలుపుగా మారాయి. రాత్రి వేళల్లో ఈ రూటు తెలియని వారు వస్తే ప్రమాదానికి గురౌతున్నారని స్థానికులు తెలిపారు. స్పీడ్ బ్రేకర్ల వద్ద రోడ్డుకు రెండు వైపుల పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఓవర్ లోడ్‌తో వస్తున్న వాహనాలు అక్కడికి రాగానే ఒక్కసారిగా బ్రేకు వేయడంతో పెద్దగా సౌండ్ రావటంతో స్థానికులు భయభ్రాంతులకు గురౌతున్నామని చెబుతున్నారు. పోలవరం కాలువ దగ్గర మరింత గుంతలు ఏర్పడటంతో తాత్కాలికంగా గ్రావెల్ పోశారు. అయితే వర్షానికి ఎటూదటూ కారిపోయింది. దీంతో ప్రమాదభరితంగా మారింది. గ్రామంలోనే ఐదు చోట్ల ఈ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గ్రామానికి రాగా స్థానికులు ప్రమాదంగా ఉన్న గుంతలపై ఫిర్యాదు చేశారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డును మరమ్మత్తులు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. త్వరలోనే పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కళాకారుల ప్రదర్శన

ఆకట్టుకున్న కళాజాత

హనుమాన్‌జంక్షన్: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం హనుమాన్‌జంక్షన్ ఆర్టీసీ బస్టాండులో విబుచి బ్రదర్ ఆర్గనైజేషన్ వారు మట్టి గణపతిని పూజించాలంటూ కళాజాత ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మట్టిగణపతిని పూజించటం వల్లవచ్చే ప్రయోజనాలను వివరించారు. అలాగే రసాయనిక రంగులతో చేసిన వినాయక విగ్రహాలను పూజించటం వల్ల వచ్చే అనర్థాలను ఈ ప్రదర్శనలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్‌జంక్షన్ ఆర్టీసీ కంట్రోలర్ సింగంపల్లి గంగరాజు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇక అసాంఘిక శక్తుల ఆట కట్టు

అంబాపురంలో సీసీ కెమెరాలు ప్రారంభం నేడు

అంబాపురం (విజయవాడ రూరల్) : గ్రామంలోకి అసాంఘిక శక్తులు వస్తే ఇట్టే పట్టేస్తాం. కొత్త వ్యక్తులు కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించి పోలీసులకు సమాచారం అందిస్తాం. సమస్యాత్మక గ్రామాల జాబితాలో అంబాపురం లేకుండా చేస్తాం అని ఆ గ్రామ సర్పంచ్ తోడేటి విజయ్‌కుమార్ చెప్పారు. రూ. 70 వేల వ్యయంతో గ్రామంలో సుమారు పది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో రూ. 82.70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకుఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ శుక్రవారం ప్రారంభోత్సవం చేయనున్నారు. అందులోనే సీసీ కెమెరాలు కూడా ఉన్నాయి. పంచాయతీ కార్యాలయం నుంచి మానిటరింగ్ చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం భవనం, డ్రయిన్ తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రేమల్లె పల్లెనిద్రలో ఎంపీపీ తుమ్మల కోమలి

హనుమాన్‌జంక్షన్: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని బాపులపాడు ఎంపీపీ తుమ్మల కోమలి అన్నారు. గురువారం సాయంత్రం రేమల్లెలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశానుసారంగా మండలానికి చెందిన వివిధశాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో అమలవుతున్న ప్రజా పంపిణీ, పింఛన్లు, గృహనిర్మాణం, మరుగుదొడ్లు, ఉపాధిహామీ పనులు, పారిశుధ్యం, మొక్కలు నాటే కార్యక్రమం, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులు ప్రజల నుంచి సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని హాస్టల్స్‌ను అధికారులు ఎంపీపీ సందర్శించారు. అనంతరం ఎంపీపీ కోమలి మాట్లాడుతూ ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించటానికి అధికారులు కృషిచేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొమ్మండ్రు శేఖర్‌బాబు, తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, ఎంపీడీవో ఆర్.కేశవరెడ్డి, ప్రత్యేక అధికారిణి శైలజ, పంచాయతీ కార్యదర్శి చాగంటిపాటి ఆంజనేయులు, వీఆర్వో కృపానిధి, ఏపీవో, ఏపీఎమ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అధికారులు పల్లెనిద్ర చేశారు.


రేమల్లె గ్రామ సభలో అధికారులు

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి

గన్నవరం: సీఎం సహాయనిధి పేదలకు ఆరోగ్య భరోసాను కల్పిస్తుందని ఎంపీపీ పట్రా కవిత అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బాపులపాడు మండలం కొత్త మల్లవల్లి గ్రామానికి చెందిన షేక్ అమీరూన్‌బీకి రూ.66వేలు, చిక్కవరం గ్రామానికి చెందిన కర్నాటి మల్లేశ్వరికి రూ.85వేలు సీఎం సహాయనిధి చెక్కులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, నాయకులు దొంతు చిన్న, మేచినేనిబాబు , గంటా జాన్, చిల్లా జ్ఞానేంద్ర నాయుడు, నల్లూరి వేణు పాల్గొన్నారు.


మంజూరు పత్రం అందజేస్తున్న ఎంపీపీ

ఆరోపణలు అవాస్తవం : పంచాయతీ కార్యదర్శి

గన్నవరం : అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనం యజమాని గోగులమూడి వెంకటరత్నాన్ని డబ్బులు డిమాండ్ చేసినట్లు తనపై వచ్చిన ఆరోపణలు సరికాదని పంచాయతీ కార్యదర్శి టి.విజయసారధి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా భవనం నిర్మిస్తుండగా ఫిర్యాదులు అందటంతో నోటీసులు అందజేయటం జరిగిందన్నారు. అయినా వినకుండా రా త్రి వేళల్లో పరదాల మాటున నిర్మాణాలు చేస్తుండగా స్థానికు లు ఫిర్యాదు చేయటంతో పనులు నిలుపుదల చేయాలని పలుమార్లు చెప్పటం జరిగిందన్నారు.

ఎర్రచెరువుకు జలకళ..

●రైతుల సమష్టి కృషితో వాగు ప్రక్షాళన



ఎర్రచెరువుకు జలకళ సంతరించుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్న వేలేరు రైతులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: రైతులు సమష్టి కృషితో వాగుప్రక్షాళన కాగా వేలేరు ఎర్రచెరువు జలకళ సంతరించుకుంది. బాపులపాడు మండలం వేలేరులో గురువారం రైతులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 200 ఎకరాలకు పైగా సాగునీరు అందుతోంది. 40 ఎకరాల విస్తీర్ణం గల చెరువుకు, మీర్జాపురం వెంకయ్య చెరువు నుంచి గతంలో గ్రామంలోని చెరువు నిండేందుకు కాలువ ఉండేది. ఆ వాగు కాలక్రమేణా పూడుకుపోయింది. 20సంవత్సరాల క్రితం పూడుకుపోయిన వాగులో నీటిప్రవాహం నిలిచిపోయింది. పోలవరం కాలువ తవ్విన అనంతరం పోలవరం నీటితో ఎర్రచెరువును నింపాలని గ్రామ అభివృద్ధికమిటీ ఆయకట్టు రైతులు ప్రణాళిక సిద్ధం చేశారు. దీని పై ప్రభుత్వానికి అర్జీవిన్నపాన్ని అందించారు. ప్రభుత్వ నిధులతో పాటు రైతులు నిధులు సమకూర్చుకుని పనులు ప్రారంభించారు. పోలవరం కాలువకు ఎర్రచెరువుకు మధ్యన వాగును ప్రక్షాళన చేశారు. వాగును పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి నీటిప్రవాహానికి అడ్డులేకుండా చర్యలు చేపట్టారు. స్థానిక ప్రముఖుడు దోనవల్లి గంగాధర్‌రావు ఆర్థికంగాను, యాంత్రీకరణంగాను, రైతులకు పూర్తిసహకారం అందించడంతో పనులు పూర్తి అయ్యాయని గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేములపల్లి శ్రీనివాసరావు వివరించారు. పోలవరం కాలువ నుంచి మోటార్లద్వారా నీటిని తోడి ఎర్రచెరువును నింపారు. దీనికోసం మోటార్లను అందించిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవిర్నేని భవానీ శంకర్, నీటి సంఘం అధ్యక్షుడు గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, దండమూడి సీతారామయ్య, దోనవల్లి రామ్మోహన్‌రావు, అవిర్నేని సత్యనారాయణ, మునుసూరు పట్టాభి రామయ్య, అవిర్నేని లోకేశ్వరరావు, దండమూడి నాగేశ్వరరావు, అవిర్నేని శ్రీమన్నారాయణ, దండమూడి కోటేశ్వర రావు, అవిర్నేని నాగేశ్వరరావు, పొట్లూరి రవి, వడ్లమూడి సురేష్, అవిర్నేని సుబ్రహ్మణ్యం, ఘంటా జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

ప్రార్థనాలయానికి శంకుస్థాపన

హనుమాన్‌జంక్షన్ రూరల్: మల్లవల్లిలో గురువారం సీయస్ఐ చర్చికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శంకుస్థాపన చేశారు. గురువారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్నారు. ప్రార్థనాలయ నిర్మాణానికి రూ. లక్ష ఎమ్మెల్యే సొంత నిధులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొండలరావు, నాయకులు యనమదల వెంకయ్యరావు, మాజీ సర్పంచ్ వణుకూరి జోజి స్థానికులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు బాధాకరం

గన్నవరం : దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేటి మురళీ డిమాండ్ చేశారు.గురువారం వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు శుచి, శుభ్రత ఉండదు, చదువుకోరు 70సంవత్సరాల నుంచి రిజర్వేషన్‌లు అనుభవిస్తున్నారు. ఇలాంటి వారికి ఎంతకాలం రిజర్వేషన్‌లు ఇచ్చిన ఇంతే అని దుర్మార్గపు వ్యాఖ్యలు చేయటం తగదన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు వారిపైనే దాడులు చేస్తున్నారన్నారు. తిరివీధి అగ్ని, బాలు, నవీన్ వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు. అలాగే మరో ఎమ్మార్పీఎస్ నేతలు అంబేద్కర్ వి గ్రహం వద్ద నిరసన తెలిపారు. మంద వేణు, చోడవరపు వెంకటేశ్వరరావు, విజయ్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గన్నవరం: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ అక్కినేని వెంకట దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్‌సీఐ గోడాములు, కేసరపల్లి, అజ్జంపూడి, బుద్ధవరం, బూతిమిల్లిపాడు, మేధా టవర్స్, దుర్గాపురం, సుందరయ్య కాలని, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, తెంపల్లి, బల్లిపర్రు, ఉషా స్పిన్‌కోట్ ప్రాంతాల్లో విద్యుత్ వైర్ల మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 10.30 నుంచి 3.30 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేయటం జరుగుతుందని వినియోగదారులు కోరారు.

'సిద్ధార్థ' విద్యార్థినికి అరుదైన అవకాశం

లబ్బీపేట : ఇంటర్ పరీక్ష ఫలితాలల్లో బైపీసీ గ్రూప్‌లో అత్యధిక మార్కులు సాధించిన తమ కళాశాల విద్యార్థిని లాస్య చంద్రిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి స్కాలర్‌షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఎంపికైనట్లు సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. కళాశాల్లో మార్చి 2017 ఇంటర్‌లో బైపీసీ గ్రూపులో 985/1000 మార్కులు సాధించిన విద్యార్థిని కె.లాస్య చంద్రిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి స్కాలర్‌షిప్‌కు ఎంపికైందని తెలిపారు. విద్యార్థిని టాప్ వన్ శాతంలో ఒకటిగా నిర్ణయించి ఉన్నత విద్యకు సంవత్సరానికి రూ. 80 వేలు చొప్పున ఐదు సంవత్సరాలు అందజేస్తారని తెలిపారు.



విగ్రహాలకు పూజలు చేస్తున్న మహిళలు

వైభవంగా దేవతల విగ్రహాల ప్రతిష్ఠ

చిక్కవరం(గన్నవరం) : మండల పరిధిలోని చిక్కవరంలో శ్రీ మానసాదేవి సహిత గంగానమ్మ, పోతురాజు, నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 8.56 నిమిషాలకు మృగశిర నక్షత్రయుక్త కన్యాలగ్న పుష్కరాంశనందు ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది.

108 మంది ముత్తైదువులచే పాల పొంగళ్ళ సమర్పించారు. వేప చెట్టుకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ కోలాట బృందం ప్రదర్శనలు జరిపారు. ముక్కామల సురేంద్ర బాబు, బదరీ విశాలాక్షి(పండుమ్మ)లు ప్రత్యేక పూజలు చేశారు.గ్రామానికి చెందిన బొప్పన సాంబశివరావు, చిట్నేని వెంకట శివరామకృష్ణ, పొట్లూరి శ్రీనివాస్, నాగ భైరవ కృష్ణ ఫణీంద్ర, నెల్లూరి రామకోటేశ్వరరావులు స్వామి, అమ్మవార్ల విగ్రహాలను బహూకరించారు. ముక్కామల ఏసుబాబు, దేవూరి శివరామకృష్ణ, సుబ్బారావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చైన్ స్నాచింగ్‌లతో భయం భయం

భారతీనగర్ : అసలే శ్రావణమాసం, పండుగలు, పెళ్లిలు ఎక్కువ గా జరుగుతాయి. దీంతో మహిళలు బంగారు ఆభరణాలు ధరించి సుందరంగా అలంకరించుకొని పలు కార్యక్రమాలకు హాజరవుతారు. రెండవ డివిజన్‌లో ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాసబ్యాంక్ కాలనీ, నాగార్జుననగర్ కాలనీలో పలు ఫంక్షన్ హాళ్ళు ఉన్నాయి. ఈ డివిజన్‌లో కాలనీలో ఎక్కువ మంది ఉద్యోగులు, పెద్ద వయస్సు కలవారు ఉండటంతో ఎవరి పనిలో వారు ఉంటారు. వీటిని ఆసరాగా తీసుకొని కొందరు చైన్ స్నాచర్లు గురువారం సుమారు గంట వ్యవధిలో మూడు స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. తొలుత కరెన్సీ నగర్ వంటకాల్వ సమీపంలో మొదలుకొని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, గురునానక్ కాలనీలో మహిళల మెడలో చైన్ దొంగతనాలు జరిగాయి. దీంతో స్థానిక మహిళలు భయపడిపోయారు.

పురుషోత్తపట్నంలో సర్వే చేసి పనులు చేపట్టాలి

పురుషోత్తపట్నం(గన్నవరం) : మండల పరిధిలోని పురుషోత్తప ట్నంలో ఆర్అండ్‌బీ రహదారి అభి వృద్ధి చేసే క్రమంలో పూర్తి స్థాయిలో సర్వే చేసి పనులు చేపట్టాలని సర్పంచ్ కొడాలి వెంకటేశ్వరరావు, గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలో చేసిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్టర్ అర్ధరాత్రి వేళలో పనులు చేస్తున్నారని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించే చోట సర్వే చేయాలని కోరుతున్నారు. మర్రి చెట్టు వద్ద వంతెన జెడ్ ఆకారంలో ఉండటం వలన ప్రమాద భరితంగా ఉంది. దీనిని మలుపు లేకుండా నిర్మించాలని చెప్పారు.

గ్రామస్థుల సమస్యలు పట్టించుకోకుండా పనులు చేయటం సరికాదని అన్నారు. రోడ్డు పనులపై ఆర్అండ్‌బీ ఎస్ఈకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు అన్నే రమేష్, రైతులు బొద్దులూరి కృష్ణారావు, గూడవల్లి రాథాకృష్ణ, కొమ్మినేని అవినాష్, చెరుకూరి చిదంబరంలు పాల్గొన్నారు.



మెడల్ కైవసం చేసుకున్న సిబ్బందితో సీపీ గౌతమ్ సవాంగ్

పతకాలు పొందిన సిబ్బందికి సీపీ ప్రశంస

గుణదల: అంకిత భావంతో పోలీసు శాఖలో పనిచేసి విశిష్ట సేవలు అందించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పతకాలు అందుకున్న వారిని నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అభినందించారు. సీఎం చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ప్రెసిడెంట్ పోలీస్ మెడల్, ఇండియన్ పోలీస్ మెడల్, ప్రధాన మంత్రి లైఫ్ సేవింగ్ మెడల్స్‌ను అందుకున్న సిబ్బందిని సీపీ అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పతకాలు అందుకున్న వారిలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కానూళ్ళ వెంకటేశ్వరరావు, ఎయిర్‌పోర్ట్ ఏసీపీ జి.రాజీవ్‌కుమార్,సెంట్రల్ జోన్ ఏసీపీ ఎస్.సత్యానందం,సీసీఎస్ మహిళా ఎస్సై ఎన్.ఆర్.సులోచన, ఏఆర్ఎస్సై కె.రామచంద్రరావు, జె.నాగేశ్వరరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్ ఉన్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

గోసాల (పెనమలూరు): తన స్నేహితుడితో కలిసి వెళ్లిన భర్త అదృశ్యమయ్యాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం గోసాల వైకుంఠపురానికి చెందిన కోలా రాఘవరావు అతని స్నేహితుడు ధర్మేంద్రతో కలిసి తాపీపని కూలీలను తీసుకురావడానికి ఈ నెల 8న మధ్యప్రదేశ్ వెళ్లాడు. అయితే ధర్మేంద్ర తిరిగి ఇంటికొచ్చాడని తన భర్త ఆచూకీ అడిగితే తెలియదని చెప్పాడని భార్య రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బస్‌పాస్‌లు అందచేస్తున్న తుమ్మల చంద్రశేఖర్

ఉచితంగా బస్ పాస్‌ల పంపిణీ

కడవకొల్లు (ఉయ్యూరు): చిన్ననాటి నుంచి క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వం అలవర్చుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తుమ్మల ఆంజనేయులు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తుమ్మల చంద్రశేఖర్ అన్నారు. కడవకొల్లు ప్రాథమికోన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. హెచ్ఎం విక్టర్‌బాబు, ఆర్టీసీ సీఆర్సీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ

పట్టిసీమతో పొలాలు పచ్చదనం

ముదునూరు (ఉయ్యూరు): పట్టిసీమ నీటితో డెల్టా ప్రాంతం పచ్చదనాన్ని సంతరించుకుందని ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అన్నారు. ముదునూరు పంచాయతీ కార్యాలయం వద్ద రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం, పట్టిసీమపై ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తహసీల్దార్ ఆర్.వి.వి.రోహిణీదేవి, ఎంపీడీవో కె.యూన్సీరాణి, సర్పంచ్ వల్లపోతు శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు మొవ్వ జ్ఞానశేఖర్ పాల్గొన్నారు.



విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గ్రీనరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో విమాదేవి

అంగన్‌వాడీ సిబ్బందిపై ఎంపీడీవో ఆగ్రహం

కానూరు (పెనమలూరు/ పెనమలూరు రూరల్): కామయ్యతోపులో అంగన్‌వాడీ కేంద్రాన్ని మూసి ఉంచిన సిబ్బందిపై ఎంపీడీవో విమాదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ విలేజ్ పర్యటనలో భాగంగా కానూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల పనితీరును గురువారం ఆమె పరిశీలించారు. కామయ్యతోపు సెంటర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం మూసి ఉండ టం, 20 మంది పిల్లలు బయట వేచి ఉండటం చూసిన ఆమె చలించిపోయారు. వెంటనే సిబ్బందిని పిలిపించగా టీచర్ రజిని, ఆయా సుజాతలు వచ్చి వారి సమస్యలు చెబుతుండగా, ఎంపీడీవో ఆగ్రహం చెంది సీడీపీవో ఉమాదేవికి ఫిర్యాదు చేశారు. వెంటనే ఇద్దరికీ మెమోలు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని ఎంపీడీవో సూచించారు. షిర్డీ నగర్‌లో వాటర్ ట్యాంకును పరిశీలించారు.

శివ.. శివా..! వెళ్లేదెలా?

• యనమలకుదురు శివపార్వతి నగర్‌లో ఐదు నెలలుగా నిర్మించని రహదారి • ఐదడుగుల మేర తవ్వడంతో బయటకు రాలేని పరిస్థితి

యనమలకుదురు (పెనమలూరు రూరల్): 'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' చందాన తయారైంది యనమలకుదురు శివపార్వతీ నగర్‌లోని ఒకటో రోడ్డు పరిస్థితి. శివపార్వతీ నగర్ ఒకటో రోడ్డును సుమారు 12 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డుగా నిర్మించడానికి పంచాయతీ నిధులు రూ.6 లక్షలు వెచ్చించారు. నిధులు మంజూరై ఐదు నెలలు గడుస్తుంది. అయితే రహదారి నిర్మాణానికి లెవలింగ్ పనులు ప్రారంభించారు. అందులో భాగంగా ఐదు అడుగులకుపైగా అప్పటికే నివాసాల ఎదుట నిర్మించిన కల్వర్టులను తొలగించి రహదారిని తవ్వారు. ఆ తరువాత ఇటు వైపు కన్నెత్తి చూసిన నాథుడే లేడు. దీంతో నివాసాల



నివాసాల ఎదుట ఐదడుగుల మేర తవ్విన రోడ్డు



ప్రారంభంలో మెరక చేసుకున్న యజమాని

నుంచి బయటకు రావాలంటే స్థానికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ వీధిలో బహుళ అంతస్తుల భవనాలు, గ్రూపు హౌస్‌లు, అపార్టుమెం ట్‌లు ఉన్నాయి. దాదాపు 200 కుటుంబాల వారు నివసిస్తున్నారు. రెండు నెలల క్రితం ఈ వీధిలో పర్యటించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు పరిస్థితులు చూపించామని, ఆయన పంచాయతీ అధికారులను ఆదేశించినా అధికారులెవరూ స్పందించలేదని వాపోతున్నారు.

స్థానికులకు నరకయాతన!

ద్విచక్ర వాహనాలను అపార్ట్‌మెంట్ సెల్లారులోకి చేర్చుకోవడానికి అవకాశం లేకపోవడంతో అయిదు నెలలుగా రహదారిపైనే పార్కింగ్ చేస్తున్నామని స్థానికులు వాపోతున్నారు.

ఇక చాలా మంది వయో వృద్ధు లు, రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లే సమయంలో నానా యాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కొంతమంది తాత్కాలికంగా రాళ్లు, ఇసుక మూ టలు వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ప్రారంభంలోని నివాసం ఎదుట మాత్రం భవన యజమాని మెరక చేయించుకున్నారు.

తాడిగడపలో అధికారుల పల్లె నిద్ర

తాడిగడప (పెనమలూరు): తాడిగడపలో అధికారగణం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. రేషన్ దుకాణాల వద్దకు లబ్ధిదారులను పిలిపించి రేషన్ సక్రమంగా అందుతుందా? డీలర్ల వల్ల ఎలాంటి ఇబ్బందులు న్నాయో అడిగి తెలుసుకున్నారు. కొందరు వేలిముద్రలు పడకపోవడం వల్ల పింఛన్లు ఇవ్వడం లేదని వృద్ధులు తెలిపారు. వాటి ని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల పనితీరును పరిశీలించారు. ఏఎన్ఎంల రోజువారి కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందికి 'ఉపాధి' కల్పించారో అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వి.మురళీకృష్ణ, ఎంపీడీవో విమాదేవి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యూహాత్మకంగానే కూల్చివేత

పెనమలూరు: పోరంకి పరిధిలోని బందరు రోడ్డు విస్తరణ బాధితులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. అయితే అధికారులు ముందుగానే కోర్టు సెలవులు చూసుకొని వరుసగా నాలుగు రోజులు కట్టడాలను తొలగించారు. నష్ట పరిహారం విషయమై బాధితులకు, అధికారులకు మధ్య వివాదం తలెత్తడంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఏమీ కాదన్న ధీమాతో కొందరు బాధితులు అలసత్వంతో ఉన్న సమయంలో అధికారులు రాత్రికి రాత్రే రంగంలోకి దిగారు. యంత్రాలతో ఒకే సమయంలో తొలగించడంతో బాధితులు నిశ్చేష్టులయ్యారు. రెండు వారాల పాటు కట్టడాలు తొలగించకూడదని హైకోర్టు గురువారం స్టే ఇచ్చినట్లు తెలిసింది. అయితే స్టే ఆర్డర్ మాత్రం అధికారులకు అందలేదు. స్టే వచ్చే నాటికి జరగాల్సిందంతా జరిగిపోయింది.

ఇక అసాంఘిక శక్తుల ఆటకట్టు

అంబాపురం (విజయవాడ రూరల్): 'గ్రామంలోకి అసాంఘిక శక్తులు వస్తే ఇట్టే పట్టేస్తాం. కొత్త వ్యక్తులు కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించి పోలీసులకు సమాచారం అందిస్తాం. సమస్యాత్మక గ్రామాల జాబితాలో అంబాపురం లేకుండా చేస్తాం' అని ఆ గ్రామ సర్పంచ్ తోడేటి విజయ్‌కుమార్ చెప్పారు. రూ.70 వేలతో గ్రామంలో సుమారు పది సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో రూ.82.70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభోత్సవం చేయనున్నారు. అందులోనే సీసీ కెమెరాలు కూడా ఉన్నాయి. పంచాయతీ కార్యాలయం నుంచి మానిటరింగ్ చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం భవనం, డ్రెయిన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు.

ట్రాఫిక్ పద్మవ్యూహంలో బందరు రోడ్డు

తాడిగడప (పెనమలూరు): బందరు రోడ్డు విస్తరణలో భాగంగా భవనాలను తొలగించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ నియంత్రణకు ఒకే ఒక్క కానిస్టేబుల్‌ను నియమించారు. ఆయన నియంత్రించలేకపోవడంతో రోడ్డుకిరువైపులా వాహనాలు బారులు తీరుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు గంటలకొద్దీ రోడ్డుపైనే నిరీక్షిస్తున్నారు. తాడిగడప జంక్షన్ నుంచి పోరంకి సెంటర్ వరకు ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఎవరైనా వాహనదారుడు అడ్డగోలుగా నడిపి ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే ఇక అంతే సంగతులు. ట్రాఫిక్‌ను నియంత్రించడం చాలా కష్టంగా మారుతుంది. ఉదయం ట్రాఫిక్ సమస్యతో ఉద్యోగులు, విద్యార్థులకు వాహనాలెప్పిగా మారుతోంది. నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే బందరు రోడ్డుపై ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీస్ సిబ్బందిని పెంచి మూడు ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తే కొంత మేరకు ట్రాఫిక్ నియంత్రించవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విస్తరణ పనులు ముగిసే వరకు అదనపు సిబ్బంది అవసరమని ప్రజలు కోరుతున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న నగర పంచాయతీ చైర్మన్ జంపాన

ఉయ్యూరు: మొక్కలు నాటి సంరక్షించడం అలవాటు చేసుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అన్నారు. పట్టణంలోని 20వ వార్డు లక్ష్మీ టాకీస్ బజార్‌లో గురువారం విజయసాయి స్కూల్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు ఇంటి ఆవరణలు, ఖాళీప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పాఠశాల డైరెక్టర్ వేణు, టీడీపీ నాయకుడు పండ్రాజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై ఆరుగురు దాడి.. కేసు నమోదు

పెనమలూరు: వ్యక్తిపై ఆరుగురు దాడి చేసినట్టు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పెనమలూరు పాత దళితవాడకు చెందిన మట్టా రాజు ఇంటి పక్కన చర్చి స్థలంలో అక్రమంగా గోడ నిర్మించారు. దీంతో పంచాయతీ సిబ్బంది మంగళవారం గోడను తొలగించారు. ఇదంతా ఇంటి పక్కన దేవరపల్లి రవీంద్రబాబు చేశాడని కక్షతో అతనిపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మట్టా రాజు, మట్టా రాణి, మట్టా ఫణి, మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆంధ్రజ్యోతి
పెనమలూరు
5
విజయవాడ • శుక్రవారం 18 ఆగస్టు 2017
• పెనమలూరు • కంకిపాడు • ఉయ్యూరు



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 39, వంకాయలు 25/22, బెండకాయలు 18, మిర్చి 19, కాకరకాయలు 12, బీరకాయలు 12, క్యాబేజి 18, క్యారెట్ 57, దొండకాయలు 16, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 18, దోసకాయలు 12, సొరకాయ 6/5, పొట్లకాయ 10/8, అరటికాయ 8/7, చిక్కుడు 36/25, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 19, బీన్స్ 57, క్యాప్సికమ్ 47, చిలగడ దుంప 25, కొత్తిమీర కట్ట 9/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/12, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

వంతెన ఎప్పటికి పూర్తయ్యేనో!

• అంచనా వ్యయం పెంచేందుకు గుత్తేదారుడి ప్రయత్నాలు • సహకరిస్తున్న అధికారులు • పట్టించుకోని పాలకులు

కుందేరు (కంకిపాడు): అధికారుల నిర్లక్ష్యం వల్ల కుందేరు వంతెన నిర్మాణం పూర్తయ్యేలా కనిపించటం లేదు. పనులు ప్రారంభించి రెండేళ్లవుతున్నా నేటికీ పూర్తికా లేదు. అంచనాలు పెంచుకునేందుకు గుత్తేదారుడు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అందుకు అధికారులు సహకరిస్తున్నట్లు తెలిసింది. అధికారులు గుత్తేదారుడి చేతిలో కీలుబొమ్మలు కావడంతో కుందేరు, పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల క్రితం కుందేరులో రైవస్ కాలువపై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ రూ.10.50 కోట్లు మంజూరు చేయించారు. నేటికీ వంతెన నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది. అటు అధికారులు నిర్లక్ష్యం వల్ల వంతెన నిర్మాణం చేజిక్కించుకున్న కాంట్రాక్ట్ సంస్థ ఇష్టానుసారం వ్యవహరిస్తోంది. వేసవిలో పూర్తవుతుందనుకున్న వంతెన మళ్లీ వేసవి నాటికి కూడా పూర్తవుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుందేరు, కందలంపాడు, మానికొండతో పాటు పలు గ్రామాల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



అసంపూర్తిగా వదిలేసిన వంతెన





కుందేరు వంతెనపై లేచిన రేకులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు (పాతచిత్రం)

అంచనాలు పెంచుకునేందుకే!

గత రెండేళ్లుగా వంతెన నిర్మాణాన్ని నత్తే నయంగా సాగిస్తున్నారు. కేవలం తిరిగి అంచనాలు వేయించుకునేందుకేనని గ్రామస్థులు వాపోతున్నారు. వంతెన నిర్మాణంలో అడ్డుగా ఉన్న ఇళ్లను సాకుగా చూపిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గుత్తేదారులు కావాలనే వంతెన నిర్మాణాన్ని ఆలస్యం చేస్తున్నారు. వంతెన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ద్వారా సీఎంను కలిసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



తెల్లారకముందే వ్యవసాయ పనులకు వెళ్తాము. చీకటిలో కుందేరు బయిలీ బ్రిడ్జిపై లేచిన రేకులు గుచ్చుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కాళ్లకు రక్తం వస్తున్నా పనులకు వెళ్లాల్సిన పరిస్థితి.

- వెంట్రప్రగడ రమాదేవి, రైతు కూలీ

పట్టించుకునే వారే కరువయ్యారు



స్థానిక నాయకులకు అనేకసార్లు ఫిర్యాదు చేశాం. అయినా పట్టించుకున్న దాఖలాలు లేవు. వంతెనపై నడక నరకప్రాయమవుతుంది. గొర్రెలు, గేదెలు వంతెనలో ఇరుక్కుపోతున్నాయి. ప్రమాదం జరిగినా పట్టించుకునే వారే కరవయ్యారు.

- శ్రీపతి రామలక్ష్మి, రైతు కూలీ



విద్యుత్ మీటర్ స్విచ్చాన్ చేస్తున్న ఎంపీపీ దేవినేని రాజా

పలు కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం

ఈడుపుగల్లు (కంకిపాడు): గత కొన్నేళ్లుగా విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న చెంచు కాలనీ వాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సర్పంచ్, దాతలు ముందుకు రావడం హర్షణీయమని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. ఈడుపుగలు చెంచు కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ మాబు సుభాని విద్యుత్ శాఖ అధికారులతో పలుమార్లు మాట్లాడి దాతల సహకారంతో విద్యుత్ మీటర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించేందుకు చొరవ తీసుకున్నారన్నారు. సర్పంచ్ సుభాని, దాతలు కోనేరు కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పుట్టగుంట రవి, షకార్, స్థానికులు నల్లమోతు వెంకటేశ్వరరావు, బొకిన కొండలు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఉయ్యూరు: కర్మాగారాలు, పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉయ్యూరు అగ్నిమాపకశాఖ అధికారి టి.శ్రీనివాసరావు అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా గురువారం తోట్లవల్లూరు రోడ్డులోని రామకృష్ణ రైస్ మిల్లులో కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కలిగించారు. రైస్ మిల్లులో అగ్నిప్రమాదాలు సంభవించే పరిస్థితులు, యంత్రాలు, ఇతర వస్తువులు, ధూమపానం వల్ల ప్రమాదాల పై సవివరంగా వివరించి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

కంకిపాడు: రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖతో పాటు సామాన్య ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని తూర్పు జోన్ ఏసీపీ విజయభాస్కర్ అన్నారు. కంకిపాడు సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరాలు తగ్గించేందుకు పోలీసులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అయినా ప్రజల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని అనేకమార్లు ప్రచారం చేసినా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ఇటీవల బ్యాంక్ అకౌంట్ల నుంచి నగదు అపహరణ కేసులు అధికంగా జరుగుతున్నాయని, అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ నంబర్ లేదా ఏటీఎం నంబర్ అడిగినా చెప్పవద్దని సూచించారు. మరోవైపు బంగారు ఆభరణాలు మార్చుకోవడం, చూసి ఇస్తానంటే ఇవ్వడం వంటి వాటికి మహిళలు దూరంగా ఉండాలన్నారు.



రాజగోపురం నిర్మాణ పనులు

సాయిపురం (ఉయ్యూరు): సాయిపురంలోని స్వయంబూ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద రూ.12 లక్షలతో రాజగోపురం, ఆలయ అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఎంతో ప్రసిద్ధి చెందిన ఆలయం ముందు గోపురంతోపాటు మండపం, నిర్మాణం, రంగుల పనులు వేగంగా జరుగుతున్నాయని ఆలయ ఇన్‌చార్జి అధికారి జె.వెంకటేశ్వరరావు తెలిపారు. అభివృద్ధి పనులు త్వరలో పూర్తవుతాయన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాల పంపిణీ

పునాదిపాడు (కంకిపాడు): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ అన్నారు. గవిర్నేని సత్యనారాయణ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పునాదిపాడు జడ్పీ హైస్కూల్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురువారం ఆయన ప్రోత్సాహకాలు అందచేశారు. వివిధ గ్రేడ్లు సాధించిన ఎం.సుభాషిణి, ఎం.దేవిశ్రీ, డి.సింధులకు రూ.50 వేలు వరకు ట్రస్టు ప్రతినిధులు అందజేశారు. సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు, ట్రస్టు ప్రతినిధులు మద్దాలి పటేల్, పర్వతనేని ఝాన్సీలక్ష్మి, హెచ్ఎం బి.పద్మలత, స్టాఫ్ సెక్రటరీ పి.నరేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



టైలు, బెల్టులు పంపిణీ చేస్తున్న భాగ్య నిరంజనరావు

విద్యార్థులకు టైలు, బెల్టుల పంపిణీ

నెప్పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులు కె.వినయ్‌దుర్గ టైలు, బెల్టులు అందచేశారు. నెప్పల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు భాగ్య నిరంజనరావు, హెచ్ఎం టి.లక్ష్మి, ఉపాధ్యాయులు మండవ శ్రీనివాస్, జి.మారుతి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గండిగుంట (ఉయ్యూరు): విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై గండిగుంట రైస్‌మిల్లు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పెద ఓగిరాలకు చెందిన ఉప్పలపాటి సాంబశివరావు (48) ద్విచక్రవాహనంపై ఉయ్యూరు వచ్చి తిరిగి వెళుతుండగా రైస్‌మిల్లు సమీపంలో వెనుక నుంచి మినీ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సాంబశివరావు గాయపడగా ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉయ్యూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదంలో రూ.15 వేలు నష్టం

ఉయ్యూరు: ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ సమీపంలో గురువారం అగ్నిప్రమాదం జరిగి రూ.15 వేలు ఆస్తి నష్ట జరిగింది. ఎం.కె.బాబు ఇంటిలో వంట చేస్తుండగా ఒక్కసారిగా పెద్ద మంట లేచి వంట సామగ్రి ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న సర్పంచ్ జంపని, తహసీల్దార్ ఎల్లారావు

మీ ఇంటికి - మీ భూమిని సద్వినియోగం చేసుకోండి

పునాదిపాడు (కంకిపాడు): రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పునాదిపాడు సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు అన్నారు. పునాదిపాడు, గొల్లగూడెం గ్రామాల మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ పునాదిపాడులో గురువారం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని సమస్యలను పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్, వన్ బీ వంటి సమస్యలను పరిష్కరించుకునే అవకాశం కలిగిందన్నారు. తహసీల్దార్ ఎల్లారావు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మద్దాలి సాయిబాబు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాసరనేని కరుణ, కార్యదర్శి మైథిలి, వీఆర్వో శ్రీను, జూనియర్ అసిస్టెంట్ మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శుక్రవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న శుక్రవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

పార్కును తీర్చిదిద్దాలి

మరుపిళ్ల చిట్టి పార్కును పరిశీలించిన మేయర్

చిట్టినగర్ : ప్రజలకు ఆహ్లాదాన్ని అందిచేలా చిట్టి పార్కును తీర్చిదిద్దాలని మేయర్ కోనేరు శ్రీధర్ సంబంధిత అధికారులకు సూచించారు. కేటీరోడ్డులో మరుపిళ్ల చిట్టి పార్కును గురువారం పరిశీలించి అక్కడ జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు పూర్తై నెలలు గడుస్తున్నా గ్రీనరీ ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉద్యాన శాఖ అధికారులను ప్రశ్నించగా వారు.. ప్రసుత్తం ఉన్న ఎర్రమట్టి సరిచేయడానికి చాలదని, మరికొంత తోలించాలని ఆయనకు చెప్పారు. దీనిపై స్పందించిన మేయర్.. వెంటనే మట్టి తోలించాలని, మొక్కలు నాటాలన్నారు. బల్లలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. సందర్శకులకు ఇబ్బంది కలగకుండా మరో రెండు బోట్లను తెప్పించాలన్నారు. అనంతరం సమీపంలోని వీరాంజనేయ మార్కెట్ ప్రాంతంలో ఓ షాపు యాజమాని రోడ్డుపై అస్తవ్యస్తంగా రాళ్లు వేయడం గమనించిన ఆయన జరిమానా వేసి వసూలు చేయాలన్నారు. పూడికతీత పనులు చేయాలని సూచించారు. కుమ్మరి వీధిలో సీసీ రోడ్డు పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు లోపించ కుండా వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగోతి నాగమణి, ఈఈ కోటేశ్వరరావు, ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్, హెల్త్ ఆఫీసర్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరావు, నేతలు నాగోతి రామారావు, మల్లెపు రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



చిట్టి పార్కులో మేయర్ శ్రీధర్

గాయత్రి పథకాన్ని వినియోగించుకోండి

● బ్రాహ్మణ కార్పొరేషన్ 'పశ్చిమ' కో-ఆర్డినేటర్ కె.శివ

విద్యాధరపురం : గాయత్రి విద్యాపథకాన్ని వినియోగించుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ పశ్చిమ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కె.శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో స్కాలర్‌షిప్‌లకు సంబంధించి ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తులు పంపించాలని సూచించారు. కశ్యప పెన్షన్ పథకం తిరిగి ప్రారంభమైనట్లు తెలిపారు.

పిల్లలకు ఎంఆర్ టీకాలను వేయించండి



ఊర్మిళానగర్ మమత స్కూల్లో విద్యార్థులకు టీకాలు వేస్తున్న సిబ్బంది, కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి

కబేళా : తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు విద్యార్థులు టీకాలు వేయించుకోవాలని కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి చెప్పారు. 29వ డివిజన్‌లో పలు స్కూళ్లలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో బి.శివ, ఆంజనేయరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించండి

విజయవాడ సెంట్రల్ : ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలను పొందే లబ్ధిదారులు సకాలంలో తిరిగి చెల్లించాలని ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న కోరారు. 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యాన డివిజన్‌లోని స్ట్రీట్ వెండర్లకు అలహాబాద్ బ్యాంకు ద్వారా రూ. 25 లక్షల రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం సీవీఆర్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఒక్కొక్క గ్రూపునకు రూ. 5 లక్షల చొప్పున 5 గ్రూపులకు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మొదటిసారి రుణం తీసుకునేటప్పుడే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తీసుకున్న అప్పు తీరిస్తే సకాలంలో బ్యాంకు అధికారులే పిలిచి రుణాలు ఇస్తారని తెలిపారు. టీడీపీ అనుబంధ సంఘాల అర్బన్ అధ్యక్షుడు కోగంటి రామారావు మాట్లాడుతూ లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఎమ్మెల్యే ఉమా సతీమణి బొండా సుజాత మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు డివిజన్‌లో చక్కగా అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం టీడీపీ కార్యాలయం ఇన్‌చార్జ్ కళ్లే నాగేశ్వరరావు, అలహాబాద్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు,నేతలు పులిబండ్ల కృష్ణ, చింతా దుర్గారావు, పాలపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో అభివృద్ధి



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న జ్యోతిషుడు కె.అచ్చిరెడ్డి

చిట్టినగర్ : విద్యతో అభివృద్ధి సాధ్యమని ప్రముఖ జ్యోతిషుడు కె.అచ్చిరెడ్డి అన్నారు. వించిపేట నైజాంగేట్ సెంటర్‌లోని విద్యాంజలి ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం జ్ఞాన సరస్వతి అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా జరిగింది. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్య వెల కట్టలేనిదన్నారు. ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రాణించాలనే స్కూల్లో జ్ఞాన సరస్వతి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ షేక్‌బీజాన్‌బి, 37వ డివిజన్ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షుడు బేసికంఠేశ్వరుడు, బెజవాడ బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు పిళ్లా రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూడుకుపోయిన సైడ్ కాల్వలు



పోలీస్ కాలనీలో డ్రెయిన్



రైతుబజార్ రోడ్డులో..

విద్యాధరపురం : భవానీపురం పోలీస్ కాలనీలో సైడ్ కాల్వలు పూడుకుపోయి కనిపిస్తున్నాయి. కాలనీలో రైతుబజార్‌రోడ్డు, నేతాజీ హైస్కూల్ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో సైడ్ కాల్వలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. ఇవి సక్రమంగా లేకపోవడంతో మురుగు, వర్షంనీటి పారుదలకు ఆటంకం కలుగుతోంది. కాల్వలకు ఇరువైపులా పచ్చగడ్డి, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. వాటిని స్థానిక శానిటరీ సిబ్బంది సకాలంలో తొలగించడం లేదు. దీంతో అక్కడ కాల్వలు ఉన్నాయా అనే అనుమానం వ్యక్తమవుతోంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేక చెత్త, వ్యర్థాలు సకాలంలో తొలగించడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. కొద్దపాటి వర్షం కురిసినా రోడ్డుపై మురుగు, వాన నీరు నిలుస్తోంది. 28వ డివిజన్ కార్పొరేటర్ రామయ్య ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వివరించారు. త్వరలో పోలీస్ కాలనీలో సైడ్ కాల్వలు అభివృద్ధి చేస్తామని అధికారులు చెప్పినట్లు కార్పొరేటర్ ఆంధ్రజ్యోతికి తెలిపారు.

టీడీపీ సమావేశం నేడు

గొల్లపుడి: టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మంత్రి దేవినేని ఉమా గురువారం తెలిపారు. సమావేశంలో మైలవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ కన్వీనర్లు హాజరు కావాల్సిందిగా కోరారు.

బాబోయ్ రథం సెంటర్..





వన్‌టౌన్ రథం సెంటర్‌లో రాళ్లు తేలి, గోతులు పడిన రోడ్డు

కెనాల్ రోడ్డు రథం సెంటర్ వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. కృష్ణా పుష్కరాల సమయంలో రథం సెంటర్‌లో తవ్వారు. పనులు పూర్తయిన తర్వాత అభివృద్ధి చేయలేదు. దీంతో రోడ్డు రాళ్లు తేలి, గోతులు పడి కనిపిస్తోంది. కొద్దిపాటి వర్షానికి వర్షం నీటితో పాటు, మల్లికార్జుననగర్ కొండప్రాంతం, బ్రాహ్మణ వీధి నుంచి వచ్చే మురుగునీరు, వర్షంనీరు ఆ సెంటర్ వద్ద కాల్వలో నిలిచి రోడ్డుపై పారుతోంది. వాహనాల రాకపోకలు అధికంగా ఉండి గోతులు పడ్డాయి. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

దుర్గగుడికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నప్పుడు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఈ సమస్యపై పోలీసు కమిషనర్, కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి అధ్వానంగా ఉన్న రథం సెంటర్ వద్ద రోడ్డును అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు. -వన్‌టౌన్

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



లంబాడీపేటలో కృష్ణాష్టమి వేడుకల్లో ఊరేగింపు

చిట్టినగర్ : లంబాడీపేట వెంకట నారాయణవీధిలో మూడు రోజుల నుంచి జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఊరేగింపుతో ముగిశాయి. ఉదయం కృష్ణుడికి విశేష పూజలు నిర్వహించారు. తీన్‌మార్ వాయిద్యాల మధ్య ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారి ఊరేగింపు జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకుడు ఎన్.సురేష్, సీపీఐ నేత కుర్రా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు పరిశీలన



నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డును పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

గొల్లపూడి: స్థానిక నేతాజీనగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలను గురువారం విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోలర్ డీఈ పాతూరి తులసేశ్వరరావు, సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. నిర్మాణంలో ఉన్న నాలుగు రోడ్లను పరిశీలించామన్నారు. రోడ్డు ఎంత ఎత్తులో వేస్తున్నారు, ఎంత క్వాలిటీతో నిర్మిస్తున్నారనేది పూర్తి స్థాయిలో పరిక్షించామని తెలిపారు. సుమారు 900 మీటర్ల రోడ్లను రూ.80 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోలర్ ఏఈ శ్రీనివాసరావు, పంచాయితీరాజ్ డీఈ చంద్రశేఖర్, సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, ఏఈ శ్రీనివాసరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గొల్లపూడి : రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరం కృషి చేస్తున్నామని మండల ప్రత్యేక అధికారి మనోహర్ పేర్కొన్నారు. రాయనపాడులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాయనపాడు పంచా యతీ కార్యాలయంలో పల్లెనిద్ర చేస్తున్నా మన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి ఐసీడీసీ సూపర్‌వైజర్ సత్యశ్రీ మాట్లాడుతూ గ్రామం లో ఎంపీపీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలు, రోడ్లు, పశువుల హాస్పటల్‌ను సందర్శించా మన్నారు. డ్వాక్రా మహిళలు, రేషన్ లబ్ధిదారులతో సమీక్షలను నిర్వహించామన్నారు. కార్యక్ర మంలో మండల కార్యాలయ సూపరిం టెండెంట్, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ రహదారులపై జాగ్రత్తలు పాటించాలి

గొల్లపూడి : జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని స్వర్ణ టోల్‌గేట్ ప్రాజెక్ట్ హెడ్ హరి, హైవే రోడ్ సేఫ్టీ మేనేజర్ అంకమ్మరాజు పేర్కొన్నారు. స్థానిక పోసాని నరసింహారావు చౌదరి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జాతీయ రహదారులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాతీయ రహదారులపై అధికారులు సూచించిన సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించాలని, జీబ్రా క్రాసింగ్‌ల వద్దే రోడ్డు దాటాలని, సిగ్నల్స్ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణ టోల్‌గేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాల్సిందే

గొల్లపూడి: కార్లు నడిపే ప్రతి ఒక్కరూ తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాల్సిందేనని ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక మైలురాయి సెంటర్‌లో గురువారం సీటు బెల్టుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై కార్లు నడుపుతున్న వారికి గులాబి పువ్వు ఇచ్చి సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. జాతీయ రహదారిపై వాహనదారులు అధిక వేగంతో వెళ్లి ప్రమాదాల పాలవుతున్నారని, సీటు బెల్టు పెట్టుకోవడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్సై మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైవర్‌కు గులాబి ఇస్తున్న ఏసీపీ మురళీకృష్ణ

వేగంగా అంతిమయాత్ర భవన్ నిర్మాణం

సత్యనారాయణపురం : జీఎస్ రాజు రోడ్డులో అంతిమయాత్ర భవన్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే అద్దెకు ఉన్నవారి పరిస్థితి దారుణం. మృతదేహాన్ని ఇంటికి తీసుకు రావడానికి యజమాని అంగీకరించరు. ఒకవేళ ఒప్పుకున్నా వెంటనే తీసుకెళ్లి పోవాలంటారు. మృతుడి కుమారులు, కుమార్తెలు ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో ఉన్నా, వారికి ఆఖరి చూపు దక్కదు. వీటన్నింటికీ త్వరలో పరిష్కారం లభించబోతోంది. అద్దెకు ఉన్న వారి బాధలను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే బొండా ఉమా నియోజకవర్గంలో జీఎస్ రాజు రోడ్డులో ఏలూరు కాల్వ ఒడ్డున సుమారు రూ.40లక్షల వ్యయ అంచనాతో అంతిమ యాత్ర భవన్ నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వీటిని నెలలో పూర్తి చేయనున్నారు.

అన్ని ప్రాంతాల వారికి..

ఇంటి యజమానులు మృతదేహాలను ఇంటికి తీసుకు రానివ్వడం లేదని అద్దెకున్న వారి నుంచి అనేక ఫిర్యాదులు వస్తుండటంతో దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 'సెంట్రల్'తోపాటు అన్ని ప్రాంతాల వారు ఉపయోగించుకోవచ్చు. పెద్ద హాలు, గదులు నిర్మిస్తున్నాం. అక్కడ మృతదేహాలు ఉంచే బాక్సులను ఉచితంగా ఇచ్చేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. **- గండూరి మహేష్, కార్పొరేటర్**



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడ ఉన్నారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

వేగంగా అంతిమయాత్ర భవన్ నిర్మాణం



జీఎస్ రాజు రోడ్డులో అంతిమయాత్ర భవన్ పనులు

సత్యనారాయణపురం : జీఎస్ రాజు రోడ్డులో అంతిమయాత్ర భవన్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే అద్దెకు ఉన్నవారి పరిస్థితి దారుణం. మృతదేహాన్ని ఇంటికి తీసుకు రావడానికి యజమాని అంగీకరించరు. ఒకవేళ ఒప్పుకున్నా వెంటనే తీసుకెళ్లి పోవాలంటారు. మృతుడి కుమారులు, కుమార్తెలు ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో ఉన్నా, వారికి ఆఖరి చూపు దక్కదు. వీటన్నింటికీ త్వరలో పరిష్కారం లభించబోతోంది. అద్దెకు ఉన్న వారి బాధలను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే బొండా ఉమా నియోజక వర్గంలో జీఎస్ రాజు రోడ్డులో ఏలూరు కాల్వ ఒడ్డున సుమారు రూ.40లక్షల వ్యయ అంచనాతో అంతిమ యాత్ర భవన్ నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వీటిని నెలలో పూర్తి చేయనున్నారు.

అన్ని ప్రాంతాల వారికి..

ఇంటి యజమానులు మృతదేహాలను ఇంటికి తీసుకు రానివ్వడం లేదని అద్దెకున్న వారి నుంచి అనేక ఫిర్యాదులు వస్తుండటంతో దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. సెంట్రల్‌తోపాటు అన్ని ప్రాంతాల వారు ఉపయోగించు కోవచ్చు. పెద్ద హాలు, గదులు నిర్మిస్తున్నాం. అక్కడ మృతదేహాలు ఉంచే బాక్సులను ఉచితంగా ఇచ్చేందుకు దాతలు ముందుకు వస్తున్నారు.
- గండూరి మహేష్, కార్పొరేటర్, 47వ డివిజన్

బాబా ఆలయంలో అన్నదానం

పాయకాపురం : లక్ష్మీనగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదానం చేశారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

బంకుల్లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



బంకు సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న పాయకాపురం ఫైర్ ఆఫీసర్ నజీర్‌బాషా

పెట్రోల్ బంకుల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా, ఒకవేళ జరిగినా తీసుకోవాల్సిన చర్యలపై ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బందికి పాయకాపురం అగ్నిమాపకశాఖ గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఫైర్ ఆఫీసర్ నజీర్‌బాషా ఆధ్వర్యాన సిబ్బంది ఇన్నర్ రింగ్‌రోడ్డులోని భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్‌లో మాక్ డ్రిల్ ద్వారా అగ్నిప్రమాదాలపై వివరించారు.
- అజిత్‌సింగ్‌నగర్

ట్రాఫిక్ సమస్య జటిలం

అజిత్‌సింగ్‌నగర్ : నూజివీడు రోడ్డుపై ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది. అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం, రూరల్, నూజివీడు నుంచి నిత్యం రెండు లక్షల మందికి పైగా ప్రజలు నూజివీడు రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. నగరానికి వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణంతో రెండు జాతీయ రహదారులకు అనుసంధానంగా మారిన నూజివీడు రహదారిపై (పైపులరోడ్డు నుంచి పాయకాపురం వరకు) భారీ వాహనాల దూకుడు అధికమైంది. దీంతో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్నారు.

నాలుగురోడ్ల కూడలిగా ఉన్న పైపులరోడ్డు సెంటర్‌లో రోడ్డు దాటాలంటే పాదచారులు భయపడుతున్నారు. ఇక్కడ బారికేడ్లు ఏర్పాటుచేసినా దూకుడును నియంత్రించ లేకపోతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

నూజివీడు రోడ్డుపై ప్రయాణం జరభద్రం



పైపులరోడ్డు సెంటర్‌లో నలువైపుల నుంచి దూసుకొస్తున్న వాహనాలు

సిగ్నల్స్ వేశారు.. తీసేశారు..

పైపులరోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా ఐదేళ్ల క్రితం సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అలంకారప్రాయంగా ఉన్న వీటిని ఏడాది క్రితం తీసేశారు. ఎందుకు ఏర్పాటు చేశారో.. ఎందుకు తొలగించారో అర్థంకాని పరిస్థితి. ప్రకాష్‌నగర్, సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్లలో ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేసిన సిగ్నల్స్ ఇప్పటికీ అలంకారప్రాయంగానే ఉన్నాయి.

సమన్వయ లోపమే

సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటులో వీఎంసీ, పోలీసులు సమన్వయంగా పని చేయాలి. ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఐదేళ్ల క్రితమే డాబాకొట్ల సెంటర్, పైపులరోడ్డు, ప్రకాష్‌నగర్‌లో సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపంతో ఒక్కరోజు కూడా ఇవి పని చేయలేదు. పైపులరోడ్డులో ఏడాది క్రితం ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు సమయంలో ఉన్న సిగ్నల్స్‌ను తొలగించారు. నూజివీడు రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణకు కార్పొరేషన్ నుంచి చర్యలు లేకపోయినా.. మూడవ ట్రాఫిక్ పోలీసులు ముఖ్య కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు చేసినా ఉపయోగం ఉండటం లేదు. ఇప్పటికైనా సమన్వయంతో అధికారులు పని చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

పైపులరోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపాం. ఇప్పటికే పడవలరేవు, సీతన్నపేటలో ఏర్పాటు చేశాం. త్వరలోనే నూజివీడు రహదారిపై సిగ్నల్స్‌ను అందుబాటులోకి తెస్తాం. వాహనాల దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రత్యేక బీట్లు ఏర్పాటు చేస్తాం.
-చలపతిరావు, సీఐ, మూడవ ట్రాఫిక్

ట్రాఫిక్ బీట్లు ఏర్పాటు చేయండి



పైపులరోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్ బీట్లు లేకపోవడంతో వాహనాల దూకుడుకు అడ్డూ అదుపులేకుండా పోయింది. రోడ్డు దాటాలంటే గగనమే. సిగ్నల్స్ ఏర్పాటు చేసే వరకు రద్దీ వేళల్లో ట్రాఫిక్ బీట్లు ఏర్పాటు చేయండి.
-పత్తిరి చిన్న, పైపులరోడ్డు

స్పీడ్‌బ్రేకర్లు నిర్మించాలి

నాలుగురోడ్ల జంక్షన్‌లకు వంద అడుగుల దూరంలో స్పీడ్‌బ్రేకర్లతోపాటు బారికేడ్లు ఏర్పాటు చేయాలి. పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులు రోడ్డు దాటాలంటే ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడ హడావుడి.
-జాస్తి ప్రసాద్, ఆంధ్రపత్రిక కాలనీ

సకాలంలో రుణాలు చెల్లించండి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ వెంకన్న, బొండా సుజాత

విజయవాడ సెంట్రల్ : ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలను పొందే లబ్ధిదారులు సకాలంలో తిరిగి చెల్లించాలని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కోరారు. 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యాన డివిజన్‌లోని స్ట్రీట్ వెండర్లకు అలహాబాద్ బ్యాంకు ద్వారా రూ. 25 లక్షల రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం సీవీఆర్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఒక్కొక్క గ్రూపునకు రూ. 5 లక్షలు చొప్పున 5 గ్రూపులకు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మొదటిసారి రుణం తీసుకునేటప్పుడే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తీసుకున్న అప్పు సకాలంలో తీరిస్తే బ్యాంకు అధికారులే పిలిచి రుణాలు ఇస్తారని తెలిపారు. టీడీపీ అనుబంధ సంఘాల అర్బన్ అధ్యక్షుడు కోగంటి రామారావు మాట్లాడుతూ లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే ఉమా సతీమణి బొండా సుజాత మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు డివిజన్‌లో చక్కగా అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం టీడీపీ కార్యాలయం ఇన్‌చార్జ్ కళ్లే నాగేశ్వరరావు, అలహాబాద్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, నేతలు పులిబండ్ల కృష్ణ, చింతా దుర్గారావు, పాలపాటి రమణ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు



దేవినగర్ రైల్వేట్రాక్ వెంట ఉన్న మురుగు కాల్వలోకి మళ్లింపు

అజిత్‌సింగ్‌నగర్ : దోమల నివారణ చర్యలకు దేవినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. రైల్వే ట్రాక్ వెంట ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న మురుగునీరు దోమలకు ఉత్పత్తి కేంద్రంగా మారింది. కమిటీ ఆధ్వర్యాన గురువారం జేసీబీ సాయంతో మురుగునీటిని డ్రెయిన్‌లోకి మళ్లించారు. ముళ్ల, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సంఘ నేతలు పాల్గొన్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

చిట్టినగర్ : లంబాడీపేట వెంకట నారాయణవీధిలో మూడు రోజుల నుంచి జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఊరేగింపుతో ముగిశాయి. ఉదయం కృష్ణుడికి విశేష పూజలు నిర్వహించారు. తీన్‌మార్ వాయిద్యాల మధ్య ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారి ఊరేగింపు జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకుడు ఎన్.సురేష్, సీపీఐ నేత కుర్రా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





నిరుపయోగంగా ఉడా కాలనీ పార్కు

ఇంత నిర్లక్ష్యమా..!

● అభివృద్ధికి దూరంగా ఉడాకాలనీ పార్కు

ఉడా కాలనీలో పార్కు.. నగరపాలక సంస్థ ఆధీనంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినా రాత మారలేదు. ఆహ్లాదం పంచాల్సిన పార్కు.. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నిర్లక్ష్యానికి మార్కుగా నిలుస్తోంది. పిచ్చి మొక్కలు పెరిగి, ఆట పరికరాలు లేకపోవడంతో ఉద్యానవనం సందర్శకులను ఆకట్టుకోలేకపోతోంది.

పాయకాపురం : ఆహ్లాదం కలిగించాల్సిన ఉద్యానవనం అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరంగా ఉంది. ఉడాకాలనీ పార్కు ఏర్పాటు చేసి పదిహేను ఏళ్లవుతున్నా వసతులు కరువయ్యాయి. కాలనీ ఏర్పాటు సమయంలో స్థానిక ఎల్ఐజీ కాలనీలో పార్కు కోసం స్థలం కేటాయించారు. అక్కడ పార్కుగా సుందరీకరించారు. దీని నిర్వహణను అధికారులు గాలికి వదిలేయడంతో పార్కు రూపురేఖలు మారిపోయాయి.

ఒక్క ఆట పరికరమూ లేదు

పార్కు ప్రారంభంలో అనేక ఆట పరికరాలు ఉన్నాయి. పట్టించుకునే వారు లేక తుప్పు పట్టి పాడయ్యాయి. మరికొన్ని దొంగలపాలయ్యాయి. ఒక్క ఆట పరికరమూ లేక ఖాళీగా కనిపిస్తోంది.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం

పార్కు సమస్యను గతంలో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. అధికారులకు ఎప్పటికప్పుడు చెబుతున్నాం. మరోసారి వారితో మాట్లాడి పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

-పైడి తులసి, కార్పొరేటర్



బల్లల సమీపంలో పిచ్చి మొక్కలు

సర్పాల సంచారం

పార్కులో పిచ్చి మొక్కలు పెరగడంతో సర్పాల సంచారం అధికమైంది. ఇటీవల పార్కులో బల్లలు వేశారు. అయినా ఉపయోగం లేదు.

ఎందుకంటే వాటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో పార్కు వైపు ఎవరూ రావడం లేదు. పిల్లలైతే చీకటి పడితే పార్కు వైపు చూడటానికి కూడా భయపడే పరిస్థితి కనిపిస్తోంది.

కార్పొరేషన్ చేతికి వచ్చినా..

గతంలో ఉడా నిర్వహణలో ఉన్న పార్కు నాలుగేళ్ల క్రితం నగరపాలక సంస్థ ఆధీనంలోకి వచ్చింది. ఆ సమయంలో కాలనీతో పాటుగా పార్కును అభివృద్ధి చేస్తామని అప్పట్లో అధికారులు పలుమార్లు ప్రకటించారు. నాలుగేళ్లు దాటుతున్నా నేటికి పార్కు అభివృద్ధి ఒక్క అడుగు ముందుకు పడలేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



తుప్పు పట్టిన పార్కు ద్వారం

క్లిక్.. పోస్ట్

Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

ఇలా వేయడం తగునా..


డంపింగ్‌యార్డుగా 'వాంబే' ప్రధాన రోడ్డు



అజిత్‌సింగ్‌నగర్ : ఏవీధి చూసినా చెత్తకుప్పలు.. పిచ్చిమొక్కలే. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూక్తులు చెప్పే వీఎంసీ అధికారులు.. వాంబేకాలనీ ప్రధాన రోడ్డ డంపింగ్‌యార్డ్‌గా మారుతున్నా స్పందనే కరువైంది. ఇటీవల కురిసిన వర్షాలకు వాంబేకాలనీ ప్రధాన రోడ్డు వెంట ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, పచ్చగడ్డి పెరిగింది. వీటిని మెరక చేయించాలని స్థల యజమానులను హెచ్చరించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికితోడు పారిశుధ్య సిబ్బంది సేకరించిన చెత్తాచెదారాన్ని ఈ రోడ్డుపై డంప్ చేస్తున్నారు. చెత్తను పశువులు చెల్లాచెదారు చేయడంతో పరిసరాలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. డిస్నీల్యాండ్‌కు వచ్చే పర్యాటకులను సైతం ఆకర్షించే ఈ రోడ్డులో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాల్సిన ప్రజారోగ్యశాఖ ఆ దిశగా చర్యలు తీసుకోకుండా డంపింగ్‌యార్డుగా మారుస్తోంది. రోడ్డు చివర రైల్వేట్రాక్ వద్ద గేదెల చావిళ్లను ఏర్పాటు చేశారు. పరిపరాలు అపరిశుభ్రంగా మారడంతో దోమల పెరగడంతో కంటిపై కునుకు ఉండటం లేదని వాంబేకాలని వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిమెంట్ రోడ్లతో కళకళ

47వ డివిజన్‌లో చురుగ్గా అభివృద్ధి పనులు



బ్రహ్మయ్య పంతులు వీధి



కొమ్మువారి వీధిలో..



సన్నిదానం వారి వీధి

సత్యనారాయణపురం : అభివృద్ధి పనులు 47వ డివిజన్‌లో చురుగ్గా సాగుతున్నాయి. సిమెంట్ రోడ్లతో వీధులు కళకళలాడుతున్నాయి. సత్యనారాయణపురంలో 42రోడ్లు ఉన్నాయి వీటిలో తొంబైశాతం పైగా సీసీ రోడ్లను నిర్మించారు. గాయత్రి కన్వెన్షన్ హాలు ఎదురుగా సుబ్బయ్య వీధి, తాడంకి వారి వీధి, రామమందిరం వీధిలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి సుమారు రూ. 40లక్షలు మంజూరయ్యాయి. త్వరలో వీటి పనులు ప్రారంభం కానున్నాయి. సుమారు కోటి రూపాయలతో డివిజన్‌లో పలు రోడ్లును ఇటీవల అభివృద్ధి చేశారు. అబ్బూరివారి వీధి, కొమ్ము వారి వీధి, సన్నిదానం వారి వీధి, సుమాణం వారి వీధి, బ్రహ్మయ్య పంతులు వీధి, రాణాప్రతాప్ వీధుల్లో సిమెంటు రోడ్లను వేశారు.

విద్యతో అభివృద్ధి



అక్షరాభ్యాసం చేయిస్తున్న జ్యోతిషుడు కె.అచ్చిరెడ్డి

చిట్టినగర్ : విద్యతో అభివృద్ధి సాధ్యమని ప్రముఖ జ్యోతిషుడు కె.అచ్చిరెడ్డి అన్నారు. వించిపేట నైజాంగేట్ సెంటర్‌లోని విద్యాంజలి ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం జ్ఞాన సరస్వతి అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా జరిగింది. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్య వెల కట్టలేనిదన్నారు. ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రాణించాలనే స్కూల్లో జ్ఞాన సరస్వతి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ షేక్‌బీజాన్‌బి, 37వ డివిజన్ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షుడు బేసికంతేశ్వరుడు, బెజవాడ బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు పిళ్లా రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాడిగడపలో అధికారుల పల్లె నిద్ర

తాడిగడప (పెనమలూరు): తాడిగడపలో అధికార గణం పల్లెని ద్ర కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమస్యలపై సమీ క్ష నిర్వహించారు. రేషన్ దుకాణాల వద్దకు లబ్ధిదారులను పిలిపించి రేషన్ సక్రమంగా అందుతుందా? డీలర్ల వల్ల ఎలాంటి ఇబ్బందులు న్నాయో అడిగి తెలుసుకున్నారు. కొందరు వేలిముద్రలు పడకపోవడం వల్ల పింఛన్లు ఇవ్వడం లేదని వృద్ధులు తెలిపారు. వాటి ని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల పనితీరును పరిశీలించారు. ఏఎన్‌ఎంల రోజువారి కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందికి 'ఉపాధి' కల్పించారో అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వి.మురళీకృష్ణ, ఎంపీడీవో విమాదేవి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పొంచిఉన్న ప్రమాదం..!

- ప్రభుత్వ దంత వైద్యశాల రోడ్డు మలుపులో తరచూ ప్రమాదాలు
- దూసుకు వస్తున్న వాహనదారులు
- రోడ్డు దాటాలంటే భయపడుతున్న పాదచారులు
- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు


మలుపులో దూసుకు వస్తున్న వాహనచోదకులు

భారతీనగర్ : దంత వైద్యశాల రోడ్డులో వాహనాలను స్పీడుగా రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహానాడు జంక్షన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ దంతవైద్యశాల రోడ్డు వుంది. ఈ రోడ్డులో పలు స్కూల్స్, ఆఫీసులు, పలుకాలనీలు ఉండడంతో పాటు గుణదల సెంటర్‌కు రహదారి కావడంతో నిత్యం రద్దీగా వుంటుంది. ముఖ్యంగా దంత వైద్యశాల నుంచి ఈఎస్‌ఐ ఆసుపత్రి వరకు రోడ్డుకు ఒక వైపున కాల్వ ప్రవహిస్తుంది. ఈఎస్‌ఐ ఆసుపత్రి నుంచి దంతవైద్యశాల సెంటర్ వరకు సుమారు అర కిలోమీటర్ దూరం ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డు మలుపు తిరిగి వుంటుంది. ద్విచక్రవాహనాలు, కార్లు వేగంగా రావడంతో అదుపుతప్పి పలుమార్లు డ్రెయినేజీలోకి వెళ్లిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్, ప్రభుత్వ ఆఫీసులతో పాటు దళిత వాడ పక్కనే సెంటర్ రావడంతో నిత్యం రద్దీగా వుంటుంది. దీనితో రోడ్డు దాటాలంటే ప్రజలు భయపడుతున్నారు. రద్దీ సమయంలో చిన్నారులు, వృద్ధులు, రోడ్డు దాటాలంటే గంటల కొద్ది వేచి వుండాలని స్థానికులు వాపోతున్నారు. వాహనాలు వేగం రావడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాము. ఇటీవల ప్రధాన రహదారులు రద్దీ పెరగడంతో ఈ రోడ్డులో వాహనాల రాకపోకలు సాగించడంలో పాదచారులు ఎక్కడ ప్రమాదాలకు గురి అవుతారోనని స్థానికులు భయపడుతున్నారు.


మలుపులోని డ్రైయిన్

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

దంత వైద్యశాల రోడ్డు ప్రమాదాల నివారించాలంటే రోడ్డు మలుపులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక పెద్దలు అభిప్రాయపడుతున్నారు. గతంలో స్పీడ్ బ్రేకర్లు ఉండే వని రోడ్డు నిర్మించడంతో రోడ్డులో కలిసిపోయాన్నరు. దీంతో మళ్లీ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటి నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నేడు

భారతీనగర్ (గుణదల) : గుణదలలోని హనుమాన్‌నగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో 21వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 4.30 నిమిషాల నుంచి అమ్మవారికి 18 రకాల అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఏకనామసంకీర్తనలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.


విద్యార్థిని లాస్య చంద్రికను అభినందిస్తున్న అధ్యాపకులు

'సిద్ధార్థ' విద్యార్థినికి అరుదైన అవకాశం

లబ్బీపేట : ఇంటర్ పరీక్ష ఫలితాలల్లో బైపీసీ గ్రూప్‌లో అత్యధిక మార్కులు సాధించిన తమ కళాశాల విద్యార్థిని లాస్య చంద్రిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి స్కాలర్‌షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఎంపికైనట్లు సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. కళాశాల్లో మార్చి 2017 ఇంటర్‌లో బైపీసీ గ్రూపులో 985/1000 మార్కులు సాధించిన విద్యార్థిని కె.లాస్య చంద్రిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి స్కాలర్‌షిప్‌కు ఎంపికైందని తెలిపారు. విద్యార్థిని టాప్ వన్ శాతంలో ఒకటిగా నిర్ణయించి ఉన్నత విద్యకు సంవత్సరానికి రూ. 80 వేలు చొప్పున ఐదు సంవత్సరాలు అందజేస్తారని తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని లాస్య ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం లాస్యను అభినందించారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

చిట్టినగర్ : లంబాడీపేట వెంకట నారాయణవీధిలో మూడు రోజుల నుంచి జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఊరేగింపుతో ముగిశాయి. ఉదయం కృష్ణుడికి విశేష పూజలు నిర్వహించారు. తీన్‌మార్ వాయిద్యాల మధ్య ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.


మెడల్ కైవసం చేసుకున్న సిబ్బందితో సీపీ గౌతమ్ సవాంగ్

పతకాలు పొందిన సిబ్బందికి సీపీ ప్రశంస

గుణదల: అంకిత భావంతో పోలీసు శాఖలో పనిచేసి విశిష్ట సేవలు అందించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పతకాలు అందుకున్న వారిని నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అభినందించారు. సీఎం చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ పోలీస్ మెడల్, ఇండియన్ పోలీస్ మెడల్, ప్రధానమంత్రి లైఫ్ సేవింగ్ మెడల్స్‌ను అందుకున్న సిబ్బందిని సీపీ అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు అందుకోవాలని ఆకాక్షించారు. పతకాలు అందుకున్న వారిలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కానూర్ల వెంకటేశ్వరరావు, ఎయిర్‌పోర్ట్ ఏసీపీ జి.రాజీవ్‌కుమార్,సెంట్రల్ జోన్ ఏసీపీ ఎన్.సత్యానందం,సీసీఎస్ మహిళా ఎస్సై ఎన్.ఆర్.సులోచన, సిటీ ఆర్మడ్ రిజర్వ్‌లోని ఏఆర్‌ఎస్సై కె.రామచంద్రరావు, జె.నాగేశ్వరరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్ ఉన్నారు.

చైన్ స్నాచింగ్‌లతో భయం భయం

భారతీనగర్ : అసలే శ్రావణ మాసం, పండుగలు, పెళ్లిలు ఎక్కువగా జరుగుతాయి. దీంతో మహిళలు బంగారు ఆభరణాలు ధరించి సుందరంగా అలంకరించుకొని పలు కార్యక్రమాలకు హాజరవుతారు. రెండవ డివిజన్‌లో ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, నాగార్జుననగర్ కాలనీలో పలు ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. ఈ డివిజన్‌లో కాలనీలో ఎక్కువ మంది ఉద్యోగులు, పెద్ద వయస్సు కల వారు ఉండటంతో ఎవరి పనిలో వారు ఉంటారు. వీటిని ఆసరాగా తీసుకొని కొందరు చైన్ స్నాచర్లు గురువారం సుమారు గంట వ్యవధిలో మూడు స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. తొలుత కరెన్సీనగర్ పంటకాల్వ సమీపంలో మొదలుకొని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, గురునానక్ కాలనీలో మహిళల మెడలో చైన్ దొంగతనాలు జరిగాయి. దీంతో స్థానిక మహిళలు భయపడిపోయారు. ఒకే రోజు వరసగా మూడు దొంగతనాలు జరగడంతో మహిళలు ఆభరణాలు ధరించి పక్క ఇంటికి వెళ్లాలన్నా భయపడుతున్నారు.

దోమల నివారణకు చర్యలు

అజిత్‌సింగ్‌నగర్ : దోమల నివారణ చర్యలకు దేవినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. రైల్వే ట్రాక్ వెంట ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న మురుగునీరు దోమలకు ఉత్పత్తి కేంద్రంగా మారింది. కమిటీ ఆధ్వర్యాన గురువారం జేసీబీ సాయంతో మురుగునీటిని డ్రెయిన్‌లోకి మళ్లించారు. ముళ్ల, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సంఘ నేతలు పాల్గొన్నారు.



మురుగు కాల్వలోకి మళ్లింపు

విద్యతో అభివృద్ధి సాధ్యం

చిట్టినగర్ : విద్యతో అభివృద్ధి సాధ్యమని ప్రముఖ జ్యోతిషుడు కె.అచ్చిరెడ్డి అన్నారు. వించిపేట నైజాంగేట్ సెంటర్‌లోని విద్యాంజలి ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం జ్ఞాన సరస్వతి అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా జరిగింది. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్య వెల కట్టలేనిదన్నారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ శుక్రవారం ఉదయం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యాలయంలో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9959545058 (పటమట)



మురుగు నీరు పొంగుతోంది

కృష్ణలంక 23వ డివిజన్‌లోని మన్నవ వారి వీధిలోని యూజీడీ మ్యానుహోల్ నుంచి మురుగు నీరు రహదారిపైకి పొంగిపొర్లుతోంది. ఈ మార్గంలో నడవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నాం. వీటి నుంచి దుర్గంధం వెదజల్లుతుంది.

- వీరయ్య, మన్నవ వారి వీధి.

చర్యలు తీసుకుంటాం

మ్యానుహోల్ వద్ద వ్యర్థాలు, ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోవడంతో మ్యానుహోల్ నుంచి నీరుపొంగుతోంది. సిబ్బందితో తొలగించే చర్యలు తీసుకుంటాం.

- నాగేశ్వరరావు, ఏఈ యూజీడీ విభాగం.

ఘనంగా ఎన్‌ఎంయూ అర్ధశతాబ్ది వేడుకలు

పటమట: నేషనల్ మజ్దూర్ యూనియన్‌ను స్థాపించి 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బుధవారం ఆటోనగర్ డిపో వద్ద అర్ధశతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత యూనియన్ వ్యవస్థాపకుడు పి. రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి యూనియన్ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ త్వరలో నగరంలోని దుర్గాఘాట్ వద్ద 50 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు అనుమతులు పొందడానికి సీఎం చంద్రబాబును త్వరలో కలవనున్నట్లు తెలిపారు.



ఎన్‌ఎంయూ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రరావు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎమ్. దుర్గా ప్రసాద్, కార్యదర్శి ఆర్. సుబ్బారావు, జోనల్ కార్యదర్శి టి.ఎల్. రెడ్డి, జోనల్ జాయింట్ సెక్రటరీ ఎస్ఎస్ రావు, రీజియనల్ అధ్యక్షుడు డి. కొండలరావు, ఆటోనగర్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ దిమ్మెలు

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పటమట: రామలింగేశ్వర కరకట్ట మార్గంలో నానాటికీ వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో పడవుల రేవు జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి, యనమలకుదురు వైపు నుంచి వచ్చే వాహనాలు పడవుల రేవు జంక్షన్ వద్ద అడ్డదిడ్డంగా వెళుతుండటంతో కరకట్టపై వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితం కావడంతో ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. పడవుల రేవు జంక్షన్ వద్ద వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణించకుండా కరకట్ట మార్గం మధ్యలో ప్లాస్టిక్ దిమ్మెలను ఏర్పాటు చేశారు.

మురుగునీరు పోయేదెలా..?

పటమట: ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గంగానమ్మ గుడి ఎదురుగా ఉన్న రోడ్డు ప్రారంభంలో మురుగు నీరు నిలిచిపోతుంది నిత్యం అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. నీరు వెళ్లకుండా రోజుల తరబడి నిలిచిపోతుందని స్థానికులు చెబుతున్నారు. ఈ నిల్వ ఉన్న నీటిలో నుంచి రాకపోకలు సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రహదారిపై మురుగు నీరు

సకాలంలో రుణాలు చెల్లించండి

విజయవాడ సెంట్రల్ : ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలను పొందే లబ్ధిదారులు సకాలంలో తిరిగి చెల్లించాలని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కోరారు. 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యాన డివిజన్‌లోని స్ట్రీట్ వెండర్లకు అలహాబాద్ బ్యాంకు ద్వారా రూ. 25 లక్షల రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం సీవీఆర్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఒక్కొక్క గ్రూపునకు రూ. 5 లక్షలు చొప్పున 5 గ్రూపులకు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మొదటిసారి రుణం తీసుకునేటప్పుడే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తీసుకున్న అప్పు సకాలంలో తీరిస్తే బ్యాంకు అధికారులే పిలిచి రుణాలు ఇస్తారని తెలిపారు. టీడీపీ అనుబంధ సంఘాల అర్బన్ అధ్యక్షుడు కోగంటి రామారావు మాట్లాడుతూ లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే ఉమా సతీమణి బొండా సుజాత మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు డివిజన్‌లో చక్కగా అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం టీడీపీ కార్యాలయం ఇన్‌చార్జ్ కళ్లే నాగేశ్వరరావు, అలహాబాద్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, నేతలు పులిబండ్ల కృష్ణ, చింతా దుర్గారావు, పాలపాటి రమణ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ వెంకన్న



పశువుల ఆసుపత్రి వద్ద డివైడర్

డివైడర్ దాటేదెలా..?

బెంజిసర్కిల్: నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులు నూతనంగా ప్రవేశపెట్టిన ఆంక్షల్లో భాగంగా ఇటీవల బెంజిసర్కిల్ నుంచి రాఘవయ్యపార్కు వరకు ఎంజీరోడ్డులోని ముఖ్యమైన సిగ్నల్ పాయింట్‌లను మూసివేసి వాటికి కూతవేటు దూరంలో ఫ్రీలెఫ్ట్ మార్గాలను ఏర్పాటు చేశారు. ఆయా కూడళ్ల వద్ద బారీ కేడ్లను ఏర్పాటు చేసి వాటి మధ్యలో నుంచి పాదచారులు వెళ్లే విధంగా మార్గాన్ని ఉంచారు. కాని పశువుల ఆసుపత్రి సిగ్నల్ వద్ద కూడలిని మాత్రం పూర్తిగా సిమెంటుతో డివైడర్‌ను నిర్మించి మూసివేశారు. దీంతో పాదచారులు నడవడానికి వీలులేకుండా పోయింది. యువకులు ఈ డివైడర్‌ను దూకుతు దాటుకుని వెళుతున్నప్పటికీ మహిళలు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జీబ్రా క్రాసింగ్ ఉన్న చోట కొద్ది మార్గాన్ని పాదచారుల కోసం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్య నిర్వహణ అధ్వానం

ఏటీఏ అధ్యక్షుడు రాజనాల బాజ్జీ

ఆటోనగర్ : జవహర్ ఆటోనగర్‌లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారయిందని ఆటోమొబైల్ టెక్నిషియన్స్ అసోసియేషన్(ఏటీఏ) అధ్యక్షుడు రాజనాల వెంకటరమణరావు (బాజ్జీ) అన్నారు. గురువారం ఆయన పారిశుధ్య సమస్యలపై ఎపీఐఐసీ జోనల్ మేనేజర్, ఐలా కమిషనర్‌కు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ ఆటోనగర్ చెత్తగా తయారయిందని, చెత్తను ఎత్తకపోవటం వలన గుట్టలుగా పేరుకుపోయిందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త నుంచి దుర్వాసన వస్తుందని తెలిపారు. దుర్వాసన కారణంగా కార్మికులు వర్క్‌షాపులలో పనిచేసుకోలేకపోతున్నారని, పాదచారులు నడవలేని పరిస్థితి ఉందన్నారు. స్వచ్ఛాభారత్ కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారాన్ని చేస్తున్న, ఐలా అధికారులు ఆటోనగర్‌లో పారిశుధ్య సమస్యలను పట్టించుకొకపోవటం శోచనీయం అన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి, అంటు రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని బాజ్జీ కోరారు.

పరిశుభ్రత పాటించాలి

అజిత్‌సింగ్‌నగర్ : ఏవీధి చూసినా చెత్తకుప్పలు.. పిచ్చిమొక్కలే. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూక్తులు చెప్పే వీఎంసీ అధికారులు.. వాంబేకాలనీ ప్రధాన రోడ్డ డంపింగ్‌యార్డ్‌గా మారుతున్నా స్పందనే కరువైంది. ఇటీవల కురిసిన వర్షాలకు వాంబేకాలనీ ప్రధాన రోడ్డు వెంట ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, పచ్చగడ్డి పెరిగింది. వీటిని మెరక చేయించాలని స్థల యజమానులను అధికారులు హెచ్చరించారు.

తాడిగడపలో అధికారుల పల్లె నిద్ర

తాడిగడప (పెనమలూరు): తాడిగడపలో అధికారగణం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. రేషన్ దుకాణాల వద్దకు లబ్ధిదారులను పిలిపించి రేషన్ సక్రమంగా అందుతుందా? డీలర్ల వల్ల ఎలాంటి ఇబ్బందులు న్నాయో అడిగి తెలుసుకున్నారు. కొందరు వేలిముద్రలు పడకపోవడం వల్ల పింఛన్లు ఇవ్వడం లేదని వృద్ధులు తెలిపారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల పనితీరును పరిశీలించారు. ఏఎన్ఎంల రోజువారి కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందికి 'ఉపాధి' కల్పించారో అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వి.మురళీకృష్ణ, ఎంపీడీవో విమాదేవి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..!

- ప్రభుత్వ దంత వైద్యశాల రోడ్డు మలుపులో తరచూ ప్రమాదాలు
- దూసుకు వస్తున్న వాహనదారులు
- రోడ్డు దాటాలంటే భయపడుతున్న పాదచారులు
- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు


మలుపులో దూసుకు వస్తున్న వాహనచోదకులు

భారతీనగర్ : దంత వైద్యశాల రోడ్డులో వాహనాలను స్పీడుగా రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహానాడు జంక్షన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ దంతవైద్యశాల రోడ్డు వుంది. ఈ రోడ్డులో పలు స్కూల్స్, ఆఫీసులు, పలుకాలనీలు ఉండడంతో పాటు గుణదల సెంటర్‌కు రహదారి కావడంతో నిత్యం రద్దీగా వుంటుంది. ముఖ్యంగా దంత వైద్యశాల నుంచి ఈఎస్ఐ ఆసుపత్రి వరకు రోడ్డుకు ఒక వైపున కాల్వ ప్రవహిస్తుంది. ఈఎస్ఐ ఆసుపత్రి నుంచి దంతవైద్యశాల సెంటర్ వరకు సుమారు అర కిలోమీటర్ దూరం ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డు మలుపు తిరిగి వుంటుంది. ద్విచక్రవాహనాలు, కార్లు వేగంగా రావడంతో అదుపుతప్పి పలుమార్లు డ్రెయినేజీలోకి వెళ్లిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్, ప్రభుత్వ ఆఫీసులతో పాటు దళిత వాడ పక్కనే సెంటర్ రావడంతో నిత్యం రద్దీగా వుంటుంది. దీనితో రోడ్డు దాటాలంటే ప్రజలు భయపడుతున్నారు. రద్దీ సమయంలో చిన్నారులు, వృద్ధులు, రోడ్డు దాటాలంటే గంటల కొద్ది వేచి వుండాలని స్థానికులు వాపోతున్నారు. వాహనాలు వేగం రావడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాము. ఇటీవల ప్రధాన రహదారులు రద్దీ పెరగడంతో ఈ రోడ్డులో వాహనాల రాకపోకలు సాగించడంలో పాదచారులు ఎక్కడ ప్రమాదాలకు గురి అవుతారోనని స్థానికులు భయపడుతున్నారు.


మలుపులోని డ్రైయిన్

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

దంత వైద్యశాల రోడ్డు ప్రమాదాల నివారించాలంటే రోడ్డు మలుపులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక పెద్దలు అభిప్రాయపడుతున్నారు. గతంలో స్పీడ్ బ్రేకర్లు ఉండే వని రోడ్డు నిర్మించడంతో రోడ్డులో కలిసిపోయాన్నరు. దీంతో మళ్లీ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటి నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నేడు

భారతీనగర్ (గుణదల) : గుణదలలోని హనుమాన్‌నగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో 21వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 4.30 నిమిషాల నుంచి అమ్మవారికి 18 రకాల అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఏకనామసంకీర్తనలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.


విద్యార్థిని లాస్య చంద్రికను అభినందిస్తున్న అధ్యాపకులు

'సిద్ధార్థ' విద్యార్థినికి అరుదైన అవకాశం

లబ్బీపేట : ఇంటర్ పరీక్ష ఫలితాలల్లో బైపీసీ గ్రూప్‌లో అత్యధిక మార్కులు సాధించిన తమ కళాశాల విద్యార్థిని లాస్య చంద్రిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి స్కాలర్‌షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఎంపికైనట్లు సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. కళాశాల్లో మార్చి 2017 ఇంటర్‌లో బైపీసీ గ్రూపులో 985/1000 మార్కులు సాధించిన విద్యార్థిని కె.లాస్య చంద్రిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి స్కాలర్‌షిప్‌కు ఎంపికైందని తెలిపారు. విద్యార్థిని టాప్ వన్ శాతంలో ఒకటిగా నిర్ణయించి ఉన్నత విద్యకు సంవత్సరానికి రూ. 80 వేలు చొప్పున ఐదు సంవత్సరాలు అందజేస్తారని తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని లాస్య ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం లాస్యను అభినందించారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

చిట్టినగర్ : లంబాడీపేట వెంకట నారాయణవీధిలో మూడు రోజుల నుంచి జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఊరేగింపుతో ముగిశాయి. ఉదయం కృష్ణుడికి విశేష పూజలు నిర్వహించారు. తీన్‌మార్ వాయిద్యాల మధ్య ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.


మెడల్ కైవసం చేసుకున్న సిబ్బందితో సీపీ గౌతమ్ సవాంగ్

పతకాలు పొందిన సిబ్బందికి సీపీ ప్రశంస

గుణదల: అంకిత భావంతో పోలీసు శాఖలో పనిచేసి విశిష్ట సేవలు అందించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పతకాలు అందుకున్న వారిని నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అభినందించారు. సీఎం చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ పోలీస్ మెడల్, ఇండియన్ పోలీస్ మెడల్, ప్రధానమంత్రి లైఫ్ సేవింగ్ మెడల్స్‌ను అందుకున్న సిబ్బందిని సీపీ అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు అందుకోవాలని ఆకాక్షించారు. పతకాలు అందుకున్న వారిలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కానూళ్ల వెంకటేశ్వరరావు, ఎయిర్‌పోర్ట్ ఏసీపీ జి.రాజీవ్‌కుమార్,సెంట్రల్ జోన్ ఏసీపీ ఎన్.సత్యానందం,సీసీఎస్ మహిళా ఎస్సై ఎన్.ఆర్.సులోచన, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లోని ఏఆర్ఎస్సై కె.రామచంద్రరావు, జె.నాగేశ్వరరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్ ఉన్నారు.

విద్యతో అభివృద్ధి సాధ్యం


చిట్టినగర్ : విద్యతో అభివృద్ధి సాధ్యమని ప్రముఖ జ్యోతిషుడు కె.అచ్చిరెడ్డి అన్నారు. వించిపేట నైజాంగేట్ సెంటర్‌లోని విద్యాంజలి ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం జ్ఞాన సరస్వతి అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా జరిగింది. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్య వెల కట్టలేనిదన్నారు.

చైన్ స్నాచింగ్‌లతో భయం భయం

భారతీనగర్ : అసలే శ్రావణ మాసం, పండుగలు, పెళ్లిలు ఎక్కువగా జరుగుతాయి. దీంతో మహిళలు బంగారు ఆభరణాలు ధరించి సుందరంగా అలంకరించుకొని పలు కార్యక్రమాలకు హాజరవుతారు. రెండవ డివిజన్‌లో ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, నాగార్జుననగర్ కాలనీలో పలు ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. ఈ డివిజన్‌లో కాలనీలో ఎక్కువ మంది ఉద్యోగులు, పెద్ద వయస్సు కల వారు ఉండటంతో ఎవరి పనిలో వారు ఉంటారు. వీటిని ఆసరాగా తీసుకొని కొందరు చైన్ స్నాచర్లు గురువారం సుమారు గంట వ్యవధిలో మూడు స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. తొలుత కరెన్సీనగర్ పంటకాల్వ సమీపంలో మొదలుకొని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, గురునానక్ కాలనీలో మహిళల మెడలో చైన్ దొంగతనాలు జరిగాయి. దీంతో స్థానిక మహిళలు భయపడిపోయారు. ఒకే రోజు వరసగా మూడు దొంగతనాలు జరగడంతో మహిళలు ఆభరణాలు ధరించి పక్క ఇంటికి వెళ్లాలన్నా భయపడుతున్నారు.

దోమల నివారణకు చర్యలు

అజిత్‌సింగ్‌నగర్ : దోమల నివారణ చర్యలకు దేవినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. రైల్వే ట్రాక్ వెంట ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న మురుగునీరు దోమలకు ఉత్పత్తి కేంద్రంగా మారింది. కమిటీ ఆధ్వర్యాన గురువారం జేసీబీ సాయంతో మురుగునీటిని డ్రెయిన్‌లోకి మళ్లించారు. ముళ్ల, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సంఘ నేతలు పాల్గొన్నారు.



మురుగు కాల్వలోకి మళ్లింపు